www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శుక్రవారం 20 జూన్ 2025
సంపుటి :07 సంచిక : 24 , పేజీలు : 12 వెల:రూ.5/-

## ఆర్టీసీ తొలి ఉమెన్ డ్రైవర్ సరిత ఎంతోమందికి ఆదర్శం

- ఘనంగా సన్మానించిన మంత్రి సురేఖ



హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యకు ఇదే పరిష్కారం

76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 డిపిఆర్ అందించాం

కేంద్రమంత్రి ఖట్టర్‌తో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి వినతి

బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తోనూ చర్చలు

# మెట్రో రెండోదశకు అనుమతించండి



**న్యూఢిల్లీ, జూన్19 ( వెలుతురు):** మెట్రో రెండోదశకు వెంటనే అనుమతులు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఢిల్లీలో కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో ఆయన నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమావేశం అయ్యారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-2 అవసరం ఎంతో ఉందని కేంద్ర మంత్రికి దృష్టికి తీసుకెళ్లారు సీఎం. రూ.24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. మెట్రో ఫేజ్-2 సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా కొనసాగడంతో పాటు రహదారులపై రద్దీ కూడా తగ్గుతుందని వెల్లడించారు. అలాగే, సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని కేంద్ర మంత్రి ఖట్టర్ కు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డీపీఆర్ సమర్పించిన విషయాన్ని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చినట్లు గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-ఎఎ ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర





## బనకచర్ల ప్రాజెక్టు అంశంలో అభ్యంతరాలను వివరించాం

- పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు
- కేంద్రమంత్రి పాటిల్‌ను కలిసిన సిఎం రేవంత్, ఉత్తమ్

## దత్తత పేరుతో వాసాలమర్రిని ఆగం చేసిన కేసీఆర్

- కేసీఆర్ బాధితులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను స్వయంగా అందజేసిన మంత్రి పొంగులేటి



## ఆదిలాబాద్ లో ఎయిర్ ఫోర్స్, విమానాశ్రయం త్వరగా ఏర్పాటు చేయండి..

- అదిలాబాద్ ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్



## కేబినేట్ నిర్ణయించకుండా పనులు చేపడతారా

- సిఎం రేవంత్ రెడ్డికి ఈ విషయం తెలియదా
- కాళేశ్వరం కూడా కేబినేట్ నిర్ణయం మేరకే జరిగింది
- ప్రాజెక్టులు కట్టడం వేరు..అవినీతి చోటు చేసుకోవడం వేరు
- అందుకే కాళేశ్వరం అవినీతిపై సిబిఐ విచారణను కోరుతున్నాం
- సిఎం రేవంత్ వ్యాఖ్యలపై ఎంపి ఈటెల రాజేందర్ వ్యాఖ్య



**హైదరాబాద్,జూన్19( వెలుతురు):** సుందిళ్ళ, అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టులు రీ డిజైన్ లో కేసీఆర్ చేర్చారు.. అవినీతి జరిగితే విచారణ జరపండి, విచారణ జరిగినా చర్యలు తీసుకుంటారాని నమ్మకం లేదు, అందుకే సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేస్తునామని బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. ప్రాజెక్టులు రాజకీయ పార్టీలకు ఏటిఎంలుగా మారాయని ఎంపీ ఈటల

## ఎల్‌బి స్టేడియంలో నేడు యోగా

- ఏర్పాట్లను పరిశీలించిన కిషన్ రెడ్డి



**హైదరాబాద్,జూన్19( వెలుతురు):** అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025ను పురస్కరించుకుని ఎల్బీ స్టేడియంలో ఉక్కు మరియు బొగ్గు, గనుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 5:30 గంటలకు ప్రారంభమయ్యే 24 గంటల

## భారత్, పాక్ కాల్పుల విరమణలో నా జోక్యం లేదు

- మోదీ వ్యాఖ్యలతో ట్రంప్ యూ టర్న్



## సెల్‌ఫోన్ ఇవ్వాల్సిందేనంటున్న ఎసిబి కుదరదంటున్న మాజీమంత్రి కెటిఆర్

- సెల్‌ఫోన్ వ్యవహారంపై పట్టుదలగా ఎసిబి




**హైదరాబాద్,జూన్19( వెలుతురు):** ఫార్ములా ఈ కార్ రేస్ కేసు ఇప్పుడు సెల్ ఫోన్ చుట్టూనే తిరుగుతుంది.. కేటీఆర్ సెల్‌ఫోనే ఏసీబీ అధికారులకు కీలకంగా మారింది.. సెల్‌ఫోను ఇచ్చేది లేదని కేటీఆర్ ఏసీబీకి కరాకండిగా తేల్చి చెప్పారు.. గతంలో వాడిన సెల్ ఫోను ఇప్పుడు తన దగ్గర లేదని, ఇప్పుడు కొత్త ఫోన్ వాడుతున్నానని చెప్పారు.. ఇందుకు సంబంధించి లిఖిత పూర్వకంగా ఏసీబీ

## నాలుగోసారి సిట్ ముందుకు ప్రభాకర్ రావు

- ట్యాపింగ్ సమాచారం ఆధారంగా వరుస ప్రశ్నలు



**హైదరాబాద్,జూన్19( వెలుతురు):** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ ముందు విచారణకు హాజరయ్యారు. నాలుగోసారి ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నారు. 2023 నవంబర్ 15న 600 మంది ఫోన్లు ట్యాప్‌పై ప్రభాకర్ రావును సిట్ ఆఫీసర్లు విచారించారు. ఇప్పటి వరకు ఎవరెవరి ఫోన్లు ట్యాప్ జరిగిందనే దానిపై ప్రణీత్ రావు, తిరుపతన్న, భుజంగరావు, రాధాకిషన్‌రావు ఇచ్చిన స్టేట్‌మెంట్లపై సుదీర్ఘంగా మూడు సార్లు విచారణ జరిపి ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు. నాలుగో సారి విచారణలో భాగంగా వ్యక్తిగతంగా చేసిన ట్యాపింగ్ వ్యవహారంపై విచారణ

# రాజకీయాల్లో నేరస్థులను ప్రోత్సహిస్తారా



- రౌడీలు, గూండాలకు విగ్రహాలు పెడతారా
- యోగాను డైవర్ట్ చేయడానికి ఇంత రౌడీయిజమా
- నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి
- చట్టం తనపని తాను చేసుకు పోతుంది
- మేము ఎక్కడా జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదు
- రప్పా రప్పా అంటూ రౌడీయిజం చేస్తామంటే చూస్తూ ఊరుకోవాలా
- జగన్ తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి,జూన్19( వెలుతురు):** ఓ వైపు యోగా జరుగుతుంటే.. మరోవైపు వైసీపీ శ్రేణులు రప్పా రప్పా అంటున్నారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. చంపండి.. నరకండి.. అని ఎవరైనా అంటారా అని ప్రశ్నించారు. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడతారా అని నిలదీశారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సత్తెనపల్లి పర్యటన సందర్భంగా అల్లర్లు చోటు చేసుకున్న ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. గురువారం సచివాలయంలో సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఇరుకు వీధుల్లో మీటింగ్‌లు పెట్టి ప్రజలను ఇబ్బంది

# ఏడాది కూటమి పాలనపై పోరాడుతున్నాం

- వైఫల్యాలు, మోసాలతో కూటమి పాలన
- డైవర్షన్‌లో భాగంగానే నేతలపై కేసులతో వేధింపులు
- వెన్నపోటు దినంతో నిరసన తెలిపాం
- కర్ఫ్యూ పరిస్థితుల మధ్య రెంటపాళ్ల పర్యటన
- బాబుకు వెన్నుపోటు రాజకీయాలు తప్ప మరోటి తెలియవు
- ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజలకు మోసం
- మ్యానిఫెస్టోపై ఇంటింటికి వెళ్లి ప్రజల ముందే నిలదీస్తాం
- మీడియా సమావేశంలో జగన్ వెల్లడి



**అమరావతి,జూన్19( వెలుతురు):** ఏపీలో ఏడాదిగా కూటమి పాలనలో.. టీడీపీ, ఎల్లో మీడియాతో యుద్ధం చేస్తున్నామని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతలు,పాలన వైఫల్యాలు, మోసాల మధ్య చంద్రబాబు పాలన కొనసాగుతోందన్నారు. గురువారం తాడే పల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడారు. చంద్రబాబు అరాచక పాలనకు వ్యతిరేకంగా జూన్4న ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేశారు. టీడీపీ నేతలు, పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని

## మూడు రాష్ట్రాల్లో రెండు రోజుల పర్యటన

- ప్రధాని మోదీ పర్యటన షెడ్యూల్ ఖరారు
- 21న విశాఖలో అంతర్జాతీయ యోగాకు హాజరు



**న్యూఢిల్లీ,జూన్19( వెలుతురు):** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల20, 21వ తేదీల్లో మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

(మొదటి పేజీ తరువాయి..)

## మెట్రో రెండోదశకు అనుమతించండి

ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపి జితేందర్ రెడ్డి, మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ భేటీ అయ్యారు. గంటపాటు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ 2వ వార్షికోత్సవం సందర్భంగా ఆవిష్కరించే 'తెలంగాణ రైజింగ్ 2027' కార్యక్రమం వివరాలను సీఎం టోనీ బ్లెయిర్‌కు అందించారు. రైతులు, యువత, మహిళలు ఇలా అన్ని వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి, మానవ అభివృద్ధి సూచికల మెరుగుదలకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. కోర్ అర్బన్, పెరి-అర్బన్, గ్రామీణ మండలాలతో మైక్రోప్లానింగ్‌కి సంబంధించిన విషయాలను టోనీతో పంచుకున్నారు. అనంతరం టోనీ బ్లెయిర్ మాట్లాడుతూ.. అభివృద్ధి అజెండా స్థిరత్వ సూత్రాల ద్వారానే సాధించవచ్చన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి అంశాలపై టోనీ ÷-లబెయిర్ ప్రత్యేక ఆసక్తి కనబరిచారని సీఎం కార్యాలయం పేర్కొంది. తెలంగాణ రైజింగ్ విజన్ డెవలప్‌మెంట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం, టోనీ ÷-లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరినట్లు ప్రకటించింది.

## ఆర్టీసీ తొలి ఉమెన్ డ్రైవర్ సరిత ఎంతోమందికి ఆదర్శం

**హైదరాబాద్ వెలుతురు జూన్ 19:**

తెలంగాణ ఆర్టీసీలో తొలి మహిళా బస్ డ్రైవర్‌గా చేరిన సరిత, ఈ దేశంలోని ఎంతోమంది మహిళలకు ఆదర్శమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. గురువారం డ్రైవర్ సరిత, మంత్రి సురేఖను వారి జూబ్లీహిల్స్ నివాసంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా సరితను శాలువాతో మంత్రి ఘనంగా సత్కరించారు. రానున్న రోజుల్లో మరింత రాణించాలని మంత్రి అభిలాషించారు. ఈ నేపథ్యంలో సరిత తన కుటుంబ సమస్యలు మంత్రి సురేఖకు నివేదించగా, ఎటువంటి సమస్యలున్నా తనను సంప్రదించాలని సూచించగా, ఆమె మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ఆదిలాబాద్ లో ఎయిర్ ఫోర్స్, విమానాశ్రయం త్వరగా ఏర్పాటు చేయండి..

**ఢిల్లీ వెలుతురు జూన్ 19:**

అదిలాబాదులో ఎయిర్‌ఫోర్స్ తోపాటు విమానాశ్రయం (ఎయిర్‌పోర్ట్ ) త్వరగా ఏర్పాటు చేయాలని ఎంపీ నగేష్ కోరారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి ఈ విషయమై గురువారం ఢిల్లీ లో ఐఏఎఫ్ అధికారి మహంతి జెఎస్ కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయనతో ఆయా అంశాలపై చర్చించారు. ఆదిలాబాద్ లో సరిపడ స్థలం ఉందని చెప్పారు. ఈ మేరకు ఐఏఎఫ్ అధికారి సానుకూలంగా స్పందిస్తూ త్వరలో జాయింట్ ఐఏఎఫ్, ఏఏఐ సమావేశం పెడతామని భరోసా ఇచ్చారని ఎంపీ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేకంగా ఆదిలాబాద్ జిల్లాపై దృష్టి సారించారని ఎంపీ, ఎమ్మెల్యే తెలిపారు.

## బనకచర్ల ప్రాజెక్టు అంశంలో అభ్యంతరాలను వివరించాం

**న్యూఢిల్లీ,జూన్19( వెలుతురు):**

బనకచర్ల ప్రాజెక్టు అంశంలో తమకు ఉన్న అభ్యంతరాలను కేంద్రమంత్రికి వివరించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టు పట్ల తెలంగాణ ప్రజల్లో తెలంగాణ రైతుల పట్ల ఆందోళన ఉందని, గోదావరి కృష్ణ నుంచి 1500 టీఎంసీల వాటర్ తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఇస్తే దాని ద్వారా కోటిన్నర ఎకరాలకు నీళ్లు అందించగలుగుతామని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో సమావేశమయ్యారు. పోలవరం , బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. భేటీ ముగిసిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. బనకచర్ల లింక్ ప్రాజెక్టు చట్ట విరుద్ధమని చెప్పామని.. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర జలశక్తి మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. బనకచర్లపై త్వరలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహిస్తామని కేంద్రమంత్రి చెప్పారని, గోదావరిలో 1000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఏపీ రాసివ్వాలని కోరామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. దానికి కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలపాలన్నారు. అప్పుడే తాము బనకచర్లపై ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు తప్పనిసరి అని, ఇప్పటి వరకు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు త్వరితగతిన ఆమోదాలు లభిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులు వేగవంతంగా నిర్మాణం చేయాలనుకున్నా.. ప్రాజెక్టులు అనుమతులు నెమ్మదిగా అవుతున్నాయని మంత్రి అన్నారు. అయితే తమ అభ్యంతరాలపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అన్ని విధాలుగా హామీ ఇచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మూసి పునర్జీవం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారన్నారు. తెలంగాణకు అన్యాయం జరగకుండా అన్ని విధాల చర్యలు చేపడతామని చెప్పారన్నారు. బనకచర్ల ప్రాజెక్టు అంశంలో వీలైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## భారత్, పాక్ కాల్పుల విరమణలో నా జోక్యం లేదు

**వాషింగ్టన్,జూన్19( వెలుతురు):**

భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చింది తానేనంటూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే పాట పాడిన ట్రంప్ నాలుక మడతేశారు. తూచ్ నేను కాదంటూ ప్రకటించారు. ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన భారత ప్రధాని మోదీ ఈ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేదీ లేదని తేల్చిచెప్పారు. ఈ క్రమంలో దీనిపై మరోసారి మాట్లాడిన ట్రంప్.. ఎట్టకేలకు వాస్తవాన్ని అంగీకరించారు. ఇందులో తన జోక్యమేమీ లేదని.. భారత్-పాక్ దేశాలే ఉద్రిక్తతలను పరిష్కరించుకు న్నాయని అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు ట్రంప్ విందు ఇచ్చిన అనంతరం ఓవల్ ఆఫీసులో వీరిద్దరూ మీడియా ముందుకువచ్చారు. ఈసందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. 'చాలా తెలివైన ఇద్దరు వ్యక్తులు యుద్ధాన్ని కొనసాగించకూడదని నిర్ణయించారు. లేదంటే ఆ పరిస్థితులు అణుయుద్ధానికి దారితీసేవే. ఆ రెండూ అణుశక్తి కలిగిన దేశాలు. అందుకే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని పేర్కొన్నారు. అంతేగాక.. భారత్, పాకిస్థాన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందాలపై తాము పనిచేస్తున్నట్లు వెల్లడించారు. భారత్, పాకిస్థాన్ మధ్య గత నెలలో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేమీ లేదని మోదీ తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. ఇది రెండు దేశాల సైన్యం చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయమని, మధ్యవర్తి ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాను స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకే ఫోన్‌లో చెప్పానని మోదీ తెలిపారు. తమ వ్యవహారాల్లో ఇతరుల జోక్యాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు. మోదీతో ఫోన్‌లో చర్చల అనంతరం కూడా ట్రంప్ తొలుత పాత పాటే పాడారు. 'మంచిది. నేను యుద్ధాన్ని ఆపా. పాకిస్థాన్‌పై నాకు ప్రేమ ఉంది. మోదీ అత్యద్భుత వ్యక్తి అని భావిస్తున్నా' అని పేర్కొన్నారు. ఆ తర్వాత 24 గంటలు గడవకముందే అమెరికా అధ్యక్షుడు దీనిపై వెనక్కి తగ్గడం గమనార్హం.

## మూడు రాష్ట్రాల్లో రెండు రోజుల పర్యటన

పర్యటించనున్నట్లు అధికారికంగా ప్రధాని కార్యాలయం ప్రకటించింది. బీహార్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. ఒడిశాలో కొత్త ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి ప్రధానమంత్రి హాజరవుతున్నారు. 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలుపంచుకోనున్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి విశాఖ కేంద్రంగా ప్రధాని మోదీ నేతృత్వం వహించనున్నారు. 21వ తేదీన ఉదయం 6.30గంటలకు యోగా అనంతరం మోదీ ప్రసంగించనున్నారు. విశాఖ బీచ్ రోడ్డులో నిర్వహించే యోగా కార్యక్రమానికి సామాన్య ప్రజలతో కలిసి మోదీ పాల్గొంటారని ప్రధాని కార్యాలయం ప్రకటించింది. ఈ కార్యక్రమానికి సుమారు 5 లక్షల మంది హాజరవుతారని ప్రధాని కార్యాలయం తెలిపింది.

## రాజకీయాల్లో నేరస్థులను ప్రోత్సహిస్తారా

పెడతారా అని సీఎం చంద్రబాబు అడిగారు. హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపుతారా అని ఫైర్ అయ్యారు. ఏపీలో ఎప్పుడైనా ఇలాంటి పోకడలు చూశారా అని ప్రశ్నించారు. నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. తాము ఎవరినీ టార్గెట్ చేయడం లేదు.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. రౌడీయిజం చేసేవారిని, చట్టాన్ని ఉల్లంఘించేవారిని వదిలేయాలా అని నిలదీశారు. ఒక్కసారి ఉన్మాదులుగా మారితే వారిని మార్చగలమా అన్నారు. భవిష్యత్‌ను తీర్చిదిద్దే నాయకుల గురించి ప్రజలు ఆలోచించాలని కోరారు సీఎం చంద్రబాబు. 'కొందరికి క్రైమ్ కూడా అలవాటు అయిపోయింది. అంతా యోగా చేస్తే పబ్లిక్ అటెన్షన్ డైవర్ట్ చేయాలని ఇలాంటివి చేస్తున్నారు. ఇప్పుడు రప్పా రప్పా అంటున్నారు. గంగమ్మ జాతరలో పొట్టేలు నరికినట్లుగా నరికేస్తాం అంటున్నారు. ఒకప్పుడు చెడ్డ లక్షణాలు ఉన్న వ్యక్తిని రాజకీయాల్లో దూరం పెట్టేవారు. ఇప్పుడు వారినే వెనకేసుకుని తిరుగుతున్నారు. మేము ఎప్పుడైనా పోలీసులు వద్దంటే నిబంధనలకు విరుద్ధంగా వెళ్లామా. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్, అత్యాచారాలు చేసే వారికి విగ్రహాలు పెడుతున్నారు. ఏపీలో గంజాయి చాలా వరకు కంట్రోల్ చేశాం. గంజాయి, డ్రగ్స్ అరికట్టడానికి ఈగల్ టీం ఏర్పాటు చేశాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'గత జగన్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అరాచకాలు జరిగాయి. తాను చేసిందే చట్టం అంటే ఎలా కుదురుతుంది. మీరు మారాలి.. లేకుంటే ప్రజలు మార్చాలి. వైసీపీ నేతలు సమాజానికే పెద్ద సమస్యగా మారిపోయారు. అన్ని నేరాల్లో వాళ్లే ఉంటున్నారు.. మళ్లీ రాజకీయం చేస్తున్నారు. ప్రశాంతంగా ఉండే కుప్పంలో అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. తప్పుడు పనులతో అతలాకుతలం చేస్తామంటే సరికాదు. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తికి ఇప్పుడు పరామర్శా. వైసీపీ హయాంలోనే నాగమల్లేశ్వరరావు చనిపోయాడు. వైసీపీ నేతల వాహనం ఢీకొని చనిపోతే పట్టించుకోరా. రౌడీయిజం చేయాలని అందరినీ ప్రోత్సహిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు. 'ఏపీ మొత్తం ఒక మంచి పని చేస్తే వైసీపీ నేతలు మాత్రం నేరాలకు పాల్పడుతున్నారు. నేరస్థుల మెంటాలిటీ అలానే ఉంటుంది. ఇష్టానుసారం వ్యవహరిస్తే చట్టం ఊరుకోదు. విచిత్రమైన మనస్తత్వం ఉన్నవాళ్లు అలా మాట్లాడుతారు. ఆయన చేసిన పనులను చూసి జనం ఆ తీర్పు ఇచ్చారు. జగన్‌కు సత్తెనపల్లి పర్యటన నిమిత్తం 3 కార్లు, 100 మంది జనానికి మాత్రమే ఏపీ పోలీసులు అనుమతి ఇచ్చారు. అంతకంటే ఎక్కువమంది ఎలా వెళ్తారు. మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాకు అనుమతులు ఇచ్చారా. 2029లో ఎన్నికలు ఉంటాయి.. ఇప్పుడు నీ వెంట వచ్చిన జనాన్ని చూసి మేము ఎందుకు భయపడతాం. అప్పటికీ నీ ఆటలు ఎలా సాగుతాయనేది చూస్తాం. మీ భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకుడి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రాష్ట్ర నాయకుడిని ఎన్నుకునేట ప్పుడు ఎంత జాగ్రత్తగా ఉండాలి. ప్రజలు అడిగితే మేము సమాధానం చెబుతాం. కానీ మా నేతలను వైసీపీ శ్రేణులు నిలదీస్తే తాట తీస్తాను .. ఇందులో సందేహం లేదు. నీ వాహనాలు ఢీ కొట్టి ఒకరు చనిపోతే ఎందుకు పరామర్శించవు. బెట్టింగ్ ప్రాణానికి ఉన్న విలువ నీ వాహనం ఢీకొట్టి చనిపోయిన వారి ప్రాణానికి లేదా. నన్ను, వైజాగ్, తిరుపతిలో ఆపితే నేను దౌర్జన్యం చేశానా. 40 వేల మందిని పొదిలిలో ఎందుకు పోగేశావ్. నువ్వు పొగాకు వేలం కేంద్రానికి 40 వేల మందిని ఎలా తీసుకెళ్తావు. కుప్పంలో జరిగిన సంఘటనకు నేను సిగ్గు పడుతున్నాను. శాంతి భద్రతలు ప్రభుత్వానికి చాలా ముఖ్యం. చంపడం కూడా సినిమాల్లో చూపిస్తారు... వాటిని చూసి నేను బయట చంపుతానంటే ఎలా అని' సీఎం చంద్రబాబు ప్రశ్నించారు.

# ఏడాది కూటమి పాలనపై పోరాడుతున్నాం

పరామర్శించేందుకు రెంటపాళ్ల వెళ్లా. కర్ఫ్యూలాంటి పరిస్థితుల మధ్య నా రెంటపాళ్ల పర్యటన జరిగింది. అయినా విజయవంతమైంది. మా పార్టీ శ్రేణుల్ని పరామర్శిస్తే తప్పా? మొన్నటి పొదిలి పర్యటనలో 40వేల మందిపై రాళ్లేసే ప్రయత్నం చేశారు. రైతులు సంయమనం పాటించారు. అయినా కేసులు పెట్టారు. రైతుల సమస్యల గురించి ఎవరూ మాట్లాడకూడదు. సంఘీభావం తెలపకూడదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఎందుకు భయపడు తున్నారు. ఓ టీవీ ఛానెల్‌లో చంద్రబాబు అహంకార మాటలు వినండి. ప్రతిపక్షంను భూస్థాపితం చేస్తారట. ప్రశ్నిస్తున్న వ్యక్తిని భూస్థాపితం చేస్తారా?. ఏడాది కాలంలోనే ఎన్నడూ లేని విధంగా ప్రజల్లో చంద్రబాబు పాలనపై అసహనం పెరిగింది. ఆ అసహనాన్ని డైవర్ట్ చేస్తూ వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులపై, నేతలపై కేసులు పెడుతున్నారు. టాపిక్ డైవర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు, నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. మద్యం కేసులో అక్రమ అరెస్టులు జరుగుతున్నాయి. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అరెస్ట్ చేశారు. చెవిరెడ్డి అరెస్ట్ నిజంగా ఆశ్చర్యకరం. తప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వాలని గన్‌మెన్‌ను బలవంతం చేశారు. తప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వనందుకు గన్‌మెన్‌పై దాడి కూడా చేశారు. తనపై జరిగిన దాడిని గురించి ప్రస్తావిస్తూ రాష్ట్రపతి, గవర్నర్, డీజీపీకి గన్‌మెన్ లేఖ రాశారు. మరో గన్‌మెన్‌ను ప్రలోభాలకు గురిచేసి వారికి అనుకూలంగా స్టేట్‌మెంట్ ఇప్పించుకున్నారు. చెవిరెడ్డితో పాటు ఆయన కొడుకును కేసులో ఇరికించారు. సొంత నియోజవకర్గంలో గెలవలేని వ్యక్తి. చంద్రగిరిలో ఇబ్బంది ఉండకూడదనే చెవిరెడ్డిని అరెస్ట్ చేశారు. తప్పుడు కేసులో పిన్నెల్లిని అరెస్ట్ చేశారు. మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారు. సుప్రీంకోర్టుకు వెళ్లి బెయిల్ తీసుకొచ్చాం. మళ్లీ తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. సురేష్ భార్యపైనా కేసులు పెట్టారు. వల్లభనేని వంశీపై 11 కేసులు పెట్టారు. జోగి రమేష్ కొడుకు, కాకాణిపై తప్పుడు కేసులు. కృష్ణమోహన్‌రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్‌రెడ్డిపైనా అక్రమ కేసులు పెట్టారు. కొడాలి నాని, సజ్జల రామకృష్ణారెడ్డి, పేర్నినాని, వైవి సుబ్బారెడ్డి,ఆయన కుమారుడిపై తప్పుడు కేసులు. దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే ఆర్కే,అంబటి రాంబాబు, విడదల రజినిపై తప్పుడు కేసులు దళిత ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌పైనా అక్రమ కేసులు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిపై, ఉషశ్రీచరణ్, తోపుదుర్తి ప్రకాష్, గోరంట్ల మాధవ్‌పై కేసులు. ఇలా వైఎస్సార్‌సీపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని చూస్తున్నారు. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు ఏం పాపం చేశారు? ఏం చేశారని కొమ్మినేనిని అరెస్ట్ చేశారు?టీవీ డిబేట్‌లో అనలిస్ట్ మాటలకు కొమ్మినేనికి ఏం సంబంధం? గతంలో కేఎస్ఆర్ ఉద్యోగాన్ని చంద్రబాబు ఊడగొట్టిం చారు. కేఎస్ఆర్ అరెస్ట్ అక్రమమేనన్న సుప్రీంకోర్టు.. తనకున్న విచక్షణాధికారాల్ని ఉపయోగించి ఆయన్ను వెంటనే విడుదల చేయాలని ఆదేశాలించింది. సుప్రీం కోర్టు తీర్పు చంద్రబాబుకు చెంపపెట్టులాంటిదని జగన్ అన్నారు. ప్రజల కోసం ఆలోచన చేసిన ప్రభుత్వం మాది. 32లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చాం. 22 లక్షల ఇళ్లను మంజూరు చేసి 10లక్షల ఇళ్లు పూర్తి చేశాం. చట్టం చేసి మరి నామినేటెడ్ పదవుల్లో మహిళలకు అవకాశం కల్పించాం. మహిళలపై ఎవరికి గౌరవం ఉంది?. మహిళలంటే చంద్రబాబుకు గౌరవం లేదు. వెన్నుపోటు పొడవటంలో చంద్రబాబుకు ఆయనే సాటి అంటూ విమర్శించారు. 5వేల కోట్లు కరెంట్ బిల్లుల బాదుడు,గవర్నమెంట్ స్కూళ్లు కాలేజీ కాలేజీల్ని నిర్వీర్యం చేశాడు. ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల్లో ఫీజుల పేరిట బాదుడే బాదుడే. రేషన్ వెహికల్స్ వాహనాల్ని తీసేశాడు. రేషన్ ద్వారా ఇచ్చే పప్పు దాన్యాల్ని ఎగనామం పెట్టాడు. ఫలితంగా పప్పు దాన్యాల రేట్లు పెంచి బాదుడే బాదుడు. కొత్త ఉద్యోగాలు ఇవ్వాల్సింది పోయి.. సుమారు 3లక్షలపై చీలూకు ఉద్యోగాల్ని తొలగించారు. పంటలకు సరైన మద్దతు లేదు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఏమైనా ఒరిగిందా అంటే? అదీ లేదు. వచ్చీ రాగానే పీఆర్సీ అన్నారు. పీఆర్సీని ఆపేశారు. ఈ జులై 1వ తారీఖుతో కలిసి నాలుగు డీఏ ఇవ్వాలి. ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన 20 వేలకోట్ల వరకు ఆపేశారు. చంద్రబాబు తాను అబద్ధమాడుతూ.. తానెప్పుడూ ప్రభుత్వ ఆస్తుల్ని తాకట్టు పెట్టడం లేదన్నాడు. మద్యం ఆదాయం తాకట్టుపెట్టడం లేదు. కానీ 4-4-2025 నాడు విడుదల చేసిన జీవో 69 కింద ఏపీఎండీసీ కింద 436 మినరల్ ప్రాజెక్ట్‌ను తాకట్టు పెట్టారు. వాటి విలువ 191,000 కోట్లు అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోను అందరూ రెడీగా పెట్టుకోవాలి. చంద్రబాబు తన పాలన గురించి తెలుసుకునేందుకు మీ ఇంటికి ఎమ్మెల్యేలు, ఇతర నేతల్ని పంపిస్తున్నారు. నేతలు వచ్చినప్పుడు మ్యానిఫెస్టో, బాబష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో బాండును అందించారు. ఆ బాండు, ఎన్నికల మ్యానిఫెస్టో చూపిస్తూ ఎంత వరకు ఎన్నికల హామీలు నెరవేర్చారో అడగండి. అప్పుడైనా చంద్రబాబుకు ఎన్నికల హామీలు నెరవేర్చుతారో చూడాలి. ఒకవేళ మీ వద్ద 'బాబు మ్యానిఫెస్టోని గుర్తు తెచ్చుకుంటూ' అనే పేరుతో చంద్రబాబు మ్యానిఫెస్టోను డౌన్‌లోడ్ చేసుకునేలా క్యూఆర్ కోడ్‌ను వైఎస్సార్‌సీపీ అందుబాటులోకి తెస్తుంది' అని అన్నారు. ప్రభుత్వంపై ఫైట్ చేయండి. రాష్ట్ర ప్రజల తరుపున వైఎస్సార్‌సీపీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## బేసిన్ల మీద అవగాహన లేకుంటే ఎలా

- దేవాదుల ఏ బేసిన్ కింద ఉందో కూడా తెలీదా
- బనకచర్లపై పక్కదోవ పట్టించేలా మాట్లాడుతారా
- సిఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు





**హైదరాబాద్,జూన్19( వెలుతురు):**

ఆంధ్రా జల దోపిడీని అడ్డుకుని.. తెలంగాణ పొలాలకు నీళ్లు పారియ్యమని, అక్రమ ప్రాజెక్టును ఆపమని అడిగితే.. అది చేతగాక అడ్డుఅదుపు లేకుండా అబద్దాల ప్రవాహాన్ని నిన్న సీఎం పారించే ప్రయత్నం చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అసలు విషయం మాట్లాడకుండా.. విషయాన్ని పక్కదోవ పట్టించారు. మా ఎంపీ రవిచంద్ర బాగా ఆర్గ్యూ చేశారు. బనచకర్ల ప్రాజెక్టును ఆపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా సహకరిస్తుంది. దీన్ని గాంధీ భవన్‌గా, రాజకీయ వేదికగా మార్చకు. అసెంబ్లీ ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మానం చేయ్. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లు అని మా ఎంపీ స్పష్టంగా చెప్తే సీఎం మాత్రం రాజకీయ వేదికగా మార్చారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. బహుషా బ్యాగుల మీద ఉన్న నాలెడ్జ్.. బేసిన్ల మీద లేదని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు విమర్శించారు. బేసిన్ల మీద బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు మీద నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు రాష్ట్ర ప్రజలు చూశారు. గత కొంతకాలంగా బనకచర్లను అడ్డుకోండని మేం మాట్లాడితే.. బోడిగుండుకు, మోకాలికి ముడిపెట్టినట్టుగా నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడారు. అసలు విషయాన్ని పక్కనపెట్టి సొల్లు వాగుడు వాగారు ముఖ్యమంత్రి. బేసిన్ల గురించి బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడారు. ఆయనకు బహుషా బ్యాగుల మీద మంచి నాలెడ్జ్ ఉన్నట్టుంది కానీ బేసిన్ల మీద నాలెడ్జ్ లేదని నిన్నటి పీపీటీతో స్పష్టమైపోయింది. పీపీటీ పెట్టి మరి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారు. దీంతో రాష్ట్రం పరువు పోయింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీసం బేసిక్ నాలెడ్జ్ లేకుండా ఉంటారా..? అని రాష్ట్ర ప్రజలు నవ్వుకునే పరిస్థితి ఏర్పడింది. సీఎం ఇంత అజ్ఞానంగా ఉంటాడా..? అని దేశం ముందు పరువు పోయే పరిస్థితి వచ్చింది. సీఎంకు, ఉత్తమ్‌కు కనీస జ్ఞానం లేకపోవడం ఈ రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం. రేవంత్ రెడ్డి అంతులేనటువంటి అజ్ఞానంతో, మూర్తీభవించిన మూర్ఖత్వంతో నిన్న మాట్లాడారు. విషాదం ఏంటంటే.. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని రేవంత్ రెడ్డి అడుగుతాడు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలియదు.. బనకచర్ల ఏ బేసిన్‌లో కడుతున్నారో ఆయనకు తెలియదు. అసలు సీఎం రేవంత్ ఏం చేస్తున్నట్లు.? బనకచర్ల మీద ఏపీ ఆరు నెలల నుంచి పని చేస్తూ.. కేంద్ర ఆర్థిక మంత్రికి ఉత్తరాలు రాస్తూ.. కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని కలుస్తూ ముందుకు పోతుంటే.. సీఎం అమాయకంగా బనకచర్ల ఏ బేసిన్‌లో ఉంది అని అడుగుతున్నాడు. దీని బట్టి తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రేవంత్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమైపోతోంది అని హరీశ్‌రావు అన్నారు. ÷శివంత్ రెడ్డి లాగా నేను విజ్ఞతను పోగొట్టుకునే వ్యక్తిని కాదు. రేవంత్ రెడ్డి కుసంస్కారి. సంస్కారం లేని వ్యక్తి. మాట్లాడితే సొల్లు.. ఎదుటి వారిమీద బురద జల్లడం, నోటికొచ్చినట్టు వదరుబోతు తనంతో మాట్లాడడం. మాకేమో కొన్ని ఎథిక్స్ ఉన్నాయి. క్యారెక్టర్‌తో ఉన్నాం. ఉద్యమాలు, పోరాటాల నుంచి వచ్చినోళ్లం.. నీలాగా అడ్డమైన తొక్కుళ్లు తొక్కుకుంటూ వచ్చినోళ్లం కాదు. ఈయనకు బేసిక్స్ తెలియవు.. బేసిన్స్ తెలియవు అని నేను ఉట్టిగా అనలేదు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని సామాన్య రైతును అడిగినా, స్కూల్ పిల్లగాడిని అడిగినా.. గోదావరి మీద కట్టింద్రు అని చెప్తరు. సీఎం రేవంత్‌కు దాని మీద జ్ఞానం లేకపోవడం శోచనీయం. రేవంత్ రెడ్డి తెలుసుకోవాల్సింది ఏందంటే.. బూతులు తెలుసుకున్నంత సులువు కాదు.. బేసిన్ల గురించి తెలుసుకోవడం. బూతులు మాట్లాడినంత సులువు కాదు.. బేసిన్ల గురించి అర్థం చేసుకోవడం రేవంత్ రెడ్డి గారు. నీ చిల్లర రాజకీయాలతో నీ అజ్ఞానాన్ని బయట పెట్టుకుని రాష్ట్రం పరువు తీశావు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

## నాలుగోసారి సిట్ ముందుకు ప్రభాకర్ రావు

జరుపనున్నట్లు తెలుస్తోంది. ఇందులో ప్రధానంగా 2023, నవంబర్ 15న ఏకంగా 600 మంది ఫోన్లు ట్యాప్ అయ్యాయి. వీరి ఫోన్ ట్యాప్‌కు సంబంధించి కచ్చితంగా నిబంధనలకు విరుద్ధంగా నడిచిందని గుర్తించిన సిట్.. దీనిపై ప్రభాకర్ రావును ప్రశ్నిస్తున్నారు. మావోయిస్టుల సానుభూతిపరుల పేరుతో రాజకీయ నేతలు ఫోన్లు ట్యాపింగ్ జరిగినట్లు సిట్ గుర్తించింది. టెలికాం సర్వీస్ నుంచి సిట్ బృందం కీలక సమాచారాన్ని సేకరించింది. పదవీ విరమణ పొందిన తరువాత ప్రభాకర్ రావు ఓఎస్డీగా ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఫోన్ లీగల్ ఇంటర్ ఇంటర్ సెప్షన్‌కు డిజిగ్నెటెడ్ అథారిటీగా నియమించడంపై సిట్ విచారణ చేస్తోంది. డిజిగ్నెటెడ్ అథారిటీ హోదాలో 7 రోజులు మాత్రమే అనుమానిత ఫోన్‌లు నిఘా పెట్టాల్సి ఉంటుంది. అయితే చట్ట విరుద్ధంగా గడువు ముగిసిన ఫోన్స్‌పై నిఘా, ట్యాపింగ్‌కు పాల్పడినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఏడు రోజులు తరువాత అనుమతి ఫోన్స్‌పై నిఘా పెట్టాలంటే రివ్యూ కమిటీ అనుమతి ఉండాల్సి ఉంది.

## ఎల్‌బి స్టేడియంలో నేడు యోగా



కౌంట్‌డౌన్ వేడుకలకు భారీ ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణ, భద్రత, సదుపాయాలు, వేదిక ఏర్పాట్లపై అవసరమైన సూచనలు చేశారు. 21వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా యోగ దినోత్సవ వేడుకలు జరగబోతున్నాయని తెలిపారు. భారత ప్రభుత్వం తరపున, రాష్ట్ర ప్రభుత్వాల తరపున దేశంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాం.. విశాఖపట్నం వేదికగా యోగా కార్యక్రమాల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. అయితే, 24 గంటల కౌన్ డౌన్ పేరుతో శుక్రవారం ఉదయం యోగ పండుగ నిర్వహిస్తున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కేంద్ర ప్రభుత్వ అధికారులు, ప్రముఖులు, సినీ హీరోలు, సినీ తారలు, యోగ గురువులు పాల్గొంటారని చెప్పుకొచ్చారు. మైదానంలోయోగా ఎగ్జిబిషన్ ఉంటుంది.. ఉదయం 5:30 నుంచి 7:30 గంటల వరకు యోగా కార్యక్రమం ఉంటుంది.. నగర ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యాక్రమంలో పాల్గొనాలని కోరారు. మన దైనందిన జీవితంలో యోగా చాలా ముఖ్యమైంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు.

# నిధులు జమ కాకుంటే అధికారులను కలవండి

● రైతులకు మంత్రి తుమ్మల సూచన

హైదరాబాద్,జూన్19( వెలుతురు):



రైతు భరోసా నిధులు జమకాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత ఉండి.. బ్యాంకు అంకౌట్లలో డబ్బులు పడని రైతులు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మరోవైపు.. రాష్ట్రంలో కొత్తగా భూముల యాజమాన్యం పొందిన రైతులకు కూడా రైతు భరోసాకు అర్హులవుతారని ప్రభుత్వం తెలిపిన విషయం విధితమే. జూన్ 5వ తేదీ వరకు భూమి యాజమాన్య హక్కులు పొందిన రైతులు కూడా ఈ పథకానికి అర్హులుగా ప్రభుత్వం పరిగణిస్తుంది. క్రమంలో ప్రభుత్వం నిర్ణయించిన జూన్ 20వ తేదీ వరకు రైతు భరోసా పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకోవాలని భావించిన వారు సంబంధిత ఏఈవో దగ్గరకు వెళ్లి అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుందనీ తెలిపారు.. జూన్ 20వ తేదీ వరకు అలా అప్లయ్ చేసుకున్న వారికి మాత్రమే రైతు భరోసా సాయం అందుతుందని అధికారులు తెలిపారు. తెలంగాణ రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రైతు భరోసా నిధులను విడుదల చేస్తోంది. తాజాగా మరో రూ. 1189.43 కోట్లను విడుదల చేసింది. ఐదు ఎకరాల వరకు రైతు భరోసా నిధులు జమ చేసిన సర్కార్.. గురువారం నాడు మరికొంత మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసింది. అధికారిక సమాచారం ప్రకారం.. గురువారం నాడు 4,43,167 మంది రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు జమ చేసింది. ఇప్పటి వరకు 62.47 లక్షల మంది రైతుల ఖతాల్లో రూ. 6404.7 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. ఇక భూమి పరంగా చూసుకుంటే.. 106 లక్షల ఎకరాకు పంట సహాయం అందించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.



రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో గాంధీ భవన్ లో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు శుభాకాంక్షలు
హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్
మంత్రి పొన్నం ప్రభాకర్ కామెంట్స్
రాబోయే తరానికి రాహుల్ గాంధీ దిక్సూచి
కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కులగణన కు ఒప్పుకుంది అంటే అది రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకే
అందుకే కేంద్రం కులగణన కు గెజిట్ విడుదల చేసింది
దానికి రాహుల్ గాంధీ ఆలోచన మేరకే,కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తెలంగాణ లో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కులగణన చేసింది
రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాం

హైదరాబాద్ వెలుతురు జూన్ 19:

# 21న తెలంగాణలో సమ్మిళిత యోగా దినోత్సవం

● వేడుకలో ముందు నిలవనున్న దివ్యాంగులు

● డీఈపీడబ్ల్యూడీ ఆధ్వర్యంలో జాతీయస్థాయి కార్యక్రమం 3000 మందికి పైగా దివ్యాంగుల భాగస్వామ్యం




హైదరాబాద్, వెలుతురు జూన్ 19:

కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ పరిధిలోని దివ్యాంగుల సాధికారతా విభాగం (డీఈపీడబ్ల్యూడీ) రంగారెడ్డి జిల్లా చేగూరులోని కన్హా ఆరోగ్య కేంద్రంలో జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమానికి కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. అనంతరం ఆహుతులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అన్ని జీవన రంగాల్లోనూ దివ్యాంగుల సమాన భాగస్వామ్యానికి అవకాశముండే సమ్మిళిత సమాజ దృక్పథంతో, ఆ దిశగా సామాజిక పరివర్తనను‌ద్దేశించి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దివ్యాంగుల హక్కులపై ఐక్యరాజ్యసమితి ఒడంబడికకు భారత్ కట్టుబడి ఉందని ఇది పునరుద్ఘాటిస్తోంది. ఈ కార్యక్రమంలో దేశం నలుమూలల నుంచి 16 కేటగిరీలకు చెందిన 3000 మంది దివ్యాంగుల వరకూ పాల్గొంటారు. సమ్మిళితత్వం, ఐక్యత, ఆరోగ్య స్ఫూర్తిని చాటేలా యోగాను ప్రదర్శిస్తారు. ఎన్ఐఈపీఐడీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శనలు, పర్పుల్ ఫెస్ట్, సామర్థ్య మేళాలు, క్రీడా కార్యక్రమాలు కూడా ఉంటాయి. ఇవన్నీ దివ్యాంగుల్లోని వివిధ రకాల ప్రతిభను, సామర్థ్యాన్ని ప్రదర్శిస్తాయి. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్, చేవెళ్ల, మహబూబ్‌నగర్ నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, దివ్యాంగుల సాధికారత విభాగం (డీఈపీడబ్ల్యూడీ), కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ (ఎంఎస్‌జేఈ) ఉన్నతాధికారులు పాల్గొంటారు.

## దత్తత పేరుతో వాసాలమర్రిని
# ఆగం చేసిన కేసీఆర్

వాసాలమర్రి, హైదరాబాద్ వెలుతురు జూన్ 19:

వాసాలమర్రి గ్రామాన్ని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆగమాగం చేస్తే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గఅన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా వాసాలమర్రిలో అర్హులైన 205 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంత్రి గారు మంజూరీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ...నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ వాసాలమర్రి గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని విమర్శించారు. నాడు గ్రామస్తులతో కేసీఆర్ సంహపంక్షి భోజనం చేసి, ఆగవ్వ అనే వృద్ధురాలిని పక్కన కూర్చోబెట్టుకొని ఇల్లు కట్టిస్తానని ఇచ్చిన హామీ నెరవేర్చలేదని ఇప్పుడు ఆగవ్వ మాటల్లోనే వింటుంటే ఎంతో బాధ కలిగిందన్నారు. ఆగవ్వ చెప్పినట్టు కేసీఆర్ చేసిన పచ్చి మోసం బట్టబయలు అయ్యిందని అన్నారు. కేసీఆర్ మాటలు నమ్మి ఆగవ్వతో పాటు వాసాలమర్రి గ్రామస్తులందరూ ఆగమమయ్యారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఇచ్చిన మాట



యాదాద్రి భువనగిరి జిల్లా బండ సోమవారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ప్రకారం వాసాలమర్రిని అన్ని విధాలుగా ఆదుకుంటూ అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేస్తుందన్నారు. వాసాలమర్రి లాగానే ఇండ్లు ఇస్తామంటూ బొమ్మను చూపి ఓట్లు వేయించుకున్న కేసీఆర్ ఏ ఒక్క ఊరికి ఇండ్లు ఇవ్వకుండా రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారని విమర్శించారు. రాష్ట్రాన్ని 8 లక్షల కోట్లకు పైగా అప్పుల ఊబిలో ముంచితే ప ప్రభుత్వం అసలు, మిత్తి రూ. 6500 కోట్లు ప్రతి నెలా చెల్లిస్తుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్నివున్నా ఇచ్చిన హామీల మేరకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి ఇంటి గుమ్మానికి చేరుస్తుందని మంత్రి వెల్లడించారు. ఈ



వాసాల మర్రి గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

సందర్భంగా ఇంటి నిర్మాణపనులు మొదలు పెట్టడానికి డబ్బులు కూడా లేవని ఆగవ్వ చెప్పడంతో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెంటనే లక్ష రూపాయలు అందజేశారు. తక్షణమే ముగ్గు పోసి పనులు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు, రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఛైర్ పర్సన్ బండ్రు శోభారాణి గారు, జిల్లా కలెక్టర్ , సంబంధిత శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



యుద్ధ నౌక, తెలంగాణ ముద్దుబిడ్డ గద్దర్ గారి కూతురు వెన్నెల అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారిని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథిగా విజయవంతంగా ముందుకు సాగుతున్న వెన్నెల గారికి మంత్రి కొండా సురేఖ అభినందనలు తెలిపారు.

హైదరాబాద్ వెలుతురు జూన్ 19:

## కేబినేట్ నిర్ణయించకుండా
# పనులు చేపడతారా

తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లో ఆమోదం లేకుండా ఏమి జరగదు.. ఆయన మంత్రి వర్గంలో ఉన్నవారే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు, ఈ విషయం వారిని అడగవచ్చని సూచించారు. కేసీఆర్ మొదలు పెట్టిన ప్రాజెక్ట్ అని నేను చెప్పాను, అది ఎప్పుడు మొదలయ్యిందో తెలుసుకోవాలని పేర్కొన్నారు. అయితే, మొదట పిల్లర్లు రిపేర్ చేసి నీళ్లు ఇచ్చే పని పెట్టుకోండని రాష్ట్ర ప్రభుత్వానికి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. ప్రాజెక్టులు కట్టడం తప్పు కాదు, వాటి పేరుతో అక్రమాలు చేయడం తప్పు అన్నారు. కేబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతుందా అని ప్రశ్నించారు. ప్రతి నిర్ణయం కేబినెట్ రాటిఫికేషన్ జరుగుతుంది.. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని డాక్యుమెంట్స్ మీకు పంపిస్తాను అని చెప్పుకొచ్చారు. మీ డిపార్ట్‌మెంట్లో ఏ నిర్ణయం తీసుకోవాలి అనుకున్నా.. కేబినెట్ లో పెట్టండి అని కేసీఆర్ చెప్పే వారు ఇది నిజం కాదంటే నేను దేనికైనా సిద్ధం అని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మించడం, అవినీతి వేరువేరుగా చూడాలి.. ప్రాజెక్ట్ నిర్మించాలి కానీ వాటిని అడ్డం పెట్టుకొని సంపాదించడాన్ని మా పార్టీ వ్యతిరేకిస్తుందని బీజేపీ ఎంపీ ఈటల చెప్పారు. ఇక, తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిందని ఈటల రాజేందర్ తెలిపారు. నేను జైళ్లకు పోయిన, నా రక్తం చిందిది, పెట్రోల్ మంటల్లో యువత కాలిపోయింది, ఫలితంగా వచ్చిన తెలంగాణలో ప్రాజెక్ట్ కట్టాలా వద్దా? అని ప్రశ్నించారు. అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మొదలు పెట్టారు కానీ పూర్తిచేయలేదు.. జలయజ్ఞంలో భాగంగా ప్రాణహిత- చేవెళ్ల ఐదేళ్లలో పూర్తి చేసే ప్రాజెక్టేనా కదా?.. ఎందుకు పూర్తి చేయలేదన్నారు. కమిషన్ త్వరగా పూర్తి చేయాలి అవినీతి నిగ్గు తేల్చాలి.. బీజేపీ అయితే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తుంది.. బీజేపీ ప్రాజెక్ట్స్ కట్టడానికి వ్యతిరేకం కాదు.. అధికారం అడ్డం పెట్టుకొని టెండర్లు లేకుండా పనులు పంచుకోవడం తప్పు అని ఎంపీ ఈటల పేర్కొన్నారు.

# వేగంగా రైతుభరోసా నిధుల బదిలీ

● రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ

● 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు

హైదరాబాద్,జూన్19( వెలుతురు):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వానాకాలం పంటల పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు భరోసాను రికార్డు వేగంతో పంపిణీ చేస్తోంది. కేవలం తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు ఆర్థిక శాఖ ఏ రోజుకారోజు నిధులను విడుదల చేస్తుంది. వ్యవసాయ శాఖ అందించిన జాబితాల ప్రకారం రైతుల ఖాతాల్లో నగదును జమ చేస్తోంది. అయితే, 16వ తేదీన రైతు నేస్తం వేదికగా స్వయంగా సీఎం రైతు భరోసా చెల్లింపులను ప్రారంభించారు. నాలుగు రోజుల్లోనే రికార్డు వేగంతో 6,405 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ప్రకటించింది. గురువారం సాయంత్రం నాటి వరకు రాష్ట్రంలో ఐదు ఎకరాల్లోపు భూములున్న రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమయ్యాయి. ఇక, ఇప్పటి వరకు మొత్తం 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమైనట్లు వ్యవసాయ శాఖ ప్రకటించింది. మొత్తం ఒక కోటి ఆరు లక్షల (1.06 కోట్లు) ఎకరాల భూములకు పెట్టుబడి సాయం అందింది. ఒక ఎకరంలోపు 24.22 లక్షల మంది రైతులు, రెండెకరాల లోపు 17.02 లక్షల మంది, మూడు ఎకరాల లోపు 10.45 లక్షల మంది, 4 ఎకరాల లోపు 6.33 లక్షల మంది, 5 ఎకరాల లోపు 4.43 లక్షల మంది ఇప్పటి వరకు రైతు భరోసా పథకం ద్వారా లబి&ధ పొందారు. వానాకాలం పంటలకు సరైన అదునులో ఎకరానికి రూ.6 వేల చొప్పున పెట్టుబడి సాయం తమ ఖాతాల్లో జమ కావటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం రైతు భరోసా నిధులను వేగంగా చెల్లింపులు చేస్తున్న తీరు కొత్త రికార్డు నెలకొల్పింది.

## 8గంటలపాటు ప్రభాకర్ రావు విచారణ

హైదరాబాద్,జూన్19( వెలుతురు):

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో సిట్ బృందం నాలుగో సారి సుదీర్ఘంగా ప్రశ్నించింది. ఎవరెవరి ఫోన్లు ఎందుకు ట్యాప్ చేశారన్నదానిపై కూపీ లాగారు. అయితే ప్రభాకర్ రావు సరైన సమాధానం ఇవ్వలేదని తెలుస్తోంది. దాదాపు 8 గంటలుగా ఆయన్ను సిట్ అధికారులు విచారించారు. ప్రధానంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌తో పాటు అధికార ప్రతినిధి జైపాల్‌రెడ్డి, మరికొందరు రాజకీయ నేతలు ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా ప్రభాకర్‌రావును పశ్చిమ మండలం డీసీపీ విజయ్‌కుమార్ లోతుగా ప్రశ్నించారు. 618 మంది ఫోన్లను ప్రభాకర్‌రావు బృందం ట్యాప్ చేసినట్టు ఇప్పటికే సిట్ గుర్తించింది. బాధితులను పిలిపించి వారి వాంగ్మూలాలను పోలీసులు నమోదు చేస్తున్నారు. వారిచ్చిన వాంగ్మూలాల ఆధారంగానే సిట్ అధికారులు ప్రభాకర్‌రావును ప్రశ్నించినట్టు సమాచారం. మరో వైపు నిన్న ప్రణీత్‌రావును కూడా సుదీర్ఘంగా ప్రశ్నించిన అధికారులు అతని వాంగ్మూలం ఆధారంగా కూడా ప్రభాకర్‌రావును విచారించినట్టు తెలుస్తోంది. ప్రణీత్‌రావుకు ప్రభాకర్‌రావు ఇచ్చిన ఆదేశాలేంటి? ఎంత మంది ఫోన్లు ట్యాపింగ్ చేయాలని చెప్పారు, ఎవరి ఆదేశాలతో ట్యాపింగ్ వ్యవహారం మొత్తం కొనసాగింది? అనే కోణాల్లో విచారణ సాగింది.

# సెల్‌ఫోన్ ఇవ్వాల్సిందేనంటున్న ఎసిబి.. కుదరదంటున్న మాజీమంత్రి కెటిఆర్..

అధికారులకు కేటీఆర్ సమాధానం పంపాడు.. అయితే ఫోన్ ఇవ్వకపోతే తదుపరి చర్యలకు తాము సిద్ధమని ఏసీబీ అధికారులు అంటున్నారు.. ఎలాంటి చర్యలు తీసుకుంటారనీ ఏసీబీ మాత్రం చెప్పడం లేదు. మరోవైపు వ్యక్తిగత గోప్యత భంగం కలిగించే విధంగా ఫోన్ అడగడం చట్ట వ్యతిరేకమని కేటీఆర్ వాదిస్తున్నాడు.. సెల్ ఫోనుకు సంబంధించిన వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని, దాని ప్రకారం ఎవరు కూడా వ్యక్తిగత సమాచారం సెల్ఫోన్ లాంటివి అడగవద్దని అంటున్నారు.. అంతే కాదు.. అసలు తన సెల్ ఫోన్ ఏసీబీ వాళ్లకు ఎందుకు అవసరం ఉందో అనే విషయాన్ని చెప్పడం లేదని అంటున్నారు.. దానికి తోడు తన సెల్ ఫోన్‌తో వాళ్లకు ఏమిా పని అని ప్రశ్నిస్తున్నారు.. ఏది ఏమైనా తాను మాత్రం సెల్ఫోన్ ఇచ్చేది లేదని అంటూనే, మరొకవైపు ఈ ఏడాది నుంచి తాను కొత్త సెల్ ఫోన్ వాడుతున్నట్లు తెలిపారు.. 2021-2023 మధ్యకాలంలో కేటీఆర్ వాడిన సెల్ఫోన్ ఇవ్వాలని ఏసీబీ అధికారులు ఆదేశించారు.. అయితే ఆ కాలంలో వాడిన సెల్ ఫోన్ తన దగ్గర లేదని ఇప్పుడు కొత్త సెల్ ఫోన్ వాడుతున్నానని చెప్పారు.. సెల్ ఫోన్ ఇవ్వడానికి అసలు కేటీఆర్ ఎందుకు వెనుక ముందు ఆడుతున్నాడో అర్థం కావడం లేదని ఏసీబీ అధికారులు చెప్తున్నారు.. సెల్ఫోన్ ఇస్తే తమకు కావాల్సిన సమాచారాన్ని తీసుకుంటామని వాళ్లు వాదిస్తున్నారు..ఫార్ములా ఈ కార్ రేస్ సంబంధించిన వ్యవహారాలు అన్నీ కూడా విచారించాలంటే సెల్ ఫోను ఒక సాక్ష్యంగా తమకు ఉపయోగపడుతుందని తప్పనిసరిగా కేటీఆర్ దానిని తెచ్చి ఇవ్వాల్సిందేనని ఎసిబి అధికారులు వాదిస్తున్నారు.. ఈ సెల్ ఫోన్ ద్వారానే ఫార్ములా ఈ కార్ రేస్ అధికారులతో సంప్రదింపులు జరిపారని, అంతే కాకుండా డబ్బులు మొత్తం కూడా ట్రాన్స్ఫర్ వ్యవహారం సంబంధించిందానే జరిగిందని, హెచ్ఎండిఏ అధికారులు కూడా ఈ సెల్ఫోన్ ద్వారానే ఆదేశాలు ఇచ్చారని, కాబట్టి ఈ సెల్ ఫోన్లో కొంత సమాచారం దొరుకుతుందని కావున సెల్ఫోన్ మాకు ఇవ్వాలని ఏసిబి పట్టు పడుతుంది.. కేటీఆర్ ఇచ్చిన సమాధానంతో ఏసీబీ ఏం చేయాలో ఇప్పుడు లీగల్టీవ్తో సమావేశమైంది ..లీగల్ టీం ఇచ్చే సూచన సలహాలతోటి ఏసీబీ ముందుకు వెళుతుంది.. అంతేకాదు ఎవిడెన్స్ అడిగితే ఇవ్వకపోతే దానికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకునే అవకాశం కూడా ఉంటుంది .. మరోవైపు ఈ కేసులో ఏసీబీకి పూర్తిస్థాయిలో సహకరించాలని విచారణ ఎదుర్కోవాలని ఇప్పటికే హైకోర్టు చెప్పింది.. చారణ సమయంలో ఏసీబీ అధికారులు అడిగిన ప్రతి దానికి సమాధానం చెప్పవలసి ఉంటుంది.. అంతేకాదు వాళ్లు అడిగిన సాక్ష్యాలను కూడా అందజేయవలసి ఉంటుంది.. కానీ ఇప్పుడు కేటీఆర్ ను అడిగిన సెల్ఫోన్లు లేవని చెప్పడంతో తదుపరిగా ఏసీబీ ఏం చేస్తుందనేది అందరూ ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. రెండు సార్లు ఏసీబీ అధికారులు కేటీఆర్ ను విచారించారు.. అయితే ఈ సమయంలో తమకు సహకరించలేదని ఏసీబీ అధికారులు కోర్టుని ఆశ్రయించే అవకాశం ఉంది..

# పర్యాటక ప్రాంతంగా చర్లపల్లి చెరువు అభివృద్ధి

● చెరువు ప్రాంతాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్

హైదరాబాద్,జూన్19( వెలుతురు):

చర్లపల్లి జైలు పరిధిలో ఉన్న చెరువుపై హైడ్రా ప్రత్యేక దృష్టి సారించింది. దీనిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే అవకాశాలపై చర్చించారు. జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా ఆహ్వానం మేరకు చర్లపల్లి చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ సందర్శించారు. జైళ్లశాఖ అధికారులతోపాటు స్థానిక రెవెన్యూ, నీటిపారుదల, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి.. 58 ఎకరాల్లో ఉన్న చర్లపల్లి చెరువు ఆధునికీకరణపై చర్చించారు. చెరువు చుట్టూ ఉన్న ఇన్ లెట్, ఔట్ లెట్‌లు పరిశీలించి.. చెరువులో నీరు పరిశుభ్రంగా ఉండటంతో జీవవైవిధ్యానికి అవకాశం లభిస్తుందని రంగనాథ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో చర్లపల్లి చెరువును పర్యాటకంగా, విహార కేంద్రంగా తీర్చిదిద్దడంతోపాటు చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి కట్టను మరింత బలోపేతం చేయాలని ఇరు శాఖల అధికారులు నిర్ణయించారు. చెరువు అభివృద్ధికి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు(డీపీఆర్)ను రూపొందించాలని హైడ్రా ఇరిగేషన్ ఇంజినీరింగ్ విభాగానికి రంగనాథ్



సూచించారు. హకీంపేట నుంచి నాగిరెడ్డి కుంట, కాప్రా చెరువు, మోతుకులకుంట, బైసన్‌కుంట గొలుసుకట్టు చెరువుల ద్వారా చర్లపల్లి చెరువుకు నీరు చేరుతుంది. ఈ చెరువుకు మురుగు నీరు కలవకుండా డైవర్ట్ నాలా కూడా ఉంది. చెరువు చుట్టూ దాదాపు 3 కిలోమీటర్ల మేర నడక దారి అందుబాటులోకి వస్తుంది. చుట్టూ పాత్‌వే, మినీ పార్కులు, చెట్లు, సీటింగ్ సౌకర్యం కల్పించడంతో పాటు.. సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే స్థానికులే కాకుండా విహార కేంద్రంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. చర్లపల్లి పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద నిధులు సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నట్లు సౌమ్యమిశ్రా తెలిపారు.

## కెంపెగౌడ విమానాశ్రయానికి బాంబుదు బెదరింపు

బెంగళూరు,జూన్19( వెలుతురు):



బెంగళూరు లోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం సెక్యూరిటీ సిబ్బందికి బాంబు బెదిరింపు రావడంతో గురువారం భద్రతా చర్యలు మరింత పెంచి కట్టుదిట్టం చేశారు. బుధవారం రాత్రి ఉగ్రవాదుల పేరున ఈమెయిల్ ద్వారా బెదిరింపు వచ్చిందని అధికార వర్గాల ద్వారా తెలిసింది. విమానాశ్రయంలో రెండు బాంబులు ఎ÷-లాన్ ఎ, ఎ÷-లాన్ బి ప్రకారం అమర్చినట్టు, ఒకటి విఫలమైతే రెండోది పనిచేస్తుందని హెచ్చరిక అందింది. అలాగే విమానాశ్రయం టాయిలెట్ పైపులైన్ లోపల పేలుడు పరికరాన్ని అమర్చినట్టు బెదిరించారు. విమానాశ్రయం అంతా పూర్తిగా భద్రతా సంస్థలు తనిఖీ చేశాయని, ఎలాంటి పేలుడు పదార్థాలు కనిపించలేదని సెక్యూరిటీ సంస్థలు వెల్లడించాయి. ఇ మెయిల్ ఐడి పంపిన నిందితునిపై కేసు నమోదు చేశారు. ప్రాథమిక దర్యాప్తు జరుగుతోంది.

## సంపాదకీయం..

# బనకచర్లపై బిఆర్ఎస్ రాజకీయ చిచ్చు !

బనకచర్ల ప్రాజెక్టుపై రాజకీయ నాయకులు మళ్లీ వివాదం రేపి పబ్బం గడుపుకునే ప్రయత్నంలో ఉన్నారు. గతంలో ఉమ్మడి ఎపిలో బాబ్లీ గొడవ చేశారు. అది సమిసిపోయింది. తాజాగా బనకచర్ల దొరికింది. ఇప్పుడు దీనిని సాగదీస్తూ, సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసే యత్నాలు మొదలయ్యాయి. రాయల సీమకు నీరందిస్తామని జగన్‌తో లంచ్ మీటింగ్‌లో ప్రకటించిన కెసిఆర్ పార్టీ బిఆర్ఎస్ ఇప్పుడు బనకచర్లపై విమర్శలు అందుకుంది. బనకచర్ల అనేది వృధాగా పోతున్న గోదావరి నీళ్లను మాత్రమే నిల్వచేసే ప్రాజెక్ట్. దీని నిర్మాణంతో ఎగువన ఉన్న తెలంగాణలో నీటిని తరలించుకునే అవకాశం లేదు. పైన నీళ్లు లేకుంటే గోదావరి ఎండిపోతుంది. అప్పుడు బనకచర్లకు నీరు వెళ్లడం అసాధ్యం కూడా. మొన్నటి వరకు తెలుగు రాష్ట్రాలు ఒక్కటే. ఉమ్మడి ఎపి అయినా, విడిపోయి రెండు రాష్ట్రాలుగా వేరయినా రైతులు, ప్రజలు ప్రయోజనాలు పొందాల్సిందే. నిజానికి గోదావరిలో ఏటా వందల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయి. ఇలా మనం ఏటా వర్షాకాలంలో వృధాగా పోతున్న నీటిని చూసి చింతిస్తున్నాం తప్ప అడ్డుకట్ట వేయడానికి ప్రయత్నించడం లేదు. కాళేశ్వరం పేరుతో కట్టిన ఆనకట్ట వృధాగా పోయింది. కేవలం కమీషన్ల కోసం కట్టి ఇంజనీరింగ్ ప్రతిభ అని చెప్పుకున్న కెసిఆర్, ఇప్పుడేమో, దానిపై విచారణ సాగగానే మాటమారుస్తున్నారు. కాళేశ్వరం సరిగా కట్టివుంటే, సరైన ప్రాంతంలో డిజైన్ చేసివుంటే గోదావరి నీళ్లను మనం ఉపయోగించుకునే వీలుండేది. కానీ ఇప్పుడది తెల్ల ఏనుగులా మారింది. రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకోవడానికి ఎలా వ్యవహరిస్తారన్న దానికి కాళేశ్వరం ప్రత్యేక ఉదాహరణ. బిబిసి సహా అనేక చోట్ల దీనిని మానవనిర్మిత అద్భుతంగా ప్రచారం చేసుకున్న కెసిఆర్, ఆయన బృందం ఇప్పుడు కేబినేట్ అనుమతితోనే నిర్మించామని మాటమార్చారు. నిజానికి గోదావరి జలాలను ఎంతగా వినియోగించుకుంటే అంతమంచిది. చుక్కనీరు కూడా సముద్రంలో కలిసి పోకుండా తెలంగాణ, ఎపిలు ఉమ్మడిగా ప్రణాళికలు సిద్దం చేయాలి. అంతేగాని వివాదాలు కాదు. దీనికోసం కేంద్రాన్ని కలవడం, సుప్రీం కోర్టుకు వెళ్లడం సరికాదు. ఈ వ్యవహారంలో చిచ్చురాజేసి చలి కాచుకోవాలన్న బిఆర్ఎస్ ప్రయత్నాలు కూడా ఆమోద యోగ్యం కాదు. నిజానికి బనకచర్ల అనుసంధానంపై రగడను బీఆర్ఎస్ పార్టీ ప్రముఖంగా లేవదీసింది. ఆ పార్టీ అధికార మీడియాలో ప్రతిరోజూ వరసబెట్టి ఈ అనుసంధానానికి, ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేక కథనాలు వస్తున్నాయి. ఎగువ రాష్ట్రమైన తెలంగాణ ఉపయోగించుకోగా మిగిలిన నీరే కిందకు పోతుందనే స్పృహ లేకుండా బీఆర్ఎస్ తీరు ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంభకోణం బీఆర్ఎస్ పార్టీ మెడకు చుట్టుకోవడంతో దాన్ని పక్కదారి పట్టించేందుకు బనకచర్ల వ్యవహారాన్ని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుంటోంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్లు దెబ్బ తిని నీటిని నిల్వ చేయక పోవడానికి, అవినీతిపై కమిషన్ విచారణ చేయడంతో వ్యూహాత్మకంగా బిఆర్ఎస్ బరితెగింపు రాజకీయం చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై న్యాయ విచారణ జరుపుతున్న ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరై ప్రశ్నలకు సమాధానమిచ్చారు. అయితే కాళేశ్వరం ఎపిసోడ్ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు బీఆర్ఎస్ పార్టీ బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై దుమ్మెత్తి పోస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి వాదనలు తీసుకుని వచ్చే వారి రాజకీయ దురుద్దేశ్యాలను ఎండగట్టాల్సిందే. ఈ నీటిని పూర్తిగా ఎలా నిలువరించాలో ఆలోచన చేయాలి. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లు కిందకు వస్తేనే ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకొనే వీలుంటుంది. అప్పుడే బనకచర్లకు నీరు వెళుతుంది. అంతే తప్ప సముద్రంలోకి వెళ్లదు. ఈ ఆలోచన మంచిదే. మహారాష్ట్ర కట్టిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తితేనే శ్రీరామ్‌సాగర్‌కు నీళ్లు వస్తున్నాయి. గోదావరి నదిలో దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ తన వాటాకు మించి ప్రాజెక్టులు కట్టుకొంటే పై నుంచి అవసరమైన మేరకు నీళ్లు రాకుంటే అవి వృధాగా ఉండాల్సిందే. బనకచర్ల ద్వారా వృధానీటి తరలింపు సఫలమైతే నదుల అనుసంధానానికి అడుగు వేసిన వారం అవుతాం. కేంద్రం కూడా ఇలాంటి సమస్యలపై సత్వరంగా స్పందించి, ఇరు రాష్ట్రాల ప్రతినిధులతో చర్చించాలి. అంతేతప్ప తాత్సారం చేయరాదు. చోద్యం చూడరాదు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటివాటాల వివాదం అపరిష్కృతంగా ఉంది. కృష్ణా విషయంలో తరచూ కీచులాటలు తప్పడం లేదు. ఒకవేళ బనకచర్ల సాకారం అయితే కృష్ణాపై ఒత్తిడి తగ్గుతుంది. గోదావరి ట్రిబ్యునల్ కేటాయించిన 1486.85 టీఎంసీల్లో 957.85 టీఎంసీల నీళ్లు తమవని తెలంగాణ చెబుతున్నది. ఇదే నిజమైతే...ఈ నీటిని నిలవచేయడానికి అవసరమైన ప్రాజెక్టులు నిర్మించాలి. ట్రిబ్యునల్ నియామకమైతే దాని ముందు తన వాటాను గురించి వాదించవచ్చు. ప్రస్తుతం తను చెబుతున్న వాటా మేరకు కొన్ని ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఆమోదం కోసం కృషి చేస్తున్నది. తెలంగాణ కూడా గోదావరి జలాలను ఒడిసిపట్టే ప్రయత్నం చేయడంలో తప్పు లేదు. అయితే దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా, ఇక్కడి నుంచి నీరు కిందికి పోతేనే వారి ప్రయత్నం ఫలిస్తుంది. ఎగువ రాష్ట్రాలు నిర్మించే ప్రాజెక్టులపై సాధారణంగా దిగువ రాష్ట్రాలు అభ్యంతరాలు చెబుతాయి. ఎందుకంటే దిగువన ఉన్న తమకు నీరు వస్తుందో రాదో అన్న భయం ఉంటుంది. ఆల్మట్టి, నారాయణపూర్ , బాబ్లీ ప్రాజెక్టులు ఇలా కట్టినవే. దీంతో కృష్ణా గోదవరుల్లో సకాలంలో నీరు రావడం లేదు. ఎగువన భారీ వర్షాలు పడి, ప్రాజెక్టుల్లోకి నీరు వస్తేనే కృష్ణమ్మ గలగలలు వినిపిస్తాయి. ఇదే క్రమంలో తెలంగాణ ప్రాజెక్టులు కడితే ఎపికి నష్టం తప్ప, ఎపి ప్రాజెక్టులు కడితే తెలంగాణకు నష్టం ఉండబోదు. పోలవరం వల్ల వరద ముంపు ఉందంటున్న తెలంగాణ నేతలు, దానినీరు మరింతగా రాకుండా కిందకు వెళితే మంచిదే అన్న విషయం ఆలోచించడం లేదు. దిగువన ఉండే ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు కట్టుకొంటే ఎగువన వుండే తెలంగాణకు ఏ విధంగా నష్టం కలుగుతుందో బిఆర్ఎస్ నేత హరీష్ రావు చెప్పాలి. రాయలసీమకు నీళ్లు పారిద్దామన్న కెసిఆర్ ఈ పంచాయితీపై ఎందుకు నోరు మెదపడం లేదో చెప్పాలి. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న ప్రాజెక్టులకు వాడుకోగా ఏటా అపారమైన వరదనీరు వెల్లువెత్తుతుంది. ఈ వరదనీటిని వాడుకొనేందుకే గోదావరిపై బనకచర్ల అనుసంధానం రూపకల్పన చేస్తున్నారు. ఈ వివాదం జటిలం కావడానికి బిఆర్ఎస్ కారణం తప్ప మరొకరు కాదు. దీంతో పాటు జగన్మోహన్‌రెడ్డి కూడా బాధ్యులే. 2020లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కృష్ణ జలాలు పంపకానికి తోడు, గోదావరి జలాల వాటాలు తేల్చేందుకు ట్రిబ్యునల్ వేయాలని తీర్మానం చేశారు. అయితే కృష్ణ జలాల ట్రిబ్యునల్ కోసమే కేసీఆర్ పట్టుబట్టారు. దానితో బీజేపీ 2023 ఎన్నికల్లో రాజకీయ లబ్ది కోసం కృష్ణా ట్రిబ్యునల్ వేసింది. కానీ గోదావరి ట్రిబ్యునల్ ఇంతవరకు వేయలేదు. కేసీఆర్ లాగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గోదావరి ట్రిబ్యునల్ కోసం కేంద్రం వెంట పడలేదు. సంవత్సరం గడచిపోయినా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా గోదావరి ట్రిబ్యునల్‌పై అంత పట్టుదలగా లేదు. గోదావరి ట్రిబ్యునల్ నియామకమై ఎవరి వాటాలు ఎంతో తేలిపోయి ఉంటే, ఇప్పుడు గోదావరి బనకచర్ల అనుసంధానంపై తెలంగాణ వ్యతిరేకించే అవకాశం ఉండేది కాదు. పైగా ఏ నదీ పరీవాహక ప్రాంతంలోనైనా చిట్టచివరన వుండే రాష్ట్రానికి మిగులుతో పాటు వరద జలాలపై హక్కులు లభిస్తాయి. ఇది గుర్తిస్తే మంచిది

# ఇరాన్ అధినేత ఖొమేనీ హత్య సాధ్యమేనా?

- ఇజ్రాయిల్ దూకుడును ట్రంప్ అడ్డుకున్నాడా
- ఖొమేనీ తరవాత ఇరాన్ భవిత్యవం ఏమిటి?

**టెహ్రాన్,జూన్19( వెలుతురు):**

ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని హత్య చేయాలన్న ఇజ్రాయెల్ ప్రణాళికను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అడ్డుకున్నట్లుగా ఇటీవల పలు నివేదికలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కమాండర్ చనిపోయిన విషయం తెలిసిందే. ఇజ్రాయెల్ సైతం ఈ వార్తలను తోసిపుచ్చలేదు. సుప్రీం కమాండర్‌కు అనుకోని విధంగా ఏదైనా జరిగితే కొత్తగా బాధ్యతలు ఎవరు స్వీకరిస్తారనే చర్చ జరుగుతున్నది. ఇరాన్ రాజకీయాలు సంక్లిష్టంగా ఉన్నప్పటికీ నిపుణులు మాత్రం ఖమేనీ కుమారుడు అతని తర్వాత సుప్రీం లీడర్‌గా వచ్చేందుకు అవకాశం లేదని స్పష్టం చేస్తున్నారు. ఇటీవల 30 మంది ఇరానియన్ నిపుణులతో నిర్వహించిన బీబీసీ పర్షియన్ పోల్‌లో.. అయతుల్లా అలీ ఖమేనీ రెండో తనయుడు మోజ్‌తబా తన తండ్రి బాధ్యతలను చేపడుతాడని విశ్వసిస్తున్నట్లుగా తేలింది. కానీ, ఇరాన్ సొంత వ్యవస్థ అడ్డంకిగా మారే అవకాశం ఉంది. వంశపారంపర్య వారసత్వం ద్వారా అధికారాన్ని బదిలీ చేయాలన్న ఆలోచన 'ఇస్లాం వ్యతిరేకంగా' పేర్కొన్నారు. షాను తొలగించిన అయతుల్లా రుహోల్లా ఖమేనీ.. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా తీవ్రస్థాయిలో స్పందించారు. ఇది రాచరికం కంటే మెరుగైంది ఏమీ కాదన్నారు. ఈ విషయంలో ఆయన ఆలోచనలు ప్రసంగాలు, ఇతర రచనలను సేకరించిన 21-సంపుటాల సముదాయం సహిఫెయే ఇమామ్ ఖమేనీలో నమోదయ్యాయి. 1989లో ఖమేనీ తర్వాత సుప్రీం నాయకుడిగా మారిన ఖమేనీ.. వంశపారంపర్య పాలన ఇస్లామిక్ వ్యవస్థకు తగదని అన్నారు. ఇరాన్‌లో అయతుల్లా రుహోల్లా ఖమేని చిత్రం ప్రతిచోటా కనిపిస్తుంది. ఇరాన్ కరెన్సీ నోట్లు.. తరగతి గదులు.. ప్రభుత్వ భవనాల్లో ఆయన చిత్రం కనిపిస్తుంది. ఆయన 1979 ఇస్లామిక్ విప్లవానికి నాయకత్వం వహించారు. పాశ్చాత్య దేశాల మద్దతు ఉన్న షాను పదవి నుంచి తొలగించారు. అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ 1983 నివేదికలో.. ఖమేనీ ప్రభావం లేకుండా ఈ విప్లవం




సాధ్యమయ్యేది కాదని పేర్కొంది. మతం-రాజకీయాలు విడదీయరానివని ఆయన భావించేవారు. ఇస్లాం అంటే రాజకీయాలని ఆయన ఓ సారి వ్యాఖ్యానించారు. ఆయనపై షియా విశ్వాసాల లోతైన ప్రభావం కనిపిస్తుంది. ఆయన తాత సయ్యద్ అహ్మద్ ముసావికి భారత్‌తో సంబంధాలున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకీ పట్టణం ఆయన స్వస్థలం. 1979 ఇస్లామిక్ విప్లవానికి నాయకత్వం వహించిన ఖమేనీ తన తాత అహ్మద్ ఆధ్యాత్మిక మార్గం నుంచే ప్రేరణ పొందారు. అహ్మద్ భారతదేశం నుంచి ఇరాన్‌కు వెళ్లారు. ఖమేనీ ఆ తర్వాత ఇరాన్ దేశ మొదటి సుప్రీం నాయకుడు అయ్యాడు. ఇరాన్‌ను దైవపరిపాలనా రాజ్యంగా మార్చాడు. అహ్మద్ తన భారతీయ మూలాలను ప్రతిబింబించడానికి 'హిందీ' అనే పేరును తన పేరులో కలిపి పెట్టుకున్నాడు. అహ్మద్ 1830లో బారాబంకీని వదిలి వెళ్లాడు. ఆయన తండ్రి దిన్ అలీ షా 1700లో మధ్య ఇరాన్ నుంచి భారతదేశానికి ప్రయాణించాడు. 1800 ప్రాంతంలో జన్మించిన అహ్మద్.. మొఘల్ సామ్రాజ్యం పతనం తర్వాత భారతదేశంలో బ్రిటిష్ నియంత్రణ పెరుగుతున్న సమయంలో లక్నో నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న బారాబంకీ సమీపంలోని కింటూరు గ్రామంలో పెరిగాడు. ఇస్లాంకు పునరుజ్జీవనం అవసరమని.. ముస్లింలు సమాజంలో తమ స్థానాన్ని తిరిగి పొందాలని నమ్మిన ముస్లిం ప్రముఖుల్లో ఒకడు. ఆయన షియా మత గురువు. 1800 ప్రారంభంలో భారతదేశం నుంచి ఇరాక్‌కు బయలుదేరాడు. ఆ సమయంలో పర్షియా పేరుతో పిలువబడ్డాడు. 1830లో నజాఫ్‌లోని అలీ సమాధిని సందర్శించాడు. 1834 నాటికి ఇరానియన్ పట్టణమైన ఖోమిన్‌కు వెళ్లి ఒక ఇల్లు దకొనుక్కున్నాడు. అక్కడే కుటుంబాన్ని ప్రారంభించాడు. ఆయన ప్రయాణం తన మతంపై నమ్మకంతో దాన్ని వ్యాప్తి చేయాలనే కోరిక ఉండేది. ఖోమిన్‌లో ఆయన మూడుసార్లు వివాహం చేసుకున్నాడు. ఆయనకు ఐదుగురు సంతానం. వారిలో ఒకరు రుహోల్లా ఖోమినీ తండ్రి మోస్తఫా. ఆయన 1902లో జన్మించాడు. అహ్మద్ హిందీ 1869లో తుదిశ్వాస విడిచారు. ఖమేనీ పుట్టడానికి చాలా కాలం ముందే అహ్మద్ హిందీ మరణించినప్పటికీ.. కుటుంబ విలువలు, విశ్వాసం సుప్రీం లీడర్ ఖమేనీ ద్వారా ఇరాన్ భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించాయి.

# ఇరాన్ అణు స్థావరాలు దెబ్బతిన్నాయా?

- ఇజ్రాయిల్ దాడులతో అణు ప్రమాదం ఉందా

**టెహ్రాన్,జూన్19( వెలుతురు):**

ఇరాన్ అణ్వాయుధ ప్రణాళికలను నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగిస్తోంది. ఇప్పటికే దాడుల్లో ఇరాను ముఖ్యులు హతమయ్యారు. ఖొమేనిని కూడా అంతమొందిస్తామని అంటున్నారు. ఇకపోతే పలు యురేనియం శుద్ధి కేంద్రాలను ఐడీఎఫ్ ధ్వంసం చేసింది. అయితే.. అణు బాంబుల తయారీ కోసం టెహ్రాన్‌కు ఉన్న అన్ని వనరులను సమూలంగా నాశనం చేసేందుకు ఇజ్రాయెల్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా అరాక్ హెవీ వాటర్ రియాక్టర్ ప్రాంతాన్ని ఖాళీ చేయాలంటూ ఐడీఎఫ్ పోస్ట్ పెట్టడం గమనార్హం. ఆ తర్వాత కాసేపటికే అక్కడ ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఈ ప్లాంట్ ఉపగ్రహ చిత్రాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ అక్కడి ప్రజలకు ఐడీఎఫ్ వార్నింగ్ ఇచ్చింది. ఆ రియాక్టర్ సమీపంలోని ప్రజలు తక్షణమే ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని హెచ్చరించింది. ఈ పోస్ట్ చేసిన కొన్ని గంటలకే అరాక్ హెవీ వాటర్ రియాక్టర్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. అయితే, ప్రస్తుతానికి అక్కడ రేడియేషన్ ప్రమాదం ఏదీ లేదని తెలుస్తోంది. అరాక్ హెవీ వాటర్ రియాక్టర్.. టెహ్రాన్‌కు నైరుతి దిశగా 250 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ హెవీ వాటర్‌ను న్యూక్లియర్ రియాక్టర్లు చల్లబర్చేందుకు ఉపయోగిస్తారు. అయితే ఈ ప్రక్రియలో ప్లూటోనియం ఉప ఉత్పత్తిగా లభిస్తుంది. దీన్ని అణ్వాయుధాల తయారీలోనూ వినియోగిస్తారు. అంటే.. శుద్ధి చేసిన యురేనియం లేకుండానే అణుబాంబును అభివృద్ధి చేసేందుకు ఇరాన్‌కు ఉన్న ప్రత్యామ్నాయ మార్గం ఇది. 2015లో ప్రపంచదేశాలతో కలిసి ఇరాన్ అణుఒప్పందంపై సంతకం



చేసింది. ఆ ఒప్పందానికి అనుగుణం గానే 2019లో హెవీ వాటర్ రియాక్టర్ సెకండరీ సర్క్యూట్‌ను టెహ్రాన్ ప్రారంభించింది. అప్పట్లో ఈ అరాక్ రియాక్టర్‌ను రీడిజైన్ చేసేందుకు ఇరాన్‌కు బ్రిటన్ సాయం చేసింది. ప్లూటోనియం ఉత్పత్తిని పరిమితం చేసేలా దీన్ని పునర్‌నిర్మించేందుకు సన్నాహాలు జరిగాయి. అయితే, ఇరాన్ మాత్రం దీనికి విరుద్ధంగా ప్లూటోనియం ఉత్పత్తిని పెంచుతున్నట్లు తెలిసింది. సాధారణంగా ఈ కార్యక్రమాలపై ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఎంఇఎ) ఇన్‌స్పెక్టర్ల నిఘా ఉంటుంది. కానీ, ఇరాన్ వీరిపై ఆంక్షలు విధించడంతో.. హెవీ వాటర్ రియాక్టర్ కేంద్రం సామర్థ్యాలపై అంచనాల్లేకుండా పోయాయని ఐఏఈఏ వెల్లడించింది.


# అమెరికా వెళ్లే విద్యార్థులకు వీసోదయం

- వీసా ఇంటర్వ్యూలను పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటన
- సోషల్ మీడియా ఖాతాలను పరిశీలిస్తామని వెల్లడి

**వాషింగ్టన్,జూన్19( వెలుతురు):**

అమెరికాలో చదువుల కోసం ఎదురుచూస్తున్న విదేశీ విద్యార్థులకు అగ్రరాజ్యం గుడ్‌న్యూస్ చెప్పింది. ఇటీవల తాత్కాలికంగా నిలిపివేసిన విద్యార్థి వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను మళ్లీ ప్రారంభించింది. అయితే, వీసా కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలను తప్పనిసరిగా తనిఖీ చేస్తామని వెల్లడించింది. ఈమేరకు అమెరికా విదేశాంగ శాఖ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ ఏడాది మే చివరి వారం నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థుల వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగును తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. వీసా జారీకి అవసరమైన సామాజిక మాధ్యమ ఖాతాల పరిశీలనకు సన్నాహాలు చేస్తున్నామని, అందుకే వీసాల జారీని నిలిపివేశామని అప్పట్లో విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ క్రమంలోనే తాజాగా సోషల్





మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేస్తూ వీసా అపాయింట్‌మెంట్ల ప్రక్రియను పునరుద్ధరించింది. ఈ సోషల్ మీడియా వెట్టింగ్‌తో తమ దేశంలోకి వచ్చేందుకు ప్రయత్నించే ప్రతి వ్యక్తిని పూర్తిగా పరిశీలించేందుకు వీలు లభిస్తుంది. వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వొచ్చా.. లేదా అనే దాన్ని అంచనా వేయడం కోసం వారి ఆన్‌లైన్ యాక్టివిటీని అధికారులు తనిఖీ చేయనున్నారు. దీన్నే 'సోషల్ మీడియా వెట్టింగ్' అంటారు. సంబంధిత విద్యార్థుల సోషల్ మీడియా ప్రొ÷ఫైళ్లను పరిశీలించిన తర్వాతే వీసా మంజూరు చేస్తారు. ఉదాహరణకు.. ఎవరైనా విద్యార్థి తమ సామాజిక మాధ్యమ ఖాతాలో పాలస్తీనా జెండాను పోస్ట్ చేసినట్లయితే ఆ వ్యక్తిని క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. వారి వల్ల దేశ భద్రతకు ఏ ప్రమాదం లేదని నిర్ధరించుకున్న తర్వాతే వారిని అమెరికా విద్యాసంస్థల్లో చదువుకునేందుకు అనుమతినిస్తారు. అప్పుడే వారికి విద్యార్థి వీసా లభిస్తుంది. వీసా కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాలను యూఎస్ కాన్సులర్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. ఇందుకోసం దరఖాస్తుదారులు తమతమ సోషల్ మీడియా ప్రొఫైళ్ల ప్రైవేటు సెట్టింగ్స్‌ను మార్చుకుని 'పబ్లిక్' ఆప్షన్ పెట్టుకోవాలి' అని విదేశాంగ శాఖ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు.

## కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...



**కూకట్ పల్లి జూన్ 19 వెలుతురు:**
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వారి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళు జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

● **పాల్గొన్న రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీజ్యోతిభీమ్ భరత్**



**శంకర్‌పల్లి వెలుతురు జూన్ 19**
దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీజ్యోతిభీమ్ భరత్ అన్నారు. ఏఐసీసీ అగ్ర నాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం మహిళ నాయకులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం శ్రీజ్యోతి భీమ్ భరత్ మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్ ఆశాజ్యోతి, త్యాగాల కుటుంబాల నుంచి వచ్చిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండలాల మహిళ నేతలు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన శంకర్‌పల్లి బీజేపీ నేతలు



**శంకర్‌పల్లి వెలుతురు జూన్ 19**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని శంకర్‌పల్లి మండల, మున్సిపల్ బిజెపి నాయకులు గురువారం తహాశీల్దార్ కార్యాలయ ఆవరణలో మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ సీఎంను స్థానిక నేతలు శాలువాతో ఘనంగా సత్కరించి ఆయనతో కొద్దిసేపు ముచ్చటించారు. రానున్న సంస్థాగత ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మండల, మున్సిపాల్టీలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలని, పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని స్థానిక నేతలకు సీఎం సూచించినట్టు రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడు బసగళ్ల రాములు గౌడ్ పేర్కొన్నారు. మాజీ సీఎంను కలిసిన వారిలో సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, మాజీ ఎంపీపీ నరసింహ, భయానంద్, చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్, ఆంజనేయులు గౌడ్, రాజశేఖర్ రెడ్డి, గాలయ్య, సింహరాజు ఉన్నారు.

## మున్సిపాలిటీల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కాలె యాదయ్య



**శంకర్ పల్లి వెలుతురు జూన్ 19**
పురపాలక సంఘం శంకర్పల్లి యందు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున ఉదయం 10:30 కు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఉచిత కంటి పరీక్ష క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి క్యాంపు యందు 9 మందిని ఉచిత కంటి ఆపరేషన్ కొరకు లబ్దిదారులుగా గుర్తించడం జరిగినది. తదుపరి చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య చేతులమీదుగా పట్టణ పరిధిలోని 11 వ వార్డులో మునిసిపల్ నిధులు రూపాయలు 31.45 లక్ష లతో చేపట్టిన 2 భూగర్భ మురికినీటి కాలువల ప్రారంభోత్సవం చేయబడినవి. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ఎ.యోగేష్, మునిసిపల్ ఇంజనీర్ సాయి కిరణ్ , ప్రజా ప్రతినిధులు మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్లో సేవా కార్యక్రమాలు నిర్వహించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్.

**హైదరాబాద్ వెలుతురు జూన్ 19:**



గురువారం రోజున ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ గారి జన్మదిన సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అఖిల్ అహ్మద్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి గవర్నమెంట్ స్కూల్ పిల్లలకు బుక్స్ కిట్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్, జ్యోతి రెడ్డి, ప్రియ రాజ్, పూర్ణచందర్, జాకి, జైస్వాల్, సంజీవరెడ్డి, రమేష్, శేఖర్, సందీప్, అనూష, అర్బాజ్, మోసిన్, హితేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతకు ఆదర్శ నాయకుడు రాహుల్ గాంధీ

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి వెలుతురు 19:**
సమానత్వం సామాజిక న్యాయం రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడి యోధుడు రాహుల్ గాంధీయేనని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. గురువారం బాలాజీనగర్ డివిజన్ వివేక్ నగర్ లోని ప్రాధమిక పాఠశాలలో డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై కేక్ కట్ చేసి విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ సామాగ్రి అందచేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నిగర్వం దేశ సేవ పట్ల నిబద్ధత సామాజిక న్యాయం కోసం మీ నిరంతర కృషి ప్రతి ఒక్కరికి ఆదర్శమని ఆయన అన్నారు. ఆయురారోగ్యాలతో సుఖసంతోషలతో మరెన్నో ఉన్నత లక్ష్యాలను సాధిస్తూ దేశ సేవలో నిరంతరం ముందుకు సాగాలని ఆయన కోరారు. రాహుల్ గాంధీ దేశానికి ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం సవాళ్లను ఎదుర్కొంటున్న సమయాల్లో మీ ధైర్యం స్పష్టత మెరుగైన మరింత సమగ్రమైన భారతదేశం కోసం కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డి, సంజీవ్, దేశాల్, AMC వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్లు ఫణికుమార్, అరుణ్ గౌడ్, సుధాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, భాస్కర్ సప్పిడి, యూత్ కాంగ్రెస్ నాయకులు జహింగిర్, కూకట్ పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. సలీం, మైనారిటీ సీనియర్ నాయకులు ముగ్ధుమ్, మైఖేల్, బాలయ్య, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు మారుతీ, సీనియర్ మహిళా నాయకురాళ్లు రేష్మా, స్వరూప గౌడ్, బండి సుధ, శ్రీకాంత్, సుల్తాన్, అక్బర్, శ్రవణ్, జిబిన్, అంజి, శ్రీకాంత్, శివ గౌడ్, ఇంద్రనాథ్, పాఠశాల అధ్యాపకులు సృజన, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టోకెన్లు ఇచ్చి మరీ విద్యార్థులకు నిధులు విడుదల చేయని రాష్ట్ర ప్రభుత్వం


- బీసీ నేత జాజుల లింగంగౌడ్




**హైదరాబాద్ వెలుతురు జూన్ 19:**
గత నాలుగు సంవత్సరాల నుంచి నేటి వరకు విద్యార్థులకు రావలసిన రూ.8 వేల కోట్ల బకాయిలు పేరుకు పోయాయని ఫీజు రీయంబర్స్మెంట్ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాసంస్థలం పూర్తి అయిన విద్యార్థులు ఐ తరగతులకు వెళ్లేందుకు ఒరిజినల్ ధ్రువపత్రాల కోసం కళాశాలలకు వెళితే కళాశాల యాజమాన్యాలు నిరాకరిస్తున్నాయని పూర్తి ఫీజులు కట్టి ఒరిజినల్ ధ్రువపత్రాలు తీసుకుపోవాలని అంటున్నాయన్నారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులను చదువులకు దూరం చేయడం భావ్యం కాదన్నారు. టోకెన్లు ఇచ్చి మరీ నిధులు విడుదల చేయకపోవడంలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆంతర్య మేమిటని లింగం గౌడ్ ప్రశ్నించారు. ఫీజులన్నింటినీ విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కడారి వెంకటేశం పానుగంటి విజయ్ మల్లికార్జున యాదవ్ బండి గారి భరత్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



**చేవెళ్ల వెలుతురు జూన్ 19**
తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ చేవెళ్ల పురపాలక సంఘం ఏర్పడి ఆరు నెలలు అవుతున్న కార్మికులకు కనీసం గుర్తింపు కార్డు కూడా ఇవ్వలేదు అని అన్నారు అలాగే జీవో నెంబర్ 60 ప్రకారం మున్సిపల్ కార్మికులకు 16,600 వేతనం ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం, ప్రమాద బీమా కల్పించాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు కార్మికులు విధుల సమయంలో అనేక ప్రమాదాలకు గురవుతున్నారని అనేకమంది కార్మికులకు ఉదయం పూట కుక్కకాటులకు గురయ్యారని కొంతమంది కార్మికులు గాజులు ఇనుప చువ్వలు తగిలి ప్రమాదం జరిగితే మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రమాదానికి గురైన కార్మికులకు వైద్య ఖర్చులు మున్సిపల్ అధికారులు భరించాలని జీవో నెంబర్ 60 లో ఉందని మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయని పక్షంలో నిరవధిక సమ్మెకు దిగుతామని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షులు ముంజగల ప్రభుదాస్ చేవెళ్ల పట్టణ కార్యదర్శి సిహెచ్ నరేష్ మున్సిపల్ యూనియన్ నాయకులు దస్తగిరి జనార్ధన్ నరసింహ భాస్కర్ మహమ్మద్ రఫీ మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ ఏసిపి సుమన మృతి చాలా బాధాకరం

- సహ ఉద్యోగస్తులు, విశ్రాంత ఉద్యోగులు

**వెలుతురు, హైదరాబాద్ జూన్ 19 :**



జిహెచ్ఎంసి సర్కిల్ -13 కార్వాన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసిపి) మంత్రి సుమన మృతి చాలా బాధాకర మని రాష్ట్ర టౌన్ ప్లానింగ్ ఉద్యోగస్తులు అన్నారు. సుమన మరణ వార్త తెలుసుకొని పలువురు ఉద్యో గస్తులు గురువారం ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. సు మన అందరితో కలివిడిగా స్నేహం పూర్వకంగా మెలిగే వారు అని అన్నారు. లాంటి ఉద్యోగస్తురాలు ఇక లేరనే విషయం తీరని లోటు అని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు జగ న్మోహన్, హరి, గంగాధర్, సాంబయ్య, ప్రదీప్, సిసిపి శ్రీనివాస్, టిఫి ఎ సంధ్య, అంబికా, విశ్రాంత ఏసిపి రవిమన్య, జిహెచ్ఎంసి ఉద్యోగస్తులు, సిబ్బంది ప్రగాడ సానుభూతిని ప్రకటించారు.

## గాడియం స్కూల్‌కు బాంబు బెదిరింపు

● **ఇమెయిల్‌పై పోలీసుల విచారణ**

**హైదరాబాద్,జూన్19( వెలుతురు):**
హైదరాబాద్ సమీపంలోని గాడియం ఇంటర్నేషనల్ స్కూలుకు గురువారం బాంబు బెదిరింపులు వచ్చాయి. మధ్యాహ్నం సమయంలో స్కూల్ ఆవరణలో బాంబు పెట్టినట్టు స్కూల్ యాజమాన్యానికి ఈ-మెయిల్ వచ్చినట్లు తెలుస్తుంది. అప్రమత్తమైన యాజమాన్యం స్థానిక పోలీసులకు సమాచారం అందించగా.. హుటాహుటిన రంగంలోకి దిగిన పోలీసులు, బాంబు స్క్వాడ్ స్కూల్‌కు చేరుకుని క్షణ్ణంగా తనిఖీలు చేపట్టారు. స్కూల్‌లోని విద్యార్థులు, సిబ్బందిని మొత్తం ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. దాదాపు 3 గంటల పాటు తనిఖీలు చేసిన తర్వాత ఎలాంటి పేలుడు పదార్థాలు లభ్యం కాలేదని పోలీసులు వెల్లడించారు. అయితే, ఈ బెదిరింపు మెయిల్ కేవలం ఆకతాయిలు చేసిన పనిగా పోలీసులు తేల్చారు. ఈ-మెయిల్ పంపిన వ్యక్తులను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ విభాగం విచారణ కొనసాగిస్తుంది. ఈ ఘటన స్కూల్ యాజమాన్యాన్ని, స్టూడెంట్స్ తల్లిదండ్రులను తీవ్ర భయాందోళనకు గురి చేసింది. అయితే, బాంబు బెదిరింపు మెయిల్ వచ్చిన సమయంలో స్కూల్ లో 4 వేల మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. ఇక, పోలీసులు సకాలంలో స్పందించడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం పేర్కొనింది.

## చైల్డ్ పోర్న్ వీడియోలు డౌన్‌లోడ్

● **ఐపి అడ్రస్‌ల ఆధారంగా నిందితుల అరెస్ట్**

**హైదరాబాద్,జూన్19( వెలుతురు):**
చైల్డ్ పోర్న్ వీడియోలు డౌన్‌లోడ్ చేసి సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తోన్న పలువురిని సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అరెస్ట్ చేశారు. ఐపీ అడ్రస్‌ల ఆధారంగా వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులు తెలంగాణలోని వివిధ జిల్లాలకు చెందిన వారిగా గుర్తించారు. ఈ కేసు వివరాలను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ శిఖా గోయల్ మీడియాకు వెల్లడించారు. 'సీపీయూతో కలిసి సైబర్ సెక్యూరిటీ ఆపరేషన్ నిర్వహించాం. చిన్న పిల్లల వీడియోలను అప్‌లోడ్ చేస్తున్నారు. కరీంనగర్, జగిత్యాల, వరంగల్, హైదరాబాద్‌లో 15 మంది నిందితులను అరెస్ట్ చేశాం. నిందితులకు 34 కేసుల్లో పాత్ర ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. సోషల్‌మీడియాపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పూర్తి నిఘా ఉంటుంది. నిందితులు సెక్సువల్ కంటెంట్‌ను అప్‌లోడ్ చేస్తున్నారని గుర్తించాం. వీరంతా 19 నుంచి 50 ఏళ్ల వయసు ఉన్న వారే. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు కూడా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. బాధితులంతా 6 నుంచి 14 ఏళ్ల వయసు వారే. చిన్న పిల్లలకు సంబంధించి అసభ్యకరమైన వీడియోలు, ఫొటోలు పోస్టు చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం' అని డీజీ శిఖా గోయల్ హెచ్చరించారు.

## డయేరియా నివారణ కోసం చొరవతో ముందడుగు

**-నారాపల్లిలో ప్రారంభమైన 'స్టాప్ డయేరియా' కార్యక్రమం.**

**నారాపల్లి వెలుతురు జూన్ 19:**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా 'స్టాప్ డయేరియా' క్యాంపెయిన్‌కి శుభారంభం జరిగింది. ఈ కార్యక్రమం ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ గారి ఆదేశాలు మరియు జిల్లా కలెక్టర్ గారి మార్గనిర్దేశం మేరకు ప్రారంభించబడింది. ఈ



నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సి. ఉమా గౌరి గారు నారాపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, అక్కడ జరిగిన అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రతి పౌరుడి ఆరోగ్యం కోసం ప్రభుత్వ యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోంది ఈ క్యాంపెయిన్‌లో భాగంగా డయేరియా నివారణ కోసం వివిధ చర్యలు చేపట్టబడ్డాయి. జిల్లాలో అంతర్ శాఖల సమన్వయంతో టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించబడింది. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ORS మరియు జింక్ మాత్రల సరఫరా అంచనా వేసి అవసరమైన చోట్ల పంపిణీ చేపట్టారు. చిన్న పిల్లలకు విద్యార్థుల ద్వారా చేతులు కడుగుట, శుభ్రతపైన పాఠాలు చెప్పే పీర్ టు పీర్ లెర్నింగ్ సెషన్లు నిర్వహించడం ద్వారా ఆరోగ్య శీలాలను పెంపొందించడంపై దృష్టి పెట్టారు. అని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు మరియు హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లకు విద్యార్థులను తీసుకెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించడం అలాగే, ఆరోగ్యకరమైన ఆహారపు



అలవాట్లపై ప్రత్యేక వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించారు. అన్ని శాఖల సమన్వయం, కమ్యూనిటీ, విద్యా సంస్థల భాగస్వామ్యంతో మాత్రమే డయేరియా వంటి వ్యాధులపై పూర్తి నియంత్రణ సాధించగలము అని డా. ఉమా గౌరి గారు చెప్పారు. ఈ కార్యక్రమంలో కీసర డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. సత్యవతి, జిల్లా టీకాల అధికారి మరియు క్యాంపెయిన్ నోడల్ అధికారి డా. కౌశిక్, నారపల్లి పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డా. శోభనా, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి "షేర్ ది విజన్ ట్రస్ట్" సహకారం







**పోచారం (ఘట్కేసర్ మండలం) వెలుతురు జూన్ 19:**
నిరుపేద, అనాథ పిల్లల విద్యాభివృద్ధికి, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు షేర్ ది విషన్ ట్రస్ట్ చేస్తున్న సేవ అభినందనీయమని అమెరికా దేశానికి చెందిన లీన్నే ఓగు అన్నారు. ఆమె మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలంలోని పోచారంలో స్థాపించిన "అగపే అనాథ శరణాలయం" లో ఆశ్రయం పొందుతున్న 220 మంది విద్యార్థుల పోషణకు , విద్యాభ్యాసానికి షేర్ ది విజన్ ట్రస్ట్ ద్వారా రూ. ఐదు లక్షల విలువైన నిత్యవసర సరుకులు, పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు ఆట వస్తువులు, ఫ్యాన్లు, దుస్తులు తదితర వస్తువులను సమకూర్చారు. వాటిని షేర్ ద విజన్ సంస్థ అధ్యక్షుడు పొదిలి నారాయణ, కోశాధికారి పాల్ సద్గుణ గురువారం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ, ఆరుగురు అనాథ బాలలను చేరదీసి 2003లో ఈ శరణాలయాన్ని ప్రారంభించి, ప్రస్తుతం 220 మంది పిల్లలు ఆశ్రయం కల్పించడం గొప్ప విషయం అన్నారు. అనాథ, నిరుపేద పిల్లలను ప్రోత్సహించి "అగాపే" సంస్థను ప్రారంభించి దానిని నడిపిస్తున్న లిన్నే ఓగు ను సన్మానించారు. అనాథ పిల్లలకు అన్నీ తానై వసతి సౌకర్యాలను సమకూరుస్తూ వారి ఉన్నతి కోసం కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలిపి సన్మానించారు. షేర్ ద విజన్ ట్రస్టు ద్వారా తాము అనాథలా పేదల సంక్షేమానికి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అగాపే ప్రతినిధి మోసెస్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటను నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలి.

- కామ్రేడ్ రెబ్బాస్ రాములు తెలంగాణ ఉద్యమకారులు

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 19**



1952 సంవత్సరంలో ఏర్పడిన రామన్నపేట,2009 వరకు ఆరుట్ల రామచంద్రారెడ్డి నుండి మొదలు పెడితే కాశీరాం, కొమ్ము పాపయ్య, గుర్రం యాదగిరి రెడ్డి, ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి మొదలగు మహానుభావులు ప్రాతినిధ్యం,వహించారు.రామన్నపేటలో నియోజకవర్గ పరిధిలో ఉన్న ఆరు మండలాల ప్రజల బాగోగుల కోసం ఒక గవర్నమెంట్ హాస్పిటల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేట్ ఐఐటి, సబ్ కోర్ట్ మొదలైన అనేక ప్రభుత్వ సంస్థలు ప్రజల సౌకర్యార్థం రామన్నపేటలో నిర్మించారు.ఇదే నియోజకవర్గాన్ని 2008 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఆయంలో జనాభా శాతం తగ్గిందని రామన్నపేటను డిలిమిటేషన్ కమిటీ రద్దు చేసింది.ఇప్పుడు ఇదే నియోజకవర్గాన్ని చౌటుప్పల్,నారాయణపూర్, రామన్నపేట, వలిగొండ, మోత్కూర్ కలిపి నియోజకవర్గ పునర్విభజన శాతం పెరిగిన ప్రకారం ఉమ్మడి నల్లగొండ జిల్లాకు మూడు నియోజకవర్గాలుగా ఇస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.అందుకు అనుగుణంగా,రామన్నపేటను పాత నియోజకవర్గంగా ప్రకటించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్ చేస్తున్నది.



బిజెపి రాష్ట్ర కార్యాలయంలో MLC. సి. అంజి రెడ్డి గారిని కలిసి మునుగోడు నియోజకవర్గ సమస్య లపై మరియు ఇందిరమ్మ ఇళ్లు అవకతవకలపై వివరిస్తున్న బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్

**మునుగోడు వెలుతురు జూన్ 20:**

## అచ్చంపేట నియోజకవర్గంలోనే అభివృద్ధికి ఆమడ దూరం అమ్రాబాద్

- **వినూత్న నిరసన వ్యక్తం చేసిన బిజెపి నాయకులు**

**వెలుతురు న్యూస్, అమ్రాబాద్ జూన్ 19:**





దశాబ్దాల కాలం నుండి అభివృద్ధికి నోచుకోని అమ్రాబాద్ మండల కేంద్రంలో ఉన్న సమస్యలను పాలకులకు తెలిపేలా బిజెపి హోమం నిర్వహించి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు పాల్గొని మాట్లాడుతూ దశాబ్దాలుగా అమ్రాబాద్ మండలానికి పట్టిన గ్రహణం తొలగాలని ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని అన్నారు. సమస్యలను తెలిపేలా హోమం నిర్వహించే క్రమంలో బిజెపి నాయకులను కార్యకర్తలను బలవంతంగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమ అరెస్టులతో నిర్బంధాలతో పాలకులు ఎన్నాళ్లు పాలిస్తారని ఆయన మండిపడ్డారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని భారతీయ జనతా పార్టీ కోరుకుంటుందని ఈ ప్రాంత ప్రజల కోసం ఉద్యమం చేయడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని ఈ ప్రాంత అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఇప్పటికైనా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని బిజెపి తరఫున ఈ ప్రాంత ప్రజల తరఫున విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గోలి రాజు,మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పగిడి పాల అనిల్ బిజెపి జిల్లా నాయకులు నోముల శంకర్ గౌడ్ నోముల పరమేష్ గౌడ్ మాధగోని సతీష్ కుమార్ గౌడ్ ఎర్ర గిన్నెల వెంకటేష్ చారి జంపుల క్రాంతి నోముల రమేష్ గౌడ్ రాసమెల్ల సాయి శంకర్ సందీప్ యాదవ్ ఉప్పల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్లో పుస్తకాల మాఫియా

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 19**



ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేయడం, విద్యార్థులకు కావాల్సిన, వస్తువుల మీద ఇష్టానుసారంగా డబ్బులు తీసుకోవడం, పిల్లలు చదువుకోవడానికి ఉపయోగించే బుక్స్ వాళ్ల స్కూల్లోనే తీసుకోవాలనే ఒక నిబంధన పెట్టి ఫస్ట్ క్లాస్ పిల్లల పుస్తకాలకు దాదాపుగా 3 వేల రూపాయలు తీసుకోవడం అంటే ఎంత మాఫియా జరుగుతుందో, మీరు గమనించగలరు. ఫస్ట్ క్లాస్ నుంచి టెన్త్ క్లాస్ వరకు ఇలా ఎన్ని డబ్బులు వసూలు చేస్తున్నారో. పిల్లల తల్లిదండ్రులకు నేను ఒకటి చెబుతున్నా. మీ పిల్లలను చదివించే విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వాహకులు,ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నారు.కాబట్టి మీరు నేరుగా వెళ్లి ఎంఈఓ కి సమస్య తెలియజేయండి. అతను స్పందించకపోతే డీఈఓ, కలెక్టర్ దగ్గరికి కూడా మీ సమస్యను తీసుకపోవచ్చు. దయచేసి మీరు ప్రైవేట్ యజమాన్యం ఆడిచ్చినట్టు ఆడకండి. ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లోనూ మంచి విద్య అందుతోంది. పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చదివించడానికి ప్రయత్నించండి. రామన్నపేట ప్రైవేట్ విద్యాసంస్థల యజమాన్యానికి ఒక హెచ్చరిక.మీరు ఇష్టం వచ్చినట్టు ఫీజులు వసూలు చేస్తున్నారనే విషయం ఈరోజు నా దగ్గరికి వచ్చింది.

ఒకవేళ మళ్లీ ఏ పేరెంట్ గాని నా దృష్టికి ఈ విషయం తీసుకొస్తే మాత్రం ఎంతవరకైనా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నా. ప్రతి స్కూలును సందర్శిస్తాను.విద్యార్థులకు ఏ స్కూల్లోనైనా చిన్న ఇబ్బంది కలిగిన ఊరుకునేది. లేదు.పిల్లల పుస్తకాల విషయంలో మాత్రం మీ ధోరణి చాలా దారుణంగా ఉంది. ఇలా ఉంటే మాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదు. ఖబర్దార్. నకిరేకంటి గణేష్ టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహణ కార్యదర్శి.

# బీసీ వాదానికి మద్దతివ్వకుంటే పుట్టగతులుండవ్

- **బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి**
- **బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**

**వనపర్తి వెలుతురు జూన్ 19:**




దేశంలో నడుస్తున్న బీసీ వాదానికి రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వకుంటే భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలో బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో విద్య, ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు రాచాల యుగంధర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై దీక్షను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో బీసీ నినాదం వచ్చినప్పుడల్లా అగ్రవర్ణ నాయకులు కుట్రలు పన్ని అణచివేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు బీసీ ఉద్యమాన్ని అడ్డుకోవాలని ప్రయత్నిస్తే అధికారం లేకుండా చేసే రోజులు వచ్చాయన్నారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇవ్వడంతోనే బీసీలు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కట్టబెట్టారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపామని ఊరుకుంటే సరిపోదని, బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందేవరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని ఒకపక్క మంత్రులు చెప్తుండగా మరోపక్క రిజర్వేషన్లు లేకుండా ఎన్నికలు వస్తే మళ్లీ అధికారం అగ్ర కులాలదేనని బీసీలు భయాందోళన చెందుతున్నారన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం 42% రిజర్వేషన్లు అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఓసీ హిందువులకు పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కల్పించినట్లుగానే బీసీ హిందువులకు రిజర్వేషన్ ఎందుకు కల్పిస్తలేరని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సమగ్ర కులగణనకు ముందుకు వచ్చినట్లుగానే రిజర్వేషన్ బిల్లును ఆమోదించడానికి చర్యలు తీసుకోవాలని లేకుంటే ఉద్యమాలు చేయడానికి వెనుకాడేది లేదని స్పష్టం చేశారు. వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న బీసీ నాయకులారా మనకు వేదిక సిద్ధంగా ఉంది, మీరంతా కలిసి రావాలని కోరారు ఈకార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్, బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, కొత్తకోట మండల అద్యక్షులు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, నాయకులు శ్యాంసుందర్ గౌడ్, బుచ్చన్న సాగర్, ఎస్పీ అనిల్ కుమార్, ప్రసాద్, వెంకటన్న గౌడ్, బాలకొండయ్య, సంధ్య శ్రీను, తిరుపతయ్య గౌడ్, రాములు, మేస్త్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరు ఆయుష్మాన్ భారత్ కార్డులను తీసుకోవాలి....

- బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి.



**తిమ్మాపూర్ వెలుతురు జూన్ 19:**

భారత ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులను తీసుకోవాలని అర్హులైన వారందరూ తీసుకోవాలని తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు.తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో రామక్రిష్ణకాలనీ లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డుల నమోదు ప్రక్రియ కొనసాగుతుంది.ఈ సందర్భంగా గురువారం గ్రామస్తులు కొందరు కార్డులను పొందారు. మండలంలోని ప్రతీ గ్రామంలో వైద్య,ఆరోగ్య సిబ్బంది ఫోన్ ల ద్వారా అర్హులైన వారి వివరాలను నమోదు చేస్తున్నారని కావున వ్యక్తిగతంగా వెళ్లి, ఆధార్ కార్డు లను తీసుకెళ్లి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డు లను తీసుకోవాలని జగదీశ్వరాచారి కోరారు.కార్డుల ద్వారా వ్యక్తుల యొక్క ఆరోగ్య వివరాలను డిజిటలైజ్ చేయడం వల్ల దీర్ఘకాలిక అనారోగ్య విషయాల్లో మెరుగైన చికిత్స కు తోడ్పాటుతో పాటుగా, పలు రకాల ప్రయోజనాలుంటాయాని హెల్త్ అసిస్టెంట్ ఏ సంపత్ తెలిపారు. ఏఎన్ఎం రాణి, ఆశా కార్యకర్తలు, అలువాల స్వరూప, మమత, గ్రామస్తులు సిరికొండ వెంకట్ రావు, అనగోన శ్రీనివాస్, తుర్పాటి అజయ్, రేగూరి సుగుణాకర్, ఇనుకొండ నరేష్, పండుగ శ్రీనివాస్, వీరేశం తదితరులు కార్డులను పొందినవారిలో ఉన్నారు.

## ఆదిలాబాద్ వాసుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నేత మున్సిపల్ మాజీ చైర్మెన్ స్వర్గీయ లాలా రాధేశ్యాం

- ఆయన అందించిన సేవలు మరువలేనివని
- బీజేపీ నేత ఆదినాథ్

**ఆదిలాబాద్ వెలుతురు జూన్ 19:**

ఆదిలాబాద్ వాసుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నేత మున్సిపల్ మాజీ చైర్మెన్ స్వర్గీయ లాలా రాధేశ్యాం గారు అని, ఆయన అందించిన సేవలు మరువలేనివని బీజేపీ నేతల ఆదినాథ్ అన్నారు, జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లాలా ర్యాధేశ్యాం 21వ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. లాలా రాధేశ్యాం అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఆదిలాబాద్ బల్దియా చైర్మెన్‌గా పట్టణ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా నాయకులు ఆదినాథ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో రాదేశ్యామ్ సోదరుడు లాలా మున్న, కుమారుడు లాలా అర్జున్, బీజేపీ జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్, వేద వ్యాస్, మయూర్ చంద్ర, పాయల్ శరత్, ఆకుల ప్రవీణ్ జోగు రవి. గంధ విజయ్ .గంద కృష్ణ. సురేష్ . రాజు గణేష్.తదితరులు పాల్గొన్నారు.




## వాగు పరివాహక ప్రాంతాలను కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు

- మండల రెవెన్యూ అధికారి నేలపట్ల నరేష్.



**మునుగోడు, జూన్ 19 (వెలుతురు):**

మండల కేంద్రంలోని లక్ష్మీదేవి గూడెం పెద్దవాగు పరివాహక ప్రాంతాన్ని కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసి పొలాలుగా చేస్తున్నారని రైతులు మండల రెవెన్యూ అధికారి నేలపట్ల నరేష్ కు ఫిర్యాదు చేశారు. తక్షణమే స్పందించిన అధికారి కబ్జాకు గురైన ప్రాంతాన్ని పరిశీలించారు. వాగును ఆక్రమణకు గురిచేసి పొలాలుగా మార్చిన వారిని రెండు మూడు రోజులలో కబ్జా చేసిన ప్రాంతాలను ధ్వంసం చేసి కట్టలను తొలగించి చదును చేయాలని హెచ్చరించారు. లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో వాగు పరివాహక ప్రాంత రైతులు,రెవెన్యూ ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మునుగోడు,జూన్ 19 (వెలుతురు):**

మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన అయితగోని మమత ఇటీవల అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధికి మండల నాయకులు మందుల బీరప్ప ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మమతకు 60 వేలు మంజూరు కాగా ఆ చెక్ ను గురువారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్,మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,మండల నాయకులు మందుల బీరప్ప,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట మండల కేంద్రంలో ఘనంగా భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 19**

భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, ఎన్ ఎస్ యు ఐ యువజన కాంగ్రెస్ ల చైర్మన్, భావిభారత కాబోయే ప్రధాని, రాహుల్ గాంధీ 55 జన్మదిన వేడుకలు లను రామన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో,కేక్ కట్ చేసి పాటశాల విద్యార్థులకు నోట్ బాక్స్,పెన్నులు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు మొహమ్మద్ . జమీరుద్దీన్, మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్, గోదాసు పృథ్వి రాజ్, మాజీ ఎంపీటీసీ,ఎండి, రెహన్,వనం చంద్రశేఖర్, సాల్వేరు లింగం, మరియు మండల కాంగ్రెస్ నాయకులు ఎండి. నాసర్, ఎండి. అక్రమ్, అప్పం.లక్ష్మినర్స్, మీర్జా.బషీర్ బేగ్,కొత్తపల్లి అబ్రహం కుమార్, బొడ్డు సాలయ్య,కోట సుధాకర్,అంద.లక్ష్మణ్, ఎండి.మనుసుర్ అలీ,బొడ్డు శంకరయ్య, కేషవదాసు వెంకటేశం,గొలుసులు ప్రసాద్,గుండాల రమేష్,ఎర్ర నర్సింహా,ఎండి జానీ, రిజ్వాన్,కె రవిందర్, ఇనాయత్ ,ఎండి ముబషీర్, తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన రాజకీయాలు చేద్దాం

- **రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మనసా వాచా కర్మణా అందరం ఒక్కటై ముందుకెళ్దాం**
- **మునుగోడు క్యాంపు కార్యాలయంలో నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**మునుగోడు వెలుతురు జూన్ 19:**

రాజకీయ వ్యభిచారం చేయొద్దు విలువలతో కూడిన రాజకీయం చేయాలని నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మనసా వాచా కర్మణా అందరం ఏకమై మునుగోడు నియోజకవర్గంలో అన్ని స్థానాలు క్లీన్ స్వీప్ చేయాలని మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో నాంపల్లి మండల ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం లో నాయకులు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు... మన కళ్ళ ముందు రెండే రెండు లక్ష్యాలు కనిపిస్తున్నాయని ఒకటి రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో సత్తా చాటడం, మరొకటి నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారం కోసం అందరం ఏకతాటిపై కొచ్చి అభివృద్ధి చేసుకోవడమన్నారు... దేశం మొత్తం మునుగోడు వైపు చూసే విధంగా మునుగోడు నియోజకవర్గాన్ని రోల్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోవాలన్నారు... ప్రతి గ్రామంలో నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు... ఈ సమావేశంలో నాంపల్లి మండలంలో ని ముఖ్య నాయకులతోపాటు అన్ని గ్రామాల నుండి వందలాది కార్యకర్తలు హాజరయ్యారు...



## సహాయ ఉపకరణాల దరఖాస్తు గడువు పొడిగింపు

- జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 19**



అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు కొరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువును ఈ నెల 18వ తేదీ నుండి 27వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా మహిళ–శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ, తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాకు 45 రెట్రోఫిట్మెంట్ స్కూటీలు, 14 బ్యాటరీ వీల్ చైర్స్, 18 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు, 1 బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 హైబ్రిడ్ వీల్ చైర్లు, 14 ల్యాప్ టాప్స్ (డిగ్రీ విద్యార్థులకు), 7 ల్యాప్టాప్స్ (ఉన్నత సాంకేతిక విద్య), 22 టాబ్స్, 2 5జి స్మార్ట్ ఫోన్, 11 చేతి కర్రలు, 3 వీల్ చైర్లు, 1 చెవిటి మిషన్, 6 ట్రై సైకిల్లు, 6 వీల్ చైర్స్, 23 క్రచెస్, 2 చెవిటి మిషన్లు, 23 వాకింగ్ స్టిక్స్, 11 స్మార్ట్ కేన్స్, 11 ఎం. సి. ఆర్. చెప్పల్ మంజూరయ్యాయని తెలిపారు. అర్హత కలిగిన వికలాంగులు ఆన్లైన్లో https://tgobmms.cgg gov.in లో ఈ నెల 27వ తేదీలోగా పూర్తి వివరాలతో జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నం. 155326 లో సంప్రదించాలని, అర్హత గల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నేటి నుండి రైతు భరోసా కొరకు దరఖాస్తుల స్వీకరణ

- జిల్లా వ్యవసాయ అధికారి కల్పన

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 19**



రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రైతుభరోసా పథకం కొరకు అర్హులైన రైతుల నుండి ఈ నెల 20వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా వానాకాలం–2025 కొరకు జూన్ 5, 2025 నాటికి నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు ఈ వానాకాలం రైతు భరోసాలో నమోదు చేసుకునేందుకు అర్హులు అని, గత సంవత్సరం దరఖాస్తు చేసుకోని రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇందు కొరకు దరఖాస్తు ఫారం, పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకం నకలు ప్రతులతో ఆయా గ్రామాలకు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులను రైతు వేదికలో సంప్రదించి ఈ నెల 20వ తేదీలోగా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని 18 మండలాలలోని 419 గ్రామాలలో 1 లక్షా 71 వేల 307 మంది రైతులకు 205 కోట్ల రూపాయల రైతు భరోసా అందించవలసి ఉండగా 1 లక్షా 44 వేల 425 మంది రైతులకు సంబంధించిన 165 కోట్ల 69 లక్షల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు పంపించడం జరిగిందని, 1 లక్షా 27 వేల 469 మంది రైతుల ఖాతాలలో 114 కోట్ల 75 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. అర్హత గల రైతులు ఈ నెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రైతుభరోసా పథకం ఫలాలు పొందాలని తెలిపారు.

## పటాన్‌చెరు రైతులకు రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయండి

- మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేసిన కాట శ్రీనివాస్ గౌడ్
- ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు అండగా ఉంటాం..



**పటాన్‌చెరు వెలుతురు జూన్ 19:**

వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నిధులు పటాన్‌చెరు నియోజకవర్గంలోని రైతులకు జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. తక్షణమే నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ కలిసి వినతి పత్రం అందచేశారు మూడు రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ రైతు భరోసా నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ప్రకటించిన నేపథ్యంలో.. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని 27,120 మంది రైతులకు నిధులు జమ కాలేదన్న విషయం తెలియడంతో.. గురువారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు.. రైతు భరోసా నిధులు జమ కాకపోవడంతో వ్యవసాయ పనులు ప్రారంభించడం కష్టతరంగా మారిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలు ఉండగా.. కేవలం గుమ్మడిదల మండల రైతులకు మాత్రమే నిధులు జమ అయ్యాయని తెలిపారు. మిగిలిన రామచంద్రపురం, అమీన్పూర్, పటాన్చెరు, జిన్నారం మండలాల పరిధిలోని 27,120 మంది రైతులు 43,302 ఎకరాల్లో వ్యవసాయం సాగు చేస్తున్నారని.. వీరందరికీ తొలి విడత రైతు భరోసా ద్వారా 12 కోట్ల 99 లక్షల రూపాయలు నిధులు విడుదల కావలసి ఉందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల.. అతి త్వరలో రైతులందరికీ రైతు భరోసా నిధులు అందజేస్తామని హామీ ఇచ్చారని కాట శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.. ఈ అంశంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు తాను అండగా ఉంటానని పటాన్చెరు రైతాంగానికి కాట శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు.



కరీంనగర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు తండ్రి పులి పర్షరాములు గౌడ్ గారు ఇటీవల మరణించడం తో గురువారం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ గారు వారి నివాసానికి వెళ్ళి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. పులి ఆంజనేయులు గౌడ్ గారిని పరామర్శించారు.

**కరీంనగర్ వెలుతురు జూన్ 19:**

# గల్లి గల్లి తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ...

పత్తి గింజలు పెట్టబోతే ఎంత కూలి వస్తుందంటూ మహిళలతో ఆత్మీయ పలకరింపు

సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గృహాలపై ఉన్న విద్యుత్ తీగలు, రక్షణ లేని ట్రాన్స్ఫార్మర్లు, వివిధ గ్రామాలకు వెళ్లే లింకు రోడ్లు పరిశీలన

పాఠశాలలో మౌలిక వసతులు బాగున్నాయా అంటూ విద్యార్థులతో మమేకం

ప్రతి ఉపాధ్యాయుడు చదువు చెప్పడమే కాదు సామాజిక బాధ్యతతో పేద విద్యార్థులకు ఎంతో కొంత చేయాలి

అన్ని ప్రభుత్వమే చేయాలంటే అవ్వదు, సామాజిక బాధ్యతగా సహాయం చేసే ప్రతి ఒక్కరు గ్రామాభివృద్ధికి పాటుపడాలి

పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందిస్తాం

పలివెల పర్యటనలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి









**మునుగోడు వెలుతురు జూన్ 19:**

అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లులు ఇప్పించే బాధ్యత నాదని, మొదటి విడతగా కొందరికి వచ్చాయి రెండో విడత లో ఇంకొందరికి ఇస్తామని పార్టీలకతీతంగా నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించే బాధ్యత నాదన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఈరోజు ఉదయం మునుగోడు మండలం పలివెల గ్రామంలో కలియ తిరుగుతూ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు గౌరవ ఎమ్మెల్యే... గ్రామంలో సిసి రోడ్లతో పాటు డ్రైనేజీలు చేపట్టాల్సిన ప్రాంతాలను, ఇళ్లపై నుండి వెళు న్న విద్యుత్ తీగలను పరిశీలించారు.. పలివెల నుండి ఊకొండి వెళ్లే రహదారిని, పలివెల నుండి చీకటిమామిడి వెళ్లే రహదారిని పరిశీలించారు... వాడ వాడ తిరుగుతూ మహిళలను ఆత్మీయంగా పలకరించారు... గ్రామంలో వున్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు... ప్రాథమిక పాఠశాలలో చదువుల నాణ్యత పెంచాలని ప్రభుత్వ ఉపాధ్యాయులకు సూచించారు... ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ఫర్నిచర్ లైట్లు ఫ్యాన్లు లేవని గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఫర్నిచర్ ఇప్పించే బాధ్యత నాదని, సామాజిక బాధ్యతతో లైట్లు ఫ్యాన్లు మీరే ఇప్పించాలని హితవు పలికారు... ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ పదవ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకుంటున్న విద్యార్థులకు తన తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ప్రోత్సహించి మెమెంటోలు అందజేస్థామని తద్వారా ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలని అన్నారు... ప్రభుత్వమే అన్ని చేయాలనుకుంటే అవ్వదని ఈ గ్రామం నుండి బయటికి వెళ్లి అభివృద్ధి చెందిన వ్యక్తులు తమ సామాజిక బాధ్యతగా గ్రామాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు... పలివెల గ్రామంలో డ్రైనేజీ సిస్టంను శాస్త్రీయంగా నిర్మించాల్సిన అవసరం ఉందని దానికోసం ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు... గృహాల పైన ఉన్న విద్యుత్ తీగలను వెంటనే తొలగించి, గృహాల మధ్యలో రక్షణ కవచం లేకుండా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను షిఫ్ట్ చేయాలని విద్యుత్ అధికారులను కోరారు... గ్రామంలో కొత్తగా ఎంతమంది అర్హులకు పింఛన్లు రావాలి, ఎంతమంది ప్రస్తుతం పింఛన్ తీసుకుంటున్నారు, వీరిలో వృద్ధాప్య పింఛన్లు ఎన్ని, వితంతు పింఛన్లు, గీత కార్మిక పింఛన్లు, చేనేత కార్మిక పింఛన్లు, ఎన్ని ఉన్నాయి ఇంకా ఎన్ని అవసరం ఉన్నాయి అనే విషయాలకు సంబంధించి జాబితాను సిద్ధం చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు... గ్రామాలలో బెల్ట్ షాపులను నిర్మూలించిన తర్వాత పరిస్థితులు ఏరకంగా ఉన్నాయని గ్రామ మహిళలను అడిగి తెలుసుకున్నారు... గ్రామాలలో వాతావరణం కొంత మెరుగైందని ఇంకొందరు దొంగచాటుగా అక్కడక్కడ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా... వాటిని పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత గ్రామ మహిళలపైనే ఉందన్నారు... మీ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే బాధ్యత నాది... మీ గ్రామంలో బెల్ట్ షాపులు నిర్మూలించే బాధ్యత మీదన్నారు... ఈ పర్యటనలో పలివెల కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు, మునుగోడు మండల ముఖ్య నాయకులు, గ్రామ కార్యదర్శి ఎంపీడీవో ఎంపీవో విద్యుత్ ఏ ఈ లు పాల్గొన్నారు...

# మహిళలకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయండి

- జిల్లాలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడండి
- సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టండి
- జిల్లా లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల కొరత లేకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి





**హైదరాబాద్ వెలుతురు జూన్ 19:**

మహిళలకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి వైద్య అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపై జిల్లా వైద్యాధికారుల తో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని వైద్యాధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మహిళలకు ప్రత్యేక మహిళా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్య అధికారులకు సూచించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలుపుతూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రైవేటుకు ధీటుగా వైద్యం అందాలని అవుట్ పేషంట్ సంఖ్య పెంచాలని సూచించారు. ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలు కళాశాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే ఆసుపత్రులతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, నీటి కొరత లేకుండా చూడాలని సూచించారు. ఇమ్యునైజేషన్ కార్యక్రమం ద్వారా టీకాలు అందించాలని, రక్తహీనతతో ఉన్న గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో, కళాశాలలో ఒత్తిడితో ఉన్న విద్యార్థులను గుర్తించి సైకాలజీ వైద్యులచే అవగాహన కల్పించాలని వైద్యులకు సూచించారు. జిల్లాలో ఉన్న బస్తీ దావఖానాలలో మెరుగైన వైద్య చికిత్సలు అందాలని ఓపి శాతం కూడా పెరగాలని సూచించారు. మత్తు పదార్థాలు స్వీకరించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తూ డి –ఎడిక్షన్ కేంద్రాల ద్వారా చికిత్సలు అందించాలని సూచించారు. తదుపరి ఎంసిహెచ్ కిట్లు, ఇమ్యూనైజేషన్, ఆరోగ్య మహిళా, కుటుంబ నియంత్రణ, బస్తీ దహఖానాల పనితీరు, సీజనుల వ్యాధులు తదితర అంశాలపై డి ఎం అండ్ హెచ్ ఓ తో కలిసి సమీక్షించారు. సమావేశ అనంతరం ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షల పై కరపత్రమును విడుదల చేశారు. ఈ సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకటి, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ చల్లా దేవి, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయమాలిని, డాక్టర్ సరస్వతి, Addl DM&HO ,AIDS ,Leprosy డి ఐ ఓ డాక్టర్ పి శ్రీధర్, ఆరోగ్యశ్రీ డిస్టిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ సాయి నారాయణ గౌడ్ , డా . శ్రీకల,డా ఆశ్రిత రెడ్డి, డా, హర్ష యాదవ్, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, మీడియా ఆఫీసర్ జక్కుల రాములు, అంజయ్య గౌడ్ Dy Demo, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న... రవిమన్య ఏకగళ గీతాలపన...

- సంగీత, నృత్య కార్యక్రమాలతో మానసిక ఉల్లాసం
- ప్రముఖ సంఖ్య శాస్త్ర నిపుణు లు దైవాజ్ఞశర్మ...

**వెలుతురు, హైదరాబాద్ జూన్ 19:**

సంగీత, నృత్య కార్యక్రమాలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుం దని ప్రముఖ సంఖ్య శాస్త్ర నిపుణు లు దైవజ్ఞశర్మ అన్నారు. సుస్వర సుగుణ కళాభారతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో చంద్రమౌనేష్ జయంతి సందర్భంగా త్యాగరాయ గానసభలోని కళా దీక్షి తులు కళా వేదికలో సినీ సంగీత విభావరి జరిగింది. సంస్థ అధ్యక్షులు, గాయ కుడు డా.రవిమన్య నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో జంట నగరం లోని పలువురు గాయనీమణులచే మధురమైన పాత పాటలతో శ్రోత లను అలరించారు. డా.రవిమన్య 65 సంవత్సరాలు నిండిన సంద ర్భంగా 65 పాటలతో గాయనీమ ణులు రామలక్ష్మీ, శశిరేఖ, నిశిజ రమణి, శ్రీ రాణి, రేవతి, శరణాక్షిత లతో కలిసి ఆలపించిన ఏకగల గీ తాలను మధురంగా గానం చేసి ప్రేక్ష కులను మంత్రముగ్ధుల్ని చేశారు. ఈ సందర్భంగా గాయనీమణులకు చీరలను, చిన్నారులకు పుస్తకాలను పంపిణీ చేశా రు. కురుగంటి కళాక్షేత్రం నృత్య గురువు రాధిక శిష్యబృందంచే నిర్వహించిన కూచి పూడి, భరతనాట్యం నృత్య ప్రదర్శ నలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం జరిగిన ఈ కార్యక్రమా నికి దైవజ్ఞశర్మ ముఖ్య అతిథిగా హాజరై రవిమన్యును సత్కరించి ప్రసంగించారు. రవిమన్యు గొప్ప సంగీతాభిమాని అన్నారు. గత దశాబ్దం పాటు ఎన్నో అద్భుత సంగీ త కార్యక్రమాలు నిర్వహించి, ఎం తో మంది నూతన గాయనీ గాయ కులను పరిచయం చేశారని కొని యాడారు. గ్రేటర్ హైదరాబాద్ ము న్సిపల్ కార్పొరే షన్ లో ఉన్నత ఉద్యోగిగా పదవీ విరమణ చేసి.. గాయకునిగా, చిత్రకారుడుగా సమాజంలో తన ప్రతిభను చాటుతున్నారని అభినందించారు. చిన్న వయ స్సు లోనే మరణించిన ఆయన కుమారు డు చంద్ర మౌనిష్ జ్ఞాపకంగా కార్య క్రమాలను జరుపుతూ పాటలతో ఆ బాధను మరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మ ల్లెపూల వెంకటరమణ, వెంకట్రా వు, వేణు మాస్టర్, వినోద్ గౌడ్ తదితరు లు హాజరవగా ప్రముఖ గాయని రామ లక్ష్మి కార్యక్రమాన్ని సమన్వ యం చేశారు. సుదర్శన్ కరావోకే సహకా రాన్ని అందించారు.







## పోలీస్ కస్టడీకి నూనె శ్రీధర్




**హైదరాబాద్,జూన్19( వెలుతురు):**

కరీంనగర్ జిల్లా చొప్పదండి డివిజన్ ఈఈ నూనె శ్రీధర్‌ను 5 రోజుల కస్టడీకి ఏసీబీ కోర్టు అనుమతించింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో శ్రీధర్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేయగా.. ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. చంచల్‌గూడ జైలు నుంచి కస్టడీకి తీసుకొని ఐదురోజుల పాటు శ్రీధర్‌ను.. ఏసీబీ అధికారులు విచారించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నూనె శ్రీధర్ కీలకంగా పనిచేసిన విషయం తెలిసిందే. ఆయన ఇళ్లు, బంధువుల నివాసాల్లో సోదాలు చేసిన ఏసీబీ అధికారులు రూ.150 కోట్లకు పైగానే అక్రమాస్తులున్నట్టు గుర్తించారు.

## 25 వరకు దోస్త ప్రవేశాల పొడిగింపు

**హైదరాబాద్,జూన్19( వెలుతురు):**

25 వరకు దోస్త ప్రవేశాల పొడిగింపు చేపట్టారు. డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్–తెలంగాణ(దోస్త్) ద్వారా డిగ్రీ ప్రవేశాలను మూడు విడతలుగా చేపట్టనున్నారు. దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్లకు గడువును ఈనెల 25 వరకు పొడిగించినట్టు ఉన్నత విద్యామండలి తెలిపింది. ఈనెల 25 వరకు రిజిస్ట్రేషన్లు, ఆన్‌లైన్ వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థులు, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్ అభ్యర్థన మేరకు గడువు పొడిగించినట్టు ఉన్నత విద్యామండలి తెలిపింది.

# తెలంగాణలో రాజాసింగ్ చిచ్చు



**హైదరాబాద్, జూన్19( వెలుతురు):**
తెలంగాణ బీజేపీలో గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ తన వివాదాస్పద వ్యాఖ్యలతో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తారు. గత కొంతకాలంగా రాష్ట్ర నాయకత్వంపై విమర్శలు గుప్పిస్తూ వచ్చిన రాజాసింగ్, తాజాగా జూన్ 17, 2025న ఓ సంచలన ప్రకటనతో ఐక్యత పిలుపునిచ్చారు....తెలంగాణ బీజేపీలో గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ తన వివాదాస్పద వ్యాఖ్యలతో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తారు. గత కొంతకాలంగా రాష్ట్ర నాయకత్వంపై విమర్శలు గుప్పిస్తూ వచ్చిన రాజాసింగ్, తాజాగా జూన్ 17, 2025న ఓ సంచలన ప్రకటనతో ఐక్యత పిలుపునిచ్చారు. కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డితో సమస్యలు చర్చించేందుకు సిద్ధమని, వ్యక్తిగత విభేదాలు పక్కనపెట్టి పార్టీ కోసం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.రాజాసింగ్ గత కొన్ని నెలలుగా తెలంగాణ బీజేపీ నాయకత్వంపై, ముఖ్యంగా రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి, ఇతర సీనియర్ నేతలపై నిరంతరం విమర్శలు చేస్తూ వచ్చారు. కొందరు బీజేపీ నేతలు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డితో రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నారని, పార్టీని ఒక నిర్దిష్ట కులం ఆధీనంలో ఉంచారని, కార్యకర్తలను, సీనియర్ నేతలను అణచివేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల జూన్ 3, 2025న కూడా, పార్టీ నుంచి సస్పెన్షన్ లేదా నోటీసులు వస్తే, తాను మౌనంగా ఉండనని, పార్టీ నేతల వ్యక్తిగత, రాజకీయ నేపథ్యాన్ని బహిర్గతం చేస్తానని హెచ్చరించారు.రాజాసింగ్ విమర్శలు తెలంగాణ బీజేపీలో అంతర్గత విభేదాలను బహిర్గతం చేశాయి. రాజాసింగ్ హిందుత్వ భావజాలంతో కార్యకర్తల్లో బలమైన ఆదరణ కలిగిన నేతగా, తన వ్యాఖ్యలతో పార్టీలో చర్చనీయాంశంగా మారారు. అయితే, ఈ విమర్శలు పార్టీ ఐక్యతకు భంగం కలిగించాయని, రాష్ట్ర యూనిట్‌లో అస్థిరతను పెంచాయని విశ్లేషకులు భావిస్తున్నారు.జూన్ 17, 2025న రాజాసింగ్ విడుదల చేసిన ప్రకటన విమర్శల నుంచి ఐక్యత వైపు మళ్లినట్టు కనిపిస్తోంది. ఈ ప్రకటనలో, తాను పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేస్తున్నానని, కానీ కొందరు తనను లక్ష్యంగా చేసుకుని అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ, కిషన్‌రెడ్డిని కలిసి సమస్యలు చర్చించేందుకు సిద్ధమని, వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారురాజాసింగ్ ఇటీవలి వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ నాయకత్వం నోటీసులు జారీ చేసే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, సస్పెన్షన్ లేదా ఇతర క్రమశిక్షణా చర్యలను నివారించేందుకు రాజాసింగ్ సామరస్య ధోరణి అవలంబించి ఉండవచ్చు. తెరవెనుక జరిగిన చర్చలు లేదా పార్టీ సీనియర్ నేతల సలహాలు రాజాసింగ్ వైఖరిలో మార్పును తీసుకొచ్చి ఉండవచ్చు. రాష్ట్ర నాయకత్వంతో సంధి కుదిరే ప్రయత్నంలో భాగంగా ఈ ప్రకటన ఉండొచ్చు. రాజాసింగ్ తన హిందుత్వ ఇమేజ్‌ను, కార్యకర్తల్లో ఆదరణను కాపాడుకుంటూనే, పార్టీలో తన స్థానాన్ని బలోపేతం చేసుకునే వ్యూహంలో భాగంగా ఈ ఐక్యత పిలుపును ఇచ్చి ఉండవచ్చు.రాజాసింగ్ ఈ ఐక్యత పిలుపు వెనుక నిజమైన ఉద్దేశాలు ఏమిటన్నది స్పష్టంగా తెలియడం లేదు. అయితే, కొన్ని అంశాలు ఈ నిర్ణయానికి దోహదపడి ఉండవచ్చు. రాజాసింగ్ కిషన్‌రెడ్డిని కలవాలని కోరడం, సమస్యలు చర్చించేందుకు సిద్ధమనడం రాష్ట్ర నాయకత్వంతో సయోధ్యకు చేరువయ్యే ప్రయత్నంగా కనిపిస్తోంది. తెలంగాణ బీజేపీలో కొత్త రాష్ట్ర అధ్యక్షుడి నియామకం, జిల్లా యూనిట్ అధ్యక్షుల నియామకాలపై అసంతృప్తి నెలకొంది. ఈ సమయంలో రాజాసింగ్ తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడానికి ఈ ఐక్యత వ్యూహాన్ని ఎంచుకుని ఉండవచ్చు. రాజాసింగ్ తన వ్యాఖ్యలను కార్యకర్తల గొంతుగా ప్రచారం చేస్తూ వచ్చారు. కార్యకర్తల మద్దతును కోల్పోకుండా, పార్టీ నాయకత్వంతో సమన్వయం చేసుకునే ప్రయత్నంలో ఈ ప్రకటన ఉండొచ్చు.రాజాసింగ్ ఐక్యత పిలుపు తెలంగాణ బీజేపీలో ఐక్యతను తీసుకొస్తుందా లేదా తాత్కాలిక ఒప్పందంగానే మిగిలిపోతుందా అన్నది కీలక ప్రశ్న. రాజాసింగ్, కిషన్‌రెడ్డి మధ్య సయోధ్య కుదిరితే, రాష్ట్ర యూనిట్‌లో అంతర్గత విభేదాలు తగ్గి, పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు గట్టి ప్రతిపక్షంగా బలపడవచ్చు. రాజాసింగ్ గతంలో హిందుత్వ భావజాలంతో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేపథ్యం, సోషల్ మీడియాలో హేట్ స్పీచ్ ఆరోపణలు ఎదుర్కొన్న చరిత్ర ఉన్నాయి. ఇవి పార్టీ ఇమేజ్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. రాజాసింగ్ ఈ ఐక్యత పిలుపును కొనసాగిస్తారా లేదా మళ్లీ విమర్శలకు దిగుతారా అన్నది పార్టీ అంతర్గత డైనమిక్స్‌పై ఆధారపడి ఉంటుంది.?

## లారీ యజమాని ఆత్మహత్యాయత్నం

**వరంగల్ జూన్19 (వెలుతురు):**
వరంగల్ జిల్లా (ఎనుమాముల మార్కెట్ యార్డ్) వద్ద ఉన్న లారీ అసోసియేషన్ ఆగడాలు మితిమీరు తున్నామని లారీ యజమానులు ఆరోపించారు.
అసోసియేషన్ లో ఉన్న పెద్దలకే సీరియల్ నెంబర్లు ఇస్తున్నారు అంటూ లారీల యజమానుల ఆవేదన. తమకు సీరియల్ నెంబర్ ఉన్న ఇవ్వలేదంటూ ఓ లారీ యజమాని(రాజు) పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసాడు.
ఎంజీఎంలో చికిత్స పొందుతున్న లారీ యజమాని పరిస్థితి విషమం గా వుంది.



# భారతదేశ అభివృద్ధి నరేంద్ర మోడీ తోనే సాధ్యం.

- **సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్.**

**మెదక్ జూన్ 19 వెలుతురు న్యూస్:**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోనేది భారత దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని తూప్రాన్ రూరల్ మండల అధ్యక్షుడు పిట్ల పోచయ్య ముదిరాజ్ అన్నారు. మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో తూప్రాన్ రూరల్ మండల అధ్యక్షుడు పిట్ల పోచయ్య ముదిరాజ్ వికాసిత్ సంకల్ప సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ , రాష్ట్ర తాజా మాజీ సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు సంఖ్య యాదగిరి హాజరయ్యారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ అధికారం చేపట్టి 11 సంవత్సరాల లో నరేంద్ర మోడీ సారద్యంలో భారతదేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తూ ప్రపంచ ఆర్థిక శక్తిలో భారతదేశంలో నాలుగో స్థానంలో నిలిపిన ఘనత నరేంద్ర మోడీకి చెందుతుంది అన్నారు. భద్రత రంగంలో భారతదేశాన్ని అత్యంత ప్రతిష్టంగా మార్చారన్నారు. దేశంలో కోట్లాది ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని ప్రారంభించి దేశంలోని ఇల్లు లేని నిరుపేదలకు పక్కా ఇల్లు కట్టించి



ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చెందుతుంది అన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్, ఫసల్ బీమా యోజన, కిసాన్ క్రెడిట్ కార్డు వంటి అనేక కార్యక్రమాలతో రైతు సంక్షేమ కోసం పాటుపడుతున్న ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీకి అత్యధిక స్థానాలు వచ్చే విధంగా పార్టీ కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ రూరల్ మండల అధ్యక్షులు పిట్ల పోచయ్య ముదిరాజ్, మనోహరాబాద్ మండలాధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మహిళా నాయకురాలు సీతామాలక్ష్మి, తాటి విట్టల్,స్వర్గం మురళి,యాద గౌడ్,నర్సోజి, మహేష్, వెంకట్ చారి, నరేందర్, సాయిబాబా, కరాటే మల్లేష్, సాయి కిరణ్ గౌడ్,పిట్ల శేఖర్ ముదిరాజ్,నవీన్ ముదిరాజ్, భూపాల్ రెడ్డి, నరేందర్, జిల్లా మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి గుంతలో పడ్డ కారు.. ఇద్దరు మృతి

**కామారెడ్డి,జూన్19( వెలుతురు):**
ఎల్లారెడ్డి మండలం లోని మల్లయ్యపల్లి గ్రామ శివారులో నేషనల్ హైవే నిర్మాణంలో భాగంగా పోచారం కాలువపై నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి గుంతలో బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు కారు పడడంతో ఇద్దరు మృతి చెందారు. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పాపన్నపేట మండలం నర్సింగ్ రావు పల్లి తండాకు చెందిన పీరియ (38), డ్రైవర్, పీరియా (32) ప్రమాదంలో అక్కడికక్కడే మృత్యుపాలయ్యారు. సోను, వెన్ను, ప్రవీణ్ లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరి ముగ్గురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. నర్సింగరావుపల్లి నుంచి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు, డ్రైవర్‌తో కలిసి పెద్దగుట్టకు బుధవారం రాత్రి బయలుదేరారు.నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా సదరు కాంట్రాక్టర్ పోచారం కాల్వపై బ్రిడ్జిలు నిర్మిస్తున్నారు. వాహనాల రాకపోకలకు కాలువలో మట్టిని పోసి దారిని చేశారు. కాగా కారు ప్రమాదవశాత్తు పైనుంచి పది ఫీట్లకు పైగా ఉన్న గుంతలో వెల్లకిలో పడింది. కారు కిందపడడంతోనే పై టాప్ ఒత్తుకపోవడంతో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన ముగ్గురిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి ప్రభుత్వ అంబులెన్స్‌లో తరలించారు. విషయం తెలిసిన మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలివచ్చారు. గాయపడిన ముగ్గురికి ప్రధమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన చికిత్స కోసం మెదక్ జిల్లా కేంద్రం ఆసుపత్రికి కుటుంబీకులు తరలించారు. స్థానిక ఎస్సై బొజ్జ మహేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# డీఎస్పీ ఆధ్వర్యం లో సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు...

**మెదక్ జూన్ 19 వెలుతురు న్యూస్ :**
మెదక్ జిల్లా తూప్రాన్ డివిజన్ కార్యాలయంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు ను డీఎస్పీ నరేందర్ గౌడ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సైబర్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. మీడియా సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ నేటి రోజుల్లో సైబర్ క్రైమ్ విపరీతంగా పెరిగిపోవడం జరిగింది దీన్ని దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియచేసారు. కొన్ని ముఖ్య అంశాలను






వివరిస్తూ అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఒక కంపెనీ నుండి మీకు బహుమతి వచ్చింది అని మీ ఆధార్ నంబర్, బ్యాంక్ అకౌంట్ నంబర్ అడగడం చేస్తున్నారు, ఆన్లైన్ గేమ్ లు ఆడడం, సోషల్ మీడియాలో ఫోన్ కాల్ ద్వారా పరిచయాలు చేసుకొని బ్లాక్ మెయిల్ చేయడం, ఫోన్ డేట బ్లాక్ చేయడం, కొంతమంది పోలీస్ డ్రెస్ లు వేసుకొని మేమే పోలీసులమని బెదిరించి వారి నుండి వసూళ్లు చేయడం, ఫోన్ పే గూగుల్ పే ద్వారా కొన్ని డబ్బులు పంపి తిరిగి ఫోన్ చేసి మా డబ్బులు మీ ఖాతాలో పడ్డాయని మభ్యపెట్టి వారి నుండి తిరిగి డబ్బులు పంపాలని లాంటివి చేస్తూ ప్రజల దాచుకున్న డబ్బులను సైబర్ నేరగాళ్లు కొల్లగోతున్నారు, వాట్స్ యాప్ గ్రూపుల్లో ఒక లింక్ పెట్టడం తెలియని వారు లింకు ఓపెన్ చేయడం తో డబ్బులు పోయాయని గగ్గోలు పెట్టడం ఇలాంటి సంఘటనల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో సిఐ. రంగా కృష్ణ, ఎస్ఐ శివానందం లు ఉన్నారు.

# ఏం చేయాలి... ఎలా ముందుకెళ్లాలి

**హైదరాబాద్, జూన్19( వెలుతురు):**
రైతు భరోసా పథకం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కార్యక్రమాల్లో ఒకటి. ఇది రైతులకు సాగు కోసం ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి ఆర్థిక భద్రతను నిర్ధారించడానికి రూపొందించబడింది. ఈ పథకం కింద, అర్హత కలిగిన రైతులకు ఎకరానికి ఏటా రూ.12 వేలు అందించబడుతుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు కోసం గణనీయమైన ఆర్థిక వనరులను సమీకరించేందుకు బహిరంగ మార్కెట్ నుంచి రుణాలను సేకరిస్తోంది. ఈ క్రమంలో జూన్ 2025లో రాష్ట్ర ఆర్థిక శాఖ మూడు విడతల్లో మొత్తం రూ.8,500 కోట్ల రుణాలను సమీకరించేందుకు ప్రభుత్వ బాండ్లను వేలం వేసింది. జూన్ 3న రూ.1,500 కోట్లు, జూన్ 10న రూ.3,000 కోట్లు, జూన్ 17న మరో రూ.4,000 కోట్లను సేకరించేందుకు ఈ బాండ్ల వేలం జరిగింది. ఈ చర్యలు రైతులకు వానాకాలం సాగు కోసం పెట్టుబడి సాయం అందించేందుకు ఉద్దేశించినవి.రైతు భరోసా పథకం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కార్యక్రమాల్లో ఒకటి. ఇది రైతులకు సాగు కోసం ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి ఆర్థిక భద్రతను నిర్ధారించడానికి రూపొందించబడింది. ఈ పథకం కింద, అర్హత కలిగిన రైతులకు ఎకరానికి ఏటా రూ.12 వేలు అందించబడుతుంది. దీనిని రెండు విడతలుగా (ఎకరానికి రూ.6,000 చొప్పున) చెల్లిస్తారు. 2025 జూన్ 16 నాటికి, 41.25 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.2,349.83 కోట్లు జమ చేయబడ్డాయి. తొమ్మిది రోజుల్లో 70.11 లక్షల మంది రైతులకు రూ.9 వేల కోట్లు అందించే లక్ష్యంతో ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ పథకం ద్వారా, 1.49 కోట్ల ఎకరాలకు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం భావిస్తోంది.రైతు భరోసా పథకం కోసం రూ.8,500 కోట్ల రుణం సమీకరణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని పెంచుతోంది. గత ప్రభుత్వం నుంచి రూ.8 లక్షల కోట్ల



అప్పుల భారాన్ని వారసత్వంగా పొందినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ అప్పుల భారం మధ్య, కొత్త రుణాల ద్వారా నిధుల సమీకరణ రాష్ట్ర ఆర్థిక శాఖకు సవాలుగా మారింది. జూన్ 2025లో జారీ చేసిన బాండ్లు రాష్ట్ర ఖజానాకు గణనీయమైన నిధులను అందించినప్పటికీ, ఈ రుణాల వడ్డీ చెల్లింపులు భవిష్యత్తులో ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచే అవకాశం ఉంది. రాష్ట్ర ఆర్థిక శాఖ ఈ బాండ్లను బహిరంగ మార్కెట్‌లో విక్రయించడం ద్వారా నిధులను సమీకరిస్తోంది, అయితే ఈ రుణాల దీర్ఘకాలిక ప్రభావం రాష్ట్ర ఆర్థిక స్థిరత్వంపై ఆధారపడి ఉంటుంది. రైతు భరోసా నిధుల కోసం రూ.15 వేల కోట్లకు పైగా అవసరమని అంచనా. ఈ రుణాలు తాత్కాలిక ఊరటనిచ్చినప్పటికీ, దీర్ఘకాలిక ఆర్థిక వ్యూహం అవసరమని విశ్లేషకులు సూచిస్తున్నారు.రైతు భరోసా నిధుల సమీకరణ, విడుదలలో వేగం తెలంగాణ ప్రభుత్వం రైతుల అసంతృప్తిని తగ్గించేందుకు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు రాజకీయ గుడ్‌విల్ సంపాదించేందుకు ఉద్దేశించినవిగా భావించబడుతోంది. అయితే, ప్రతిపక్ష నాయకులు, ముఖ్యంగా మాజీ మంత్రి హరీశ్ రావు, 47 లక్షల మంది రైతులకు ఇంకా నిధులు అందలేదని, ప్రభుత్వం హామీలను పూర్తిగా నెరవేర్చలేదని విమర్శించారు. ఈ విమర్శలు ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచుతున్నాయి, ముఖ్యంగా రైతుల ఆత్మహత్యలు, ఆర్థిక సంక్షోభం వంటి సమస్యలను ప్రతిపక్షం హైలైట్ చేస్తోంది.రైతు భరోసా పథకం రైతుల ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. 18 నెలల్లో రైతుల కోసం రూ.1.01 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ నిధులు రైతులకు పెట్టుబడి సాయంగా మాత్రమే కాకుండా, వ్యవసాయ రంగంలో సాంకేతికత, డ్రిప్ ఇరిగేషన్, సోలార్ పంప్‌సెట్ల వంటి ఆధునిక పద్ధతులను ప్రోత్సహించడానికి కూడా ఉపయోగపడుతున్నాయి. అయితే, అర్హత లేని రైతులకు గతంలో నిధులు దుర్వినియోగమైనట్లు ఆరోపణలు ఉన్నాయి, దీనిని సరిదిద్దేందుకు ప్రభుత్వం సమగ్ర నివేదికల సేకరణ, ధరణి రికార్డుల సవరణలపై దృష్టి పెట్టింది.రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు రైతులకు ఊరటనిచ్చినప్పటికీ, రుణాలపై ఆధారపడటం రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యానికి సవాలుగా మారుతుంది. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడానికి, రుణ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఆదాయ వనరులను విస్తరించే వ్యూహాలపై దృష్టి సారించాలి. ఉదాహరణకు, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి, సేంద్రీయ వ్యవసాయ ప్రోత్సాహం, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి వంటి చర్యలు ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించగలవు. అదే సమయంలో, రైతు భరోసా నిధుల వినియోగంలో పారదర్శకత, అర్హత గల రైతులకు మాత్రమే సాయం అందేలా కఠిన చర్యలు అవసరం.

# ఫోన్ ట్యాపింగ్ లో జగన్ కు ప్రమాదం!

**హైదరాబాద్, జూన్19( వెలుతురు):**
వైయస్సార్ కాంగ్రెస్నేతలు కేసుల్లో చిక్కుకొని విలవిలలాడుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో జరిగిన అవినీతిని బయటకు తీస్తోంది. ఇప్పటికే మద్యం కుంభకోణంలో కీలక నేతలు అరెస్ట్ అయ్యారు. మరికొందరు అరెస్ట్ అవుతారని ప్రచారం సాగుతోంది. వల్లభనేని వంశీ మోహన్ రిమాండ్ లో ఉన్నారు. మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సైతం జైల్లోనే ఉన్నారు. ఇప్పుడు తాజాగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. మరోవైపు కోల్ కత్తా విమానాశ్రయంలో మాజీ మంత్రి కొడాలి నానిని పోలీసుల అదుపులోకి తీసుకున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఈ వరుస పరిణామాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న జగన్మోహన్ రెడ్డికి మరో షాక్ తగిలేలా ఉంది. తెలంగాణలో పోన్ ట్యాపింగు బాధితులు ఏపీకి చెందిన నేతలు కావడంతో జగన్ సర్కార్ హస్తంపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల, ప్రస్తుత సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఫోన్లు అప్పట్లో ట్యాపింగ్ కు గురైనట్లు తాజా విచారణలో తెలుస్తోంది. జగన్మోహన్ రెడ్డికి రాజకీయ లబ్ధి చేకూర్చేందుకు అప్పటి తెలంగాణ సర్కార్ ఈ ఫోను ట్యాపింగుకు పాల్పడినట్లు అనుమానాలు ఉన్నాయి.వైయస్ షర్మిల తెలంగాణలో పార్టీని ఏర్పాటు చేశారు. అప్పట్లో కెసిఆర్ అధికారంలో ఉండేవారు. జగన్మోహన్ రెడ్డికి ఆయన అత్యంత స్నేహితుడు కూడా. దీంతో కెసిఆర్ కు వ్యతిరేకంగా షర్మిల తెలంగాణలో పార్టీని పెట్టడాన్ని జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకించారు. మరోవైపు కుటుంబ విభేదాలు తలెత్తిన నేపథ్యంలో తనకు వ్యతిరేకంగా షర్మిల గళం ఎత్తుతారని



జగన్మోహన్ రెడ్డి భావించారు. అయితే షర్మిల ఒకానొక దశలో జగన్మోహన్ రెడ్డిని వ్యతిరేకించే మీడియాతో ఎక్కువగా టచ్లోకి వెళ్లారు. ఆమె ఏపీ రాజకీయాల వైపు వస్తున్నారని తెలిసి జగన్ జాగ్రత్త పడినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా షర్మిల ఫోన్ ట్యాప్ చేసినట్లు తాజాగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు తెరపైకి వచ్చింది. అప్పట్లో కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ సర్కార్ రాజకీయ ప్రత్యర్థుల సమాచారాన్ని తెలుసుకునేందుకు ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడిందన్న ఆరోపణలు ఉన్నాయి. దీనికి బాధిత వర్గాలుగా కాంగ్రెస్, బిజెపి, టిడిపి నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా అప్పటి కీలక అధికారిని ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేపడుతోంది. ఈ క్రమంలో ఏపీలో జగన్మోహన్ రెడ్డికి రాజకీయంగా లబ్ధి చేకూర్చేందుకు చంద్రబాబుతో పాటు లోకేష్ ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు సదరు అధికారి విచారణలో వెల్లడించినట్లు ప్రచారం నడుస్తోంది. అప్పట్లో జగన్మోహన్ రెడ్డి కోరిక మేరకు తెలంగాణ సర్కార్ ఇదంతా చేయించిందని తాజాగా విచారణలో వెలుగు చూడడం సంచలనంగా మారింది.అయితే ఇప్పటివరకు జగన్మోహన్ రెడ్డి పై నమోదైన అవినీతి కేసులు కంటే.. ఫోన్ ట్యాపింగ్ కేసులు తీవ్రమైనవి. ఈ విషయంలో కెసిఆర్ తో పాటు జగన్మోహన్ రెడ్డి పై సైతం ఉచ్చు బిగిస్తున్నట్లు తెలుస్తోంది. నిజంగా ఫోన్ ట్యాపింగు అనేది తీవ్రమైన నేరము. గతంలో చాలా ప్రభుత్వాలతో పాటు నేతలు దీనికి మూల్యం చెల్లించుకున్నారు. తప్పకుండా ఈ ఇద్దరి నేతలపై గట్టిగానే ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇప్పుడు ఉన్న కేసులు చాలావు అన్నట్టు.. ఫోన్ ట్యాపింగ్ కేసు మెడకు చుట్టుకోవడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన కలిగిస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# బీసీలకు కులాల వారీగా ప్రాతినిధ్యం లేనిదే ప్రజాప్రభుత్వానికి పునాది లేదన్నది యథార్థం!"

***బీసీలు అంటే బ్యాక్వర్డ్ క్లాసులు (Backward Classes). ఇవి సామాజికంగా, ఆర్థికంగా, విద్యలో వెనుకబడి ఉన్న వర్గాలు. భారత రాజ్యాంగం ప్రకారం, వీరికి న్యాయమైన అవకాశాలు, విద్య, ఉద్యోగాలల్లో రిజర్వేషన్ వంట సహాయాలు కల్పించడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటాయి. భారత రాజ్యాంగంలోని ఆర్టకల్ 340 పకారం, వట్టెనుకబడిన వర్గాలను గుర్తించేందుకు కకేంద్రం కమిషన్ ఏర్పాటు చేస్తుంది.***

మొదటి బీసీ కమిషన్ (కాకా కలేల్కర్ కమిషన్ – 1953), రెండవది మండల్ కమిషన్ (బి.పీ. మాండల్ అధ్యక్షతన – 1979).మండల్ కమిషన్ నివేదిక ఆధారంగా 1990లో కేంద్ర పభుత్వ ఉద్యోగాల్లో బక్టీసీలకు 27% రజర్వేషన్ అమలు చేశారు.స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సుమారు 60 సంవత్సరాల వరకు ఎక్కువ కాలం కాంగ్రెస్ పార్టీ పాలన చేసింది. కానీ ఆ పార్టీ బీసీలకు ప్రత్యేకంగా నియోజకవర్గాల రిజర్వేషన్లు కల్పించకపోవడం, వారి ఆర్థిక, సామాజిక పరిస్థితుల బలోపేతానికి పెద్దగా చర్యలు తీసుకోకపోవడం స్పష్టమైన అవగాహన. 1953లో తొలి బీసీ కమిషన్ ( కాకా కా లేల్కర్ కమెటీ) రిపోర్టును నిర్లక్ష్యం చేయడం, ఆ తర్వాత 1980లో మండల్ కమిషన్ రిపోర్టు వచ్చినా దానిని 10 సంవత్సరాలు అటకెక్కి పెట్టడం కాంగ్రెస్ తీరును అర్థమయ్యేలా చేస్తుంది. బీసీలను ఓటు బ్యాంకులుగా వాడుకుంటూనే, వారిని సమగ్ర అభివృద్ధికి దూరంగా ఉంచారు. ఇకబీజేపీ 2014 నుండి కేంద్రంలో అధికారంలో ఉంది. అయితే ఈపాటికే 10 సంవత్సరాలు కావస్తున్నా బీసీలకు ప్రత్యేక శ్రేణిగా రాజ్యసభలో నామినేట్ చేయడం గానీ, వారి జనాభాకు అనుగుణంగా సార్వత్రిక ప్రాతినిధ్యం కల్పించడం గానీ జరగలేదు. బీసీ ఓట్లను పొందడానికి సామాజిక న్యాయ దినోత్సవాలు, కార్యక్రమాలు పెడుతున్నారు కానీ వాటి వెనుక వ్యూహాత్మక ప్రయోజనాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. బీసీ కేటగిరీలను విడదీసి వర్గీకరించేందుకు నిరాకరించడం, జాతీయస్థాయిలో కులగణనను నిర్లక్ష్యం చేయడం బీజేపీ నిజమైన ధోరణిని బయటపెడుతున్నాయి. వారి బీసీ నేతలను తెరపై చూపించడమే తప్ప, అధికారం కేంద్రీకరించడంలో వారికి నిస్సార స్థానం కల్పిస్తున్నారు. పాలకులు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అనుకున్న వెంటనే అమలు చేశారు. కానీ బీసీ రిజర్వేషన్లు మొన్న జనగణలో కులగనణ అంటూ వచ్చే యాడాదికి చేస్తామని చెప్తున్నారు ఒక మంచి పరిణామమే, స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నా కూడా బీసీ (ఓబీసీలు) దేశవ్యాప్తంగా బీసీ ప్రజలు ఎంత నష్టాన్ని చవిచూసారు ప్రజలందరికీ తెలిసిందే. భారతదేశ ప్రజాస్వామ్యంలో వెనుకబడిన తరగతులైన బీసీలకు (Backward Classes) ప్రాధాన్యత ఇచ్చే మాట రాజకీయ నాయకుల నోట తరచూ వినిపిస్తుంది. అయితే వాస్తవానికి వారి సమస్యలను పరిష్కరించడంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, గతంలో పాలన సాగించిన కాంగ్రెస్ పార్టీలు మోసపూరిత వైఖరిని అనుసరించాయని చెప్పక తప్పదు. "సమోసా వాటా" అనే మాట ఎంతో నిగూఢంగా ఉన్నప్పటికీ, దాని అర్థం – ఆకర్షణీయమైన మాటలు చెప్పి చివరికి ఏ ప్రయోజనం ఇవ్వకుండా వదిలేయడం.రెండు పార్టీలు బీసీలకు "సమోసా" లాంటి మాటలతో ఆకర్షిస్తూనే, వాస్తవికంగా వారిని రాజకీయ శక్తిగా మారనీయకుండా అణచివేయడానికి పూనుకుంటున్నాయి. బీసీలను అణగారినవారిగా మాత్రమే కాకుండా, నాయకత్వ నైపుణ్యం కలిగిన ప్రజలుగా మారాలంటే, నిస్సార వాగ్దానాలకు బలికాకుండా, స్పష్టమైన ప్రాతినిధ్యం కోసం పోరాడే సామర్థ్యం పెరగాలి.బీసీ సంఘాలు, ప్రజలు తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలి. వాగ్దానాలతో మోసం చేసే రాజకీయ పార్టీలను ప్రశ్నించాలి. కులగణన, రాజకీయ రిజర్వేషన్లు, విద్యా మరియు ఉద్యోగాల్లో సముచిత భాగస్వామ్యం కోసం శాంతియుత పోరాటం అవసరం. అప్పుడే 'సమోసా' మాటలకు బదులు నిజమైన భాగస్వామ్యం లభిస్తుంది.

### ఇక అసలు విషయానికి వద్దాం:

ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థలు ప్రజల ఆత్మగా చెప్పవచ్చు. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు వంటి పాఠశాల స్థాయి రాజకీయాల్లో ప్రజల భాగస్వామ్యం అనివార్యం. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులైన బీసీలకు ప్రాతినిధ్యం కల్పించడం భావి సమాజ నిర్మాణానికి అవసరం. అయితే బీసీలను ఒకే బ్లాక్‌గా పరిగణిస్తూ రిజర్వేషన్ ఇవ్వడం వల్ల చాలా సామాజిక కులాలకు న్యాయం జరగడం లేదు. అందువల్ల, కులాల వారిగా రిజర్వేషన్ అవసరం తప్పనిసరిగా మారింది.బీసీ (Backward Classes) అనే పదం పెద్ద వర్గాన్ని సూచించినా, అందులో ఉన్న అనేక కులాల వాస్తవిక స్థితిగతులు ఒకేలా ఉండవు. వివిధ కులాలు విద్యా, ఆర్థిక, రాజకీయ అవకాశాల్లో చాలా తేడాలు చూపిస్తున్నాయి. కొన్ని బీసీ కులాలు ఇప్పటికే అధికారాన్ని సంపాదించుకుంటే, మరికొన్ని శతాబ్దాల వెనుకబడిన స్థితిలో ఉన్నాయి. అయినా అన్ని కులాలకు కలిపి ఓటు హక్కు, నియోజకవర్గ రిజర్వేషన్ ఇవ్వడం వల్ల అధిక శాతం బలమైన బీసీ కులాలకే పదవులు దక్కుతున్నాయి.

### ప్రస్తుత రిజర్వేషన్ విధానం లో ఉన్న లోపాలు:

బీసీలను సమానంగా చూడటంద–అసమాన్యానికి కారణంఒకే గడపన కింద అన్ని బీసీ కులాలను ఉంచడం వల్ల, అభివృద్ధి చెందిన బీసీ కులాలు పదేపదే రాజకీయ స్థాయిలో దూకి ముందుకు వస్తున్నాయి. ఉదాహరణకు, రెండు మూడు కులాలకు 80–90% బీసీ స్థానాలు దక్కుతున్నాయి.
చాలా బీసీ కులాలు ఇప్పటికీ గుంతలు త్రవ్వడం, బట్టలు ఉతికే పనులు, నాయిని బ్రాహ్మణులు క్ష వరాలు చేయడం. వడ్డెర్లు, మేదరి పెళ్లి పందిరిలో వేయడం విధంగా జీవిస్తున్నారు. అయితే వీరికి ప్రాతినిధ్యం లభించకుండా, సాధారణంగా అభివృద్ధి చెందిన కులాలే పదవుల్లో ఉంటున్నారు.కేవలం రాజకీయంగా బలమైన కులాలే పైకి వస్తున్నాయి. వారి సామర్థ్యాన్ని ఆసరాగా చేసుకుని చిన్న కులాలు మరింత పక్కకు నెట్టబడుతున్నాయి.
ప్రతి బీసీ కులం తనకు తగినంత రాజకీయ ప్రాతినిధ్యం పొందాలంటే, వాటా పద్ధతిలోనే రిజర్వేషన్ ఉండాలి. ఒక కులం జనాభా ఎక్కువ అయితే, వారికి ఎక్కువ స్థానం రావచ్చు. కానీ జనాభా తక్కువగా ఉన్న కులాలకూ కనీస ప్రాతినిధ్యం ఉండే విధంగా 'న్యాయబద్ధమైన వాటా' ఇవ్వాలి.ఒకే వర్గపు కులాల ఆధిపత్యం తొలగించాలి
రాజకీయాల్లో కొన్ని బీసీ కులాల అధికారం పెరిగిపోవడం వల్ల, అవే మరోసారి రాజ్యాధికారానికి చేరడం జరుగుతోంది. ఇది సామాజిక న్యాయానికి విరుద్ధం.ఒక బీసీని ఇంకొక బీసీ వంచిస్తున్న పరిస్థితి తొలగాలంటే, కులాల వారీగా వాటాలు ఇవ్వాలి. ఇలా చేయడం వల్ల అన్ని బీసీ కులాల్లో నాయకత్వ వర్గం తయారవుతుంది.మండల కమిషన్ సిఫారసులు (1979)ఈ కమిషన్ వెనుకబడిన కులాల వివరాలు వెల్లడించడంతో పాటు, వారి అభివృద్ధికి వేరు వేరు చర్యలు తీసుకోవాలని సూచించింది. అయితే వాటిని పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం వల్ల సమాన ప్రాతినిధ్యం కలిగే అవకాశాలు తగ్గిపోయాయి.
ఇకమండల కమిషన్ (1979) ఈ క్రమంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. బీసీలను గుర్తించి, వారికి రిజర్వేషన్ కల్పించాలంటూ కేంద్రానికి నివేదిక సమర్పించింది. అయితే, ఆ నివేదికలో బీసీలను కులాల వారీగా విభజించకుండా, మొత్తం శాతానికి అనుగుణంగా రిజర్వేషన్ సూచించింది. రాష్ట్రాలకే బీసీ జాబితా రూపొందించే అధికారం ఉంది. కానీ కులాల వారీగా రిజర్వేషన్ ఇవ్వాలంటే, వాటికి విభజిత డేటా, కులాల ఆర్థిక–సామాజిక స్థితి ఆధారాలు అవసరం.
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో బీసీ కమిషన్ల సిఫార్సుల మేరకు కొన్ని ఉపవర్గాలుగా (A, B, C, D) బీసీ రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. కానీ ఈ ఉపవర్గాలు కులాల వారీగా ఖచ్చితంగా కాక, సామూహికంగా ఉన్నాయి. అందువల్ల సాక్షాత్తుగా ప్రతి కులానికి రిజర్వేషన్ ఇవ్వాలంటే, కుల గణాంకాలు (Caste Census), చట్టబద్ధంగా బీసీ జాబితాల పునర్మూల్యాంకనం, మరియు సుప్రీంకోర్టు మార్గదర్శకాలు అనుసరించాలి.ప్రస్తుత చట్టాలు బీసీలకు రిజర్వేషన్ కల్పించడానికి అవకాశం కల్పిస్తాయి. అయితే, కులాల వారీగా స్పష్టమైన రిజర్వేషన్ ఇవ్వాలంటే ప్రత్యేక చట్టసవరణలు, డేటా ఆధారిత నిర్ణయాలు, మరియు రాష్ట్ర బీసీ కమిషన్ నివేదికలు అవసరం.
తెలంగాణ ఉద్యమాల సమయంలో ఆచార్య డాక్టర్. జయశంకర్ ప్రొఫెసర్ వంటి వారు బీసీలలోనూ ఉపవర్గీకరణ అవసరమని స్పష్టంగా చెప్పిన సందర్భాలు ఉన్నాయి.
బీసీలలో ఉపవర్గీకరణ సూత్రాలు ఎలా అమలు చేయాలి? జనాభా ఆధారంగా రిజర్వేషన్ ప్రతి బీసీ కులానికి ప్రభుత్వ గణాంకాల ప్రకారం (CASTE CENSUS ఆధారంగా) వాటా కేటాయించాలి. A, B, C, D, E ల వారీగా విడగొట్టడం కాదు – ప్రతి కులం తక్కువనైనా కనీస స్థానం దక్కేలా చూడాలి.బీసీ కమిషన్ నివేదికల ఆధారంగా ప్రామాణిక తీర్మానాలు తీసుకోవాలి. భారత రాజ్యాంగం ప్రకారం సామాజికంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడానికి అనేక చట్టాలు, నిబంధనలు ఉన్నాయి. ముఖ్యంగా బీసీలకు (వెనుకబడిన తరగతులు) కులాల వారీగా రిజర్వేషన్లు ఇవ్వడంపై వివిధ స్థాయుల్లో చర్చలు సాగాయి. అయితే, కులాల వారీగా రిజర్వేషన్ ఇవ్వాలంటే కొన్ని ప్రత్యేక నిబంధనలు, చట్టపరమైన ఆధారాలు అవసరం. ముఖ్యంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4) ప్రకారం సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయొచ్చని స్పష్టంగా పేర్కొంది. అలాగే ఆర్టికల్ 340 ప్రకారం వెనుకబడిన వర్గాల గుర్తింపు కోసం కమిషన్‌ను నియమించవచ్చు.తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభా కులగణాంకాల్లో సుమారు 42 శాతంగా నిర్ధారణ కావడం బీసీ హక్కుల పోరాటంలో ఒక కీలక ఘట్టం. అయితే, ఇది బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించడంలో తక్షణ ప్రయోజనం కలిగిస్తుందా? దీని పట్ల ప్రభుత్వం మరియు రాజ్యాంగ పరమైన దృక్కోణాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవాలి.
ప్రస్తుతం, భారత రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థల స్థాయిలో ౦ అంటే గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జడ్పీటీసీల్లో ౦ బీసీలకు రిజర్వేషన్లు ఉన్నాయి. కానీ శాసన సభ (Assembly) మరియు లోక్ సభ (Parliament) స్థాయిలో బీసీలకు ప్రత్యేకంగా రాజకీయ రిజర్వేషన్ లేవు. దానికి గల ప్రధాన కారణం రాజ్యాంగంలోని Article 330, 332 ప్రకారం ఈ రెండు స్థాయిల్లో రిజర్వేషన్ కేవలం ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే పరిమితం చేయబడ్డాయి. అయితే భారత స్వాతంత్ర్యం తరువాత, ఆంగ్లో– ఇండియన్ లా, జనాభా చాలా తక్కువగా ఉండటంతో, వారిని ప్రతినిధులుగా ఎన్నికల ద్వారా పంపడం అసాధ్యమైంది. ఆర్టికల్ 333 ప్రకారం, రాష్ట్ర గవర్నర్ తగిన అనుమతి ఇస్తే, రాష్ట్ర శాసనసభ (MLA)కి కూడా ఒక ఆంగ్లో–ఇండియన్ ప్రతినిధిని నామినేట్ చేయవచ్చు. అయితే గత ప్రభుత్వాలు ఎన్నేళ్లుగా వారికి చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించారు ఇక బిజెపి ప్రభుత్వం 2020 లోఆంగ్లో ఇండియన్ కోటాను మొత్తం ఎత్తివేశారు. కానీ అదే పద్ధతిలో ఏ కులాలైతే ప్రాథమికము లేని కులాలు భారత ప్రజలకు ఈ అవకాశం కల్పిస్తే చరిత్రపుటల్లో ఆ ప్రభుత్వం ఆ కులాలకు వెలుగునిచ్చినట్లు అవుతుంది.
దీని ప్రకారం చూస్తే రాజ్యాంగత ప్రభుత్వాలపై ఉంది. ఇక తెలంగాణ కులగణాంకాల్లో బీసీల జనాభా సుమారు 42 శాతంగా నిర్ధారణ కావడం తర్వాత, ఈ గణాంకాల ఆధారంగా బీసీలకు కూడా శాసనసభ, లోక్ సభలలో రాజకీయ రిజర్వేషన్ ఇవ్వాలని పలువురు నాయకులు, బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ డిమాండ్‌ను కేంద్రానికి సూచించవచ్చు కానీ ఆమోదం కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడి ఉంటుంది. కేంద్రం రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉంది.ఇక తెలంగాణలో 'బీసీ కార్పొరేషన్‌లు' ఉన్నప్పటికీ, వాటిలోనూ కులాల వారీగా అసమానతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అదే విధంగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో పదేపదే పునరావృతంగా కొన్ని కులాలకు మాత్రమే చాన్స్ వస్తోంది. 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణలో దాదాపు 80% బీసీ స్థానాలు మూడే నాలుగు కులాలకు దక్కినట్టుగా గణాంకాలు చెబుతున్నాయి.

### బీసీ సంఘాలు:

ప్రతి స్థానిక సంస్థలో ఓటర్ల జనాభా ఆధారంగా కులాల వారీగా రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. స్థానికంగా గ్రామస్థాయిలో ఉన్న కులాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాయి.
బీజేపీ, కాంగ్రెస్ వంటి పార్టీలు ఎన్నికల సమయాల్లో బీసీలకు హామీలు ఇస్తున్నా, అధికారంలోకి వచ్చాక వాటిని పట్టించుకోవడంలేదు.
బీసీ ఓటర్లు తెలంగాణలో దాదాపు 52% ఉన్నా, అధికారాన్ని 10% లోపలే దక్కించుకుంటున్నారు. ఇది స్పష్టమైన అసమానత. రాజకీయ శక్తిగా మారాలంటే, కులాల వారీగా నాయకత్వం ఎదగాలి.వివిధ బీసీ కులాలు కలిసినప్పుడే వారి న్యాయం సాధ్యమవుతుంది. ఒకరిని ఒకరు తక్కువ చేయకుండా, సమానహక్కుల కోసమే పోరాడాలి.
రాజకీయ రిజర్వేషన్ కులాల వారీగా కల్పించటం అనేది భారత రాజకీయ వ్యవస్థలో సమానత్వాన్ని, సమిష్టి అభివృద్ధిని సాధించడానికి తీసుకోవాల్సిన కీలకమైన అడుగు. ఇప్పటి వరకు ఉన్న రిజర్వేషన్లు అయితే కులాల వారీగా రిజర్వేషన్లు కల్పిస్తే, ప్రతి వర్గానికి తన సమస్యలను నేరుగా శాసనసభల్లో, లోక్‌సభలో వినిపించే అవకాశం లభిస్తుంది.
ఒక కులం సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడితే, వారి అభివృద్ధికి అవసరమైన విధానాలు, కార్యక్రమాలను రూపొందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుంది. కానీ ఆ వర్గానికి శాసనసభల్లో స్వరం లేకపోతే, వాళ్ల సమస్యలు ఎవరూ ప్రస్తావించరు. దీనివల్ల అదే అభివృద్ధి లోపం కొనసాగుతుంది. కులాల వారీగా రిజర్వేషన్లు ఉంటే ప్రతి సామాజిక వర్గానికి న్యాయం జరుగుతుంది.
ఇది కేవలం ప్రాతినిధ్య సమస్య మాత్రమే కాదు, ప్రజాస్వామ్యంలో అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలన్న నైతిక బాధ్యతను నెరవేర్చే మార్గం. దేశ అభివృద్ధిలో అన్ని కులాలవారు భాగస్వాములు కావాలంటే, రాజకీయ ప్రాతినిధ్యం అనివార్యం. దీనివల్ల రాజకీయ అవగాహన పెరుగుతుంది, నాయకత్వం ఎదుగుతుంది. అయితే ఈ విధానం అమలు చేసే పద్ధతి సమర్థవంతంగా ఉండాలి. కులగణన ఆధారంగా, వాస్తవికతను ప్రతిబింబించేలా రిజర్వేషన్లు ఉండాలి. అప్పుడే సమగ్ర ప్రాతినిధ్యంతో సహా సామాజిక న్యాయం కూడా సాధ్యం అవుతుంది. ఇకస్థానిక సంస్థలు ప్రజలకు అత్యంత దగ్గరగా ఉన్న పరిపాలనా వ్యవస్థ. అందులో ప్రాతినిధ్యం ఒక సామాజిక హక్కుగా మారాలి. బీసీలను కేవలం ఓటర్లుగా చూసే కాలం పోయింది. వారిని నాయకులుగా తయారుచేయడం ఇప్పుడు ప్రభుత్వాల బాధ్యత. కానీ అది సాధ్యమయ్యేది కులాల వారీగా రిజర్వేషన్ ద్వారా మాత్రమే. ఇది బీసీల సామాజిక సమానత్వానికి మార్గం, రాజకీయ సాధికారతకు బలమైన మెట్టు. ప్రభుత్వం ఈ అవసరాన్ని గమనించి వెంటనే తగిన విధానాలు అమలు అమలు చేయాలని కోరుకుందాం లేని పక్షాన గత ప్రభుత్వాలకు పట్టిన గతే మీకు కూడా పడుతుందని పడుతుందనేది గుర్తు ఎరగాలి .



మన్నారం నాగరాజు

## జస్టిస్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు

- **నిజమేనని తేల్చిన ముగ్గురు సభ్యుల ప్యానెల్**



**న్యూఢిల్లీ,జూన్19( వెలుతురు):**

జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో డబ్బు బయటపడిన మాట నిజమేనని తేలింది. ఇల్లు కాలిన సమయంలో డబ్బుల కట్టలను గుర్తించారు. ఈ క్రమంలో ఇది వాస్తమే అని ముగ్గురు న్యాయమూర్తుల ప్యానెల్ నిర్ధారించింది. ఆయన దిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న వేళ అధికారిక నివాసంలో పెద్ద సంఖ్యలో కాలిపోయిన నోట్ల కట్టలను గుర్తించారు. దీనిపై ప్యానెల్ తాజాగా 60 పేజీల నివేదిక ఇచ్చింది. ఈ ఏడాది మార్చి 14న దిల్లీలోని జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి.. ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఇది నిజమేనని ధ్రువీకరించిన త్రిసభ్య కమిటీ సంబంధిత నివేదికను సుప్రీంకోర్టుకు అందించింది. ఇందులో 30 తుగ్లక్ క్రిసెంట్ రోడ్డులోని న్యాయమూర్తి అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరిగిన సమయంలో నోట్ల కట్టలను గుర్తించడం వాస్తవమేనని పేర్కొంది. దీనికి ఆ సొమ్ములున్న స్టోరూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా అతని కుటుంబసభ్యుల అధీనంలోనే ఉందని అభిప్రాయపడింది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు వెల్లడించింది. అక్కడ అగ్నిప్రమాదంలో దగ్ధమైన నోట్లను మార్చి 15వ తేదీ తెల్లవారుజామున అక్కడినుంచి తొలగించడమే దీనికి బలమైన సాక్ష్యమని వెల్లడించింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటుంబసభ్యుల స్టోరూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడింది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడించింది. తమకు లభించిన ఎలక్ట్రానిక్, ప్రత్యక్ష ఆధారాలను దృష్టిలో ఉంచుకొని సీజేఐ ఆరోపణలు నిజమేనని తేలుతోందని నివేదిక వెల్లడించింది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని అభిప్రాయపడింది. జస్టిస్ వర్మపై దర్యాప్తులో భాగంగా 10 రోజులపాటు 55 మంది సాక్షులను విచారించారు. వారి వాంగ్మూలాలను వీడియోలో చిత్రీకరించారు. ఈ వ్యవహారంలో జస్టిస్ వర్మ కుమార్తె దియా, ఆయన ప్రైవేటు కార్యదర్శి రాజేందర్‌సింగ్ కార్కి తదితరులను కూడా ప్యానెల్ విచారించింది. అగ్నిమాపక సిబ్బంది తమ నివేదికలో నోట్ల వివరాలు నమోదు చేయకుండా రాజేందర్‌సింగ్ అడ్డుకొన్నట్లు తెలిసింది. కానీ, ఆ ఆరోపణలను ఆయన తిరస్కరించారు.

## కార్గిల్ తరహా దాడులకు వ్యూహం

**శ్రీనగర్, జూన్ 19, ( వెలుతురు)**

1999లో జరిగిన కార్గిల్ యుద్ధం భారత్–పాకిస్తాన్ సంబంధాలలో ఒక కీలక ఘట్టం. పాకిస్తాన్ సైన్యం జమ్మూ కాశ్మీర్‌లోని కార్గిల్ ప్రాంతంలోని నియంత్రణ రేఖ (LoC) వెంబడి రహస్యంగా చొరబాటు చేసి, భారత సైన్యంతో తీవ్ర ఘర్షణకు దారితీసింది. ఈ యుద్ధం రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచింది. ఇప్పుడు, రెండు దశాబ్దాల తర్వాత, పాకిస్తాన్ మరోసారి ఇలాంటి దాడిని చేపట్టే అవకాశం ఉందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. 1999లో, లాహోర్ ఒప్పందం తర్వాత శాంతి చర్చలు జరుగుతున్న సమయంలో, పాకిస్తాన్ సైన్యం, ఉగ్రవాద సమూహాలు కార్గిల్ రంగంలో చొరబాటు చేశాయి. ఈ దాడి భారత్‌కు ఊహించని దెబ్బగా మారింది. భారత సైన్యం ఆపరేషన్ విజయ్ ద్వారా ఈ చొరబాటును విజయవంతంగా అడ్డుకుంది, కానీ ఈ ఘటన రెండు దేశాల మధ్య విశ్వాస లోపాన్ని మరింత పెంచింది. ఈ చారిత్రక సంఘటన ఈ రోజు కూడా రెండు దేశాల సంబంధాలను విశ్లేషించడానికి ఒక ముఖ్యమైన సందర్భంగా నిలుస్తుంది.ప్రస్తుతం, భారత్, పాకిస్తాన్ మధ్య సంబంధాలు ఉద్రిక్తంగానే ఉన్నాయి. కాశ్మీర్ సమస్య, సరిహద్దు ఉగ్రవాదం, రెండు దేశాల రాజకీయ నాయకత్వం ఈ ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. అయితే, కొన్ని కీలక అంశాలు పాకిస్తాన్‌ను మరో కార్గిల్ లాంటి సాహసానికి దూరంగా ఉంచే అవకాశం ఉంది. సైనిక సన్నద్ధత: కార్గిల్ యుద్ధం తర్వాత, భారత్ తన సరిహద్దు భద్రత, గూఢచర్య వ్యవస్థను గణనీయంగా బలోపేతం చేసింది. ఇది రహస్య చొరబాట్లను కష్టతరం చేస్తుంది. అంతర్జాతీయ ఒత్తిడి: పాకిస్తాన్ ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతోంది. అంతర్జాతీయ సమాజం, ముఖ్యంగా



అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాలు, పాకిస్తాన్ సైనిక సాహసాలను సమర్థించే అవకాశం తక్కువ. అణ్వాయుధ భయం: రెండు దేశాలూ అణ్వాయుధ శక్తులుగా ఉన్నందున, ఏదైనా సైనిక ఘర్షణ విపరీత పరిణామాలకు దారితీయవచ్చు. పాకిస్తాన్ వ్యూహాత్మక లక్ష్యాలు పాకిస్తాన్ విదేశాంగ, రక్షణ విధానాలు ఎక్కువగా దాని సైనిక నాయకత్వంపై ఆధారపడి ఉంటాయి. కొందరు విశ్లేషకులు పాకిస్తాన్ చిన్న-స్థాయి ఉగ్రవాద కార్యకలాపాలను కొనసాగించే అవకాశం ఉందని, కానీ కార్గిల్ లాంటి బహిరంగ సైనిక దాడిని నివారించవచ్చని భావిస్తున్నారు. దీనికి కారణాలు ఉన్నాయి. ఆర్థిక అస్థిరత: పాకిస్తాన్ ఆర్థిక సంక్షోభం సైనిక సాహసాలకు అవసరమైన వనరులను పరిమితం చేస్తుంది. అంతర్గత రాజకీయ సవాళ్లు: పాకిస్తాన్‌లో రాజకీయ అస్థిరత, ప్రభుత్వ–సైనిక సంబంధాలలో ఉద్రిక్తతలు దేశాన్ని బాహ్య సంఘర్షణల నుంచి దృష్టి మళ్లించాయి. చైనా, ఇతర మిత్రదేశాలు: కొందరు సోషల్ మీడియా వినియో గదారులు చైనా లేదా టర్కీ వంటి దేశాల నుంచి పాకిస్తాన్‌కు మద్దతు ఉండవచ్చని ఊహిస్తున్నారు. కానీ ఇవి ఆధారాలు లేని ఊహాగానాలు మాత్రమే. భారతదేశం సన్నద్ధత.. భారతదేశం కార్గిల్ యుద్ధం నుంచి నేర్చుకున్న పాఠాలను దృష్టిలో ఉంచుకుని, సరిహద్దు భద్రతను మరింత బలోపేతం చేసింది. ఆధునిక డ్రోన్లు, శాటిలైట్ నిఘా, వేగవంతమైన సైనిక స్పందన వ్యవస్థలు భారత్‌ను ఏ రకమైన చొరబాట్లకైనా సిద్ధంగా ఉంచాయి. అదనంగా, భారత్ దౌత్య విధానం అంతర్జాతీయ సమాజంలో పాకిస్తాన్‌ను ఒంటరిగా చేయడంపై దృష్టి సారించింది.పాకిస్తాన్ మరో కార్గిల్ లాంటి సంఘర్షణను ప్రారంభించే అవకాశం ప్రస్తుత పరిస్థితులలో తక్కువగా కనిపిస్తుంది. అయితే, సరిహద్దు ఉగ్రవాదం చిన్న–స్థాయి ఘర్షణలు కొనసాగే అవకాశం ఉంది. భారతదేశం తన సైనిక సన్నద్ధతను కొనసాగిస్తూనే, శాంతియుత దౌత్య పరిష్కారాల కోసం కూడా కృషి చేయాలి. రెండు దేశాల మధ్య విశ్వాస నిర్మాణం, చర్చల ద్వారా మాత్రమే దీర్ఘకాలిక శాంతి సాధ్యమవుతుంది.

# పాక్ ఆర్మీచీఫ్ కు వైట్ హౌస్ లో లంచ్



**వాషింగ్టన్, జూన్19( వెలుతురు):**
ప్రపంచానికి సుద్దులు చెబుతుంటాడు. అదేపనిగా నీతులు వల్లె వేస్తుంటాడు. కానీ తాను మాత్రం వాటిని పాటించడు. పైగా ప్రపంచం మీద పెత్తనం సాగించాలని భావిస్తుంటాడు. అడ్డగోలుగా టారిఫ్ లు వేస్తూ నరకం చూపిస్తుంటాడు. చదువుతుంటే ఇప్పటికే అర్థమై ఉంటుంది అతడు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అని.. ఇటీవల భారత్ పాకిస్తాన్ మీద ఆపరేషన్ సిందూర్ యుద్ధం చేసినప్పుడు.. పానకంలో పుడకలాగా వచ్చాడు. రకరకాల జిత్తుల మారి వ్యవహారాలకు పాల్పడి.. భారత్ పరోక్షంగా మూయించాడు. ఇప్పుడు ఏకంగా ఇరాన్ మీద కత్తి కట్టాడు. భారత్ అప్పుడు చేసింది తప్పు అని చెప్పిన శ్వేత దేశ అధిపతి.. ఇప్పుడేమో తనకు గిట్టని దేశం మీద పడ్డాడు. ఏకంగా ఇరాన్ అధ్యక్షుడిని టార్గెట్ చేసి మాట్లాడాడు. చంపేస్తా అంటూ హెచ్చరించాడు. అమెరికా ప్రయోజనాలు మాత్రమే కాదు, తన ప్రయోజనాలు కూడా చూసుకుంటాడు ట్రంప్. అందువల్లే తెర వెనుక రకరకాల ప్రయత్నాలు చేస్తుంటాడు. భారత్ ముందు పాకిస్తాన్ దేశాన్ని తిడుతుంటాడు. ఉగ్రవాద దేశమంటూ మండిపడుతుంటాడు. ఆ తర్వాత నాలుక మడత పెడుతుంటాడు. పాకిస్తాన్ కు తెర వెనుక సహాయం చేస్తూనే ఉంటాడు. తాజాగా పాకిస్తాన్ సర్వ సైన్యాధ్యక్షుడిని అమెరికాకు ఆహ్వానించాడు శ్వేత దేశ అధిపతి. అంతేకాదు అతనితో లంచ్ కూడా చేశాడు. పాకిస్తాన్ సర్వ సైన్యాధ్యక్షుడిని శ్వేత భవనం దాకా తీసుకెళ్లాడు. క్యాబినెట్ రూంలో వారిద్దరూ ఇవాళ లంచ్ కూడా చేశారు. అయితే ఆ లంచ్ మొత్తం అత్యంత ప్రైవేట్ గా సాగింది. చివరికి ఈ భేటీకి విలేకరులను కూడా ఆహ్వానించలేదు. అంతేకాదు ఈ లంచ్ పూర్తి అయిన తర్వాత అమెరికా స్టేట్ సెక్రటరీ రూబియో, అమెరికా డిఫెన్స్ సెక్రటరీ పీట్ తో మునీర్ భేటీ అయ్యాడు. ఇక ఆపరేషన్ సిందూర్ విషయంలో అనవసరంగా జోక్యం చేసుకున్న ట్రంప్.. ప్రపంచం ముందు గప్పాలు కొట్టాడు. ఆపరేషన్ సిందూర్ ను తానే ఆపివేసినట్టు ప్రచారం చేసుకున్నాడు. ఇక బుధవారం నాడు ట్రంప్, నరేంద్ర మోడీకి ఫోన్ కాల్ చేస్తే.. ఆపరేషన్ సిందూర్ విషయాన్ని ప్రస్తావిస్తే.. ఆ విషయంలో తాము వెనక్కి తగ్గబోమని.. ఆపరేషన్ సిందూర్ కచ్చితంగా కొనసాగుతుందని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. మునీర్ పర్యటన నేపథ్యంలో అమెరికా దేశంలో అతడికి వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం అయ్యాయి. అమెరికాలో స్థిరపడిన పాకిస్తాన్ సొంత దేశస్తులు మునీర్ పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అతడిని పిరికి పందగా వ్యాఖ్యానించారు. అత్యంత అవినీతిపరుడని మండిపడ్డారు. దేశ ప్రజల సొమ్ముతో జల్సాలు చేస్తున్న అంటూ ఆరోపించారు.. దానికి సంబంధించిన వీడియోలను కూడా వారు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు.. ఇక గతంలో పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ అనుచరులు కూడా మునీర్ మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రజల సొమ్మును దోచుకుంటూ, విదేశాలలో దాచుకుంటున్నాడని అతని మీద మండిపడ్డారు. ప్రపంచ దేశాల వద్ద అప్పులు తీసుకొచ్చి.. ప్రజల సంక్షేమం కోసం ఖర్చుపెట్టకుండా.. వాటిని దొడ్డిదారిన ఇతర దేశాలలో దాచుకుంటున్నాడని మునిర్ మీద ఇమ్రాన్ ఖాన్ అనుచరులు ఆరోపణలు చేశారు.. అతడు పాకిస్తాన్ దేశానికి పట్టిన శని అని మండిపడ్డారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడపిల్లను వదిలి వెల్లిన గుర్తుతెలియని వ్యక్తులు

- **చేరదీసి వైద్య పరీక్షలు చేసిన వైద్యులు**
- **చైల్డ్ కేర్ హెూం కు తరలింపు**
- **పిల్లలు లేని వారికి అప్పగించేందుకు అధికారుల సన్నాహాలు**

**కరీంనగర్ జూన్19( వెలుతురు):**
కరీంనగర్ మాతా శిశు ఆసుపత్రిలో ఊయల గదిలో గుర్తు తెలియని వ్యక్తులు పాపను వదిలి వెళ్ళారు. గురువారం తెల్లవారుజామున ఆసుపత్రిలోని ఊయలలో వైద్యసిబ్బంది పసిపాప ఉండడం గమనించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే చేరదీసిన వైద్యులు పాపకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యంగా ఉండడంతో చైల్డ్ కేర్ హెూం కు అప్పగించారు. ఆడపిల్లనో లేక అక్రమ సంబంధంతో కలిగిన సంతానమనో కారణమేదైనా పసిపిల్లలను చెత్తకుప్పలో మురికి కాలువలో పడేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పిల్లలను అనాథలుగా పడేయొద్దని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఊయల కార్యక్రమం ఏర్పాటు చేసింది. గత నెలలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రులో ఊయల గది ఏర్పాటు చేయగా మొట్టమొదటిసారిగా పసి పాప ఆ ఊయలలో పడ్డారు. పసిపిల్లలను కాపాడాలని ఉద్దేశంతో కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాలతో మాతా శిశు ఆసుపత్రిలో గత నెలలో ఊయల గదిని ప్రారంభించామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఉయ్యాలలో పడ్డ పాప ఆరోగ్యంగా ఉండడంతో చైల్డ్ కేర్ హెూం కు అప్పగిస్తున్నామని తెలిపారు. పిల్లలను పోషించలేని స్థితిలో ఉన్నవారు ఊయల లో వేస్తే చేరదీసి పిల్లలు లేని దంపతులకు అప్పగించడం జరుగుతుందని చెప్పారు.

# వృథా నీటి వినయోగంపై ఎందుకీ రాద్ధాంతం

- **కాళేశ్వరానికి నేనెప్పుడైనా అడ్డుపడ్డానా**
- **ఎపి సిఎం చంద్రబాబు నాయుడు**



**అమరావతి,జూన్19( వెలుతురు):**
సముద్రంలో కలిసే వృథా నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసమని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. బనకచర్లపై తెలంగాణ వివాదం చేయడం సరికాదని అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరి నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుకుంటున్నాయని, పోలవరం తప్ప మిగతావన్నీ అనుమతి రాని ప్రాజెక్టులేనని చెప్పారు.'మనం మనం కొట్లాడుకుంటే ఎవరికి లాభం? తెలంగాణపై ఎప్పుడైనా గొడవ పడ్డానా? కృష్ణాలో తక్కువ నీటిపై గొడవ పడితే లాభం లేదు. కొత్త ట్రైబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి. ఏపీ, తెలంగాణ ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుందాం. ఎవరూ ఎవరిపైనా పోరాడాల్సిన అవసరం లేదు. కూర్చుని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయని సూచించారు. గోదావరిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. కృష్ణానదిలో మాత్రమే నీళ్లు తక్కువగా ఉన్నాయి. కొత్త అథారిటీ ఎలా కేటాయిస్తే అలా తీసుకుందాం. కాళేశ్వరం ప్రాజెక్టుకు నేను ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదని చంద్రబాబు అన్నారు. వృథా నీటి విషయంలో గొడవ పడడం ద్వారా ప్రయోజనాలు ఉండవన్నారు.

# రెడ్‌బుక్ తప్ప పేదలను ఆదుకునే చర్యలేవీ

- **ఆడపిల్లల రక్షణకు తీసుకుంటున్న చర్యలు శూన్యం**
- **చంద్రబాబు తీరుపై మండిపడ్డ జగన్**



**అమరావతి, జూన్19( వెలుతురు):**
ఎంత సేపు 'రెడ్ బుక్.. రెడ్ బుక్' తప్ప పేదలకు న్యాయం చేయాలనే ఆలోచన కూటమి ప్రభుత్వానికి కనిపించడం లేదని జగన్ పేర్కొన్నారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో జగన్ మీడియాతో మాట్లాడారు. రామగిరి మండలం ఏడుకుర్రాకులలో తొమ్మిదో తరగతి చదువుతున్న బాలికను 14 మంది టీడీపీ వాళ్లు సామూహిక అత్యాచారాన్ని చేశారు. కనీసం ఫిర్యాదు కూడా ఇవ్వనీయకుండా భయపెట్టింది నిజం కాదా?. తండ్రి లేని ఆ కుటుంబాన్నీ భయపడితే వాళ్లు ఊరు విడిచి వెళ్లింది నిజం కాదా?. ఆ బాలికకు న్యాయం చేసే దమ్ము చంద్రబాబుకు లేదా?. న్యాయం చేయాలనే సిన్సియారిటి ఆయనకు లేదు. అనంతపురం జిల్లాలో ఇంటర్ చదువుతున్న గిరిజన బాలిక కనిపించటం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఆరు రోజుల తర్వాత ఆ పాప శవమై దొరికింది. కుప్పం నియోజకవర్గంలో అప్పు చెల్లించలేదని మహిళను చెట్టుకు కట్టేశారు. ఈ మనిషా ఆడవారి గౌరవం గురించి మాట్లాడేది. ఎంత సేపు రెడ్ బుక్.. రెడ్ బుక్ తప్ప పేదలకు న్యాయం చేయాలనే ఆలోచన ఏది?' అని వైఎస్ జగన్ మండిపడ్డారు. 'ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అన్నాడు.. సూపర్ సెవెన్ అన్నాడు. ప్రతీ కుటుంబంలో మహిళలు తన సొంత కాళ్ల మీద నిలబడాలి. మహిళలు స్వయంగా వాళ్ళ కాళ్ల మీద వాళ్లు నిలబడాలి అని ఆరాట పడ్డాం. మహిళలకు ఎంతో చేసింది ఒక్క వైసీపీ ప్రభుత్వం మాత్రమే. చట్టం చేసి మరీ 50 శాతం పదవులు మహిళలకు ఇచ్చిన ఘనత జగన్‌దని అన్నారు. ఎవరికి మహిళల మీద గౌరవం ఉంది అని అడుగుతున్నా. మంచి చేసినా మాకా.. ఆ ముసుగులో ఇలాంటి పనులు చేసిన ఆయనకా. మహిళలకు అయినా.. పిల్లను ఇచ్చిన మామకు అయినా వెన్నుపోటు పొడవటంతో ఆయనకు ఆయనే సాటి. ఎన్నికల ముందు జగన్ సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోవు.. ఇంకా మెరుగైన కార్యక్రమాలు చేపట్టి ముందుకు తీసుకెళ్తా అని చెప్పిన చంద్రబాబు.. చూ మంతర్ అంటూ సూపర్ సిక్స్ మొత్తం చేసేసా అని చెబుతున్నారు. ఎవరైనా సూపర్ సిక్స్ అని అడిగితే నీ నాలుక మందం అని బెదిరిస్తున్నారు. నిరుద్యోగ యువతకు ఏడాదికి 36 వేలు ఇస్తామని చెప్పారు.. ఎంత ఇచ్చారు. ఒక్కరికి ఇచ్చిన పాపాన పోలేదు. 18 ఏళ్లు నిండిన మహిళకు ఆడబిడ్డ నిధి ఇస్తామన్నారు.. 2.10 కోట్ల మంది మహిళలు ఓటర్లుగా ఉన్నారు. 60 ఏళ్లు నిండిన వాళ్లను తీసేస్తే 1.80 కోట్ల మంది ఉన్నారు. ఇప్పుడు మళ్ళీ పీ4 అని కొత్త డ్రామా ఆడుతున్నారు. 1.59 కోట్ల మందికి దీపం గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వాలి అంటే 4109 కోట్లు ఖర్చు అవుతుంది. దీనికి టికీ ఏడాది బ్జడెట్ కేటాయింపు 860 కోట్లు. మరి చెప్పిన మాటలు మొత్తం మోసం కాదా అని అడుగుతున్నా' అని జగన్ ప్రశ్నించారు. 'మహిళలకు ఉచిత బస్సు అన్నిటికన్నా సులభం. రాష్ట్రంలో మహిళలు మొత్తం ఎదురుచూస్తున్నారు. సంవత్సరం అయ్యింది, పండుగల పేర్లు మారుతున్నాయి. అధ్యయనం కోసం ఎక్కడికో వెళ్ళాల్సిన పనేముంది.. ఆర్టీసీకి డబ్బులు ఇస్తే చాలు. ఎవరికి కావలసిన వాళ్ళు అక్కడకు వెళ్ళి చూసి వస్తారు. 50 ఏళ్లకు పెన్షన్ అన్నారు.. రాష్ట్రంలో 20 లక్షల మంది అర్హులు ఉన్నారు. మొదటి సంవత్సరం ఎవరికీ ఇవ్వలేదు.. రెండవ ఏడాది వచ్చింది. ఇచ్చే పెన్షన్లు కూడా తగ్గించేశారు. ఎన్నికల తర్వాత ఐదు లక్షల పెన్షన్లు తీసేసారు. ఒక్కటి కొత్తది ఇవ్వకపోగా ఐదు లక్షల పెన్షన్లు తీసేసారు. ప్రధాని పీఎం కిసాన్తో సంబంధం లేకుండా రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేలు ఇస్తా అన్నాడు. గత ఏడాది ఒక్కరికి కూడా రూపాయి ఇవ్వలేదు.. ఇది మోసం కాదా? అని ప్రశ్నించారు. . రాష్ట్రంలో 10,716 కోట్లు ఇవ్వాల్సింది ఎగగొట్టారు. తల్లికి వందనం పేరిట తల్లులకు వంచన చేస్తున్నారు. ప్రతీ విద్యార్థికి ఎలాంటి షరతులు లేకుండా ఒక్కొక్కరికీ 15 వేలు ఇస్తా అన్నాడు. ఆంక్షలు లేవు.. కటింగ్ లు లేవని చెప్పారు. వీళ్ళందరికి ఇవ్వాలంటే 13 వేల కోట్లు కావాలి.. ఇస్తానంటున్నది 8 వేల కోట్లు. దాదాపుగా 30 లక్షల మందికి కోత పడుతుంది' అని జగన్ చెప్పారు.


# 80 లక్షల బంగారం ఏం చేశాడో తెలుసా





**గాంధీనగర్, జూన్19( వెలుతురు):**
డబ్బు కోసం అయిన వాళ్లను అంతం చేస్తున్న రోజులు ఇవి. ఆస్తుల కోసం అడ్డగోలు పనులు చేస్తున్న దారుణమైన దినాలు ఇవి. ఇలాంటి రోజుల్లో ఇతడు ఒకరకంగా బంగారం అని చెప్పుకోవచ్చు. ఇతర వ్యక్తిత్వం స్వర్ణ సమానం అని భావించవచ్చు. మనుషుల మధ్య మానవత్వం కనుమరుగవుతోంది. బంధాలు, అనుబంధాలు మాయమవుతున్నాయి. అవసరాలు మాత్రమే కీలక పాత్ర పోషిస్తున్నాయి. అవసరాలు మనుషులను ఎంత దాకైనా తీసుకెళ్తున్నాయి. అందువల్లే మానవ సంబంధాలు "మనీ" బంధాలుగా మారిపోతున్నాయి. అయితే అప్పుడప్పుడు కొందరి రూపంలో మానవత్వం పరిమళిస్తూనే ఉంది. గంజాయి వనంలో తులసి మొక్క లాగా కనిపిస్తూనే ఉంది. అలాంటిదే ఈ సంఘటన కూడా.. వాస్తవానికి కళ్ళ ముందు 70 తులాల బంగారం ఉన్నప్పటికీ.. ఇతడు ఏమాత్రం పట్టించుకోలేదు. పైగా దానిని చేరాల్సిన చోటుకు చేర్చాడు. మనిషిగా.. మానవత్వం ఉన్న వ్యక్తిగా 100 మెట్లు పైకి ఎక్కాడు. ఇటీవల ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ఈ దారుణంలో దాదాపు 200 మందికి పైగా దుర్మరణం చెందారు. ఇప్పటికీ మృతదేహాలను సంబంధిత అధికారులు వారి బంధువులకు అందిస్తూనే ఉన్నారు. అయితే ఈ దారుణం జరిగిన పరిసర ప్రాంతంలో మృతులకు సంబంధించిన ఆభరణాలు, ఇతర వస్తువులు పడిపోయాయి. భారీగా విస్ఫోటనం జరగడంతో అవన్నీ కూడా దూర ప్రాంతాల్లో పడిపోయాయి.. అయితే అవి అధికారుల కంటపడలేదు. మృతుల కుటుంబ సభ్యులకు దొరకలేదు. అయితే వాటన్నింటినీ ఓ వ్యక్తి సేకరించాడు. పది రూపాయల నోటు రోడ్డు మీద కనపడగానే జేబులో వేసుకొని ఈ రోజుల్లో.. విమాన ప్రమాద స్థలంలో ఏకంగా 70 తులాల బంగారం స్వయంగా సేకరించి.. పోలీసులకు అప్పగించాడు ఆ మహానుభావుడు.. ఆ బంగారం విలువ దాదాపు ఇప్పటి బహిరంగ మార్కెట్ ప్రకారం 80 లక్షల వరకు ఉంటుంది. అయినప్పటికీ అతడు ఏమాత్రం ఆ బంగారం కోసం ఆశపడకుండా వెంటనే అధికారులకు అప్పగించాడు. అయితే అతడి పేరు గాని, వివరాలు గాని బయటపడలేదు. మరోవైపు అతనికి సంబంధించి జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి.. ఈ రోజుల్లో డబ్బుకు మాత్రమే ప్రయారిటీ ఇచ్చి.. మనుషులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అలాంటిది చనిపోయిన వారు ఎవరో తెలియదు.. వారితో ఎటువంటి సంబంధమూ లేదు. అయినప్పటికీ అతడు తీవ్రంగా ప్రయాసపడ్డాడు. సుధీర ప్రాంతాలలో ఉన్న వస్తువులను సేకరించాడు. ఇందులో బంగారం కూడా ఉంది. ఆ బంగారం మొత్తం 70 తులాల వరకు ఉంటుంది. ఇప్పటి బహిరంగ మార్కెట్లో దాని విలువ 80 లక్షల వరకు ఉంటుంది. అయినప్పటికీ ఆ వ్యక్తి ఏమాత్రం ఆశపడకుండా.. ఆ బంగారం మొత్తాన్ని సంబంధిత అధికారులకు ఇచ్చాడు. బాధిత కుటుంబ సభ్యులకు దానిని చేరవేయాలని అతడు కోరాడు.. అతడు చేసిన పనిని అధికారులు అభినందించారు. మానవత్వాన్ని బతికించావని భుజం తట్టారు. ఈ ప్రమాదం జరిగిన తర్వాత కేవలం మృతదేహాల కోసమే అధికారులు ప్రయత్నాలు చేశారు. అంతేతప్ప మృతులు ధరించిన వస్తువులను సేకరించే పని మాత్రం చేపట్టలేకపోయారు. అయితే ఇప్పటికి కూడా అధికారులు ఆదేశాగా ఆలోచన చేయలేదు. అయితే ఆ వ్యక్తి మాత్రం మృతుల కుటుంబ సభ్యుల వస్తువులను సేకరించే పనిలోపడ్డాడు. తను సేకరించిన వస్తువులను మొత్తం అధికారులకు అందించాడు.. అంతేకాదు అవన్నీ క రీడా మృతుల కుటుంబ సభ్యులకు ఇవ్వాలని వారిని కోరాడు..

# భూతల స్వర్గానికి మంచి రోజులు



**శ్రీనగర్, జూన్19( వెలుతురు):**
జమ్మూ కాశ్మీర్.. భూతల స్వర్గం.. పూర్తిగా భారత్ అధీనంలో ఉన్న జమ్మూ కశ్మీర్‌లో పాకిస్తాన్ తరచూ చిచ్చుపెడుతూ విడదీయాలని చూస్తోంది. ఇక దేశ విభజన సమయంలో జరిగిన ఒప్పందం ప్రకారం.. మొన్నటి వరకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 365 ప్రకారం.. జమ్మూ కశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి అమలైంది. అయితే మోదీ ప్రభుత్వం ఐదేళ్ల క్రితం దీనిని రద్దు చేశారు. దీంతో జమ్మూ కాశ్వీర్ ఇప్పుడు పూర్తిగా భారత్‌తో భాగమైంది. ముస్లిం రాష్ట్రమైన జమ్మూ కాశ్మీర్‌లో మొదటి నుంచి అడ్మినిస్ట్రేషన్ కూడా ముస్లింల చేతుల్లోనే ఉంటుంది. అధికారులు, పాలకులు అంతా ముస్లింలే ఉంటున్నారు. ఒకరిద్దరు హిందూ అధికారులు వచ్చినా.. వారికి నామమాత్రపు శాఖలతో సరిపెడతారు. అయితే 75 ఏళ్ల జమ్మూ కశ్మీర్ చరిత్రలో తొలిసారిగా ఓ పండిట్ డిప్యూటీ కమిషనర్‌గా నియమితులయ్యారు. ఈ నియామకం కాశ్మీరీ పండిట్ల సామాజిక, రాజకీయ పునరాగమనానికి ఒక సంకేతంగా నిలుస్తుంది. కాశ్మీరీ పండిట్లు 1990లలో ఉగ్రవాదం, హింసాత్మక ఘటనల కారణంగా కాశ్మీర్ లోయ నుంచి వలస వెళ్లవలసి వచ్చిన సమాజం. దశాబ్దాల తర్వాత, ఆర్టికల్ 370 రద్దు (2019) తర్వాత, కాశ్మీరీ పండిట్ల పునరావాసం, రాజకీయ, పరిపాలనా పాత్రలలో వారి భాగస్వామ్యం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. శ్రీనగర్ డిప్యూటీ కమిషనర్‌గా కాశ్మీరీ పండిట్ నియామకం ఈ దిశలో ఒక మైలురాయి. ఈ నియామకం కాశ్మీరీ పండిట్లకు చెందిన ఒక అధికారి శ్రీనగర్ వంటి కీలక పరిపాలనా పదవిని చేపట్టడం ద్వారా సమాజంలో విశ్వాసాన్ని పెంపొందించే అవకాశం ఉంది. ఇది జమ్మూ కాశ్మీర్‌లో సామాజిక సమైక్యత మరియు శాంతిని పునరుద్ధరించే ప్రయత్నాలకు ఊతం ఇస్తుంది.

శ్రీనగర్ డిప్యూటీ కమిషనర్‌గా కాశ్మీరీ పండిట్ నియమితులవడం కేవలం పరిపాలనా నిర్ణయం మాత్రమే కాదు, ఇది రాజకీయ, సామాజిక సందేశాన్ని కూడా అందిస్తుంది. ఈ సంఘటన ఈ క్రింది అంశాలను సూచిస్తుంది.

పునరావాసం, ఆమోదం: కాశ్మీరీ పండిట్లను తిరిగి లోయలో స్థిరపరచడం, వారిని పరిపాలనలో భాగస్వాములను చేయడం ద్వారా, కేంద్ర ప్రభుత్వం వారి సామాజిక ఆమోదాన్ని పెంచే ప్రయత్నం చేస్తోంది.

విశ్వాస నిర్మాణం: ఈ నియామకం కాశ్మీరీ పండిట్లలో విశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, ఇతర సమాజాలతో సామరస్యాన్ని ప్రోత్సహిస్తుంది. శ్రీనగర్ వంటి రాజకీయంగా సున్నితమైన ప్రాంతంలో ఈ నిర్ణయం ఒక సానుకూల సంకేతం. పరిపాలనలో వైవిధ్యం: కాశ్మీరీ పండిట్లకు ఉన్నత స్థాయి పరిపాలనా పదవులలో అవకాశాలు కల్పించడం ద్వారా, ప్రభుత్వం వైవిధ్యమైన పరిపాలనా వ్యవస్థను నిర్మించే దిశగా అడుగులు వేస్తోంది.

**కాశ్మీర్‌పై ప్రభావం**

ఈ నియామకం జమ్మూ కాశ్మీర్‌లో రాజకీయ, సామాజిక డైనమిక్స్‌పై గణనీయమైన ప్రభావం చూపనుంది. సామాజిక సమైక్యత: కాశ్మీరీ పండిట్లు, ఇతర సమాజాల మధ్య దశాబ్దాలుగా ఉన్న అంతరాన్ని తగ్గించడంలో ఈ నియామకం సహాయపడవచ్చు. శ్రీనగర్‌లో కాశ్మీరీ పండిట్ డిప్యూటీ కమిషనర్‌గా ఉండటం స్థానిక సమాజంలో విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. రాజకీయ సందేశం: ఆర్టికల్ 370 రద్దు తర్వాత, కాశ్మీర్‌లో కేంద్ర ప్రభుత్వం ఏకీకరణ, అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది. ఈ నియామకం ఆ దిశలో ఒక స్పష్టమైన సందేశాన్ని అందిస్తుంది. పునరావాస ప్రయత్నాలకు ఊతం: కాశ్మీరీ పండిట్ల పునరావాసం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఈ నియామకం ఒక ఉదాహరణగా నిలుస్తుంది. ఇది ఇతర కాశ్మీరీ పండిట్లను తిరిగి లోయలో స్థిరపడేందుకు ప్రోత్సహిస్తుంది.

**భవిష్యత్తు అవకాశాలు..**

ఈ నియామకం కాశ్మీర్‌లో సానుకూల మార్పులకు దారితీసినప్పటికీ, కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. స్థానిక వ్యతిరేకత: శ్రీనగర్ వంటి సున్నితమైన ప్రాంతంలో కాశ్మీరీ పండిట్ డిప్యూటీ కమిషనర్‌గా నియమితులవడం కొంతమంది స్థానికుల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొనవచ్చు. ఈ సవాలును అధిగమించడానికి సమర్థవంతమైన దౌత్యం మరియు సమాజంతో సంప్రదింపులు అవసరం. భద్రతా ఆందోళనలు: కాశ్మీరీ పండిట్లు గతంలో హింసను ఎదుర్కొన్న నేపథ్యంలో, ఈ అధికారికి తగిన భద్రత కల్పించడం కీలకం. సుస్థిర పునరావాసం: ఈ నియామకం ఒక సానుకూల సంకేతం అయినప్పటికీ, కాశ్మీరీ పండిట్ల పునరావాసం కోసం దీర్ఘకాలిక ప్రణాళికలు మరియు సమగ్ర విధానం అవసరం. ఈ నియామకం భవిష్యత్తులో కాశ్మీరీ పండిట్లకు మరిన్ని అవకాశాలను తెరవగలదు. ఇది రాజకీయ, పరిపాలనా, సామాజిక రంగాలలో వారి భాగస్వామ్యాన్ని పెంచడానికి దోహదపడుతుంది.

# 21న కన్నప్ప ప్రీ రిలీజ్ ఈవెంట్

## ప్రభాస్ వస్తాడా అన్నదే ప్రశ్న

మంచు విష్ణు హీరోగా, ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పౌరాణిక చిత్రం 'కన్నప్ప'. జూన్ 27న విడుదల కాబోతున్న ఈ భారీ చిత్రంలో పలువురు స్టార్ అందరు భాగం అవుతున్నారు. కానీ ప్రేక్షకులను థియేటర్లకు రపించేది మాత్రం ప్రభాస్ ఒక్కరే అన్నది ఇండస్ట్రీలో స్పష్టంగా వినిపిస్తున్న మాట. ఈ విషయాన్ని విష్ణు కూడా బాగా తెలుసుకున్నారు. అందుకే సినిమా ట్రైలర్‌లో ప్రభాస్‌కి ఎక్కువ స్క్రీన్ స్పేస్ ఇచ్చేలా ప్లాన్ చేశారు. ఈ చిత్రంలో ప్రభాస్ పాత్ర సుమారు అరగంట పాటు ఉండనుందని, ఇది తన కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచే సినిమా అవుతుందని ప్రభాస్ కూడా ఇప్పటికే పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. అయితే తాజాగా ఈ మూవీ ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు సంబంధించిన వార్త వైరల్ అవుతుంది. జూన్ 21న హైదరాబాద్‌లో సాయంత్రం 6 గంటలకు ఈ ప్రీ-రిలీజ్ వేడుక ఘనంగా జరగనుంది. ఇందులో నటించిన స్టార్ అందరితో పాటు మిగతా టీమ్ మొత్తం హాజరు కానుంది. కానీ ప్రభాస్ హాజరవుతాడా? అన్నది పెద్ద ప్రశ్నగా మారింది. ఇక ప్రభాస్ కూడా హాజరైతే ఈ ఈవెంట్‌కి మరింత జోష్ వస్తుందని అందరూ ఆశిస్తున్నారు. ఇప్పటికే మోహన్ బాబు వ్యక్తిగతంగా ఫోన్ చేసి ప్రభాస్‌ను ఆహ్వానించాడట. మరి చూదాం డార్లింగ్ వస్తారో రారో..




# నేరుగా ఓటిటిలోకి ఉప్పుకప్పురంబు

ఇండస్ట్రీలో కొన్ని కలయికలను అసలు ఎవరూ ఊహించలేం. అలాంటి కలయికల్లో ఒకటి సుహాస్, కీర్తి సురేష్ . వీరిద్దరి కాంబోలో 'ఉప్పు కప్పురంబు' అనే సినిమా తేరకెక్కిన్న సంగతి తెలిసిందే. అని. ఐ. వి శశి దర్శకత్వంలో ఈ సినిమాకు వసంత్ మరళీ కృష్ణ కథ అందించగా, ఎల్లనార్ ఫిల్మ్స్ ప్రై. లి బ్యానర్ పై రాధికా లావు నిర్మిస్తున్నారు. 90ల బ్యాక్ డ్రాప్ లో రూపొందిన ఈ సినిమాలో సెటైర్, కామెడీతో పాటూ ఓ సామాజిక సమస్య గురించి కూడా ప్రస్తావించినట్టు మేకర్స్ తెలిపారు. ఈ సినిమా ఆహ్లాదకరంగా, సెటైరికల్ గా ఉంటూనే ఆడియన్స్ ను ఎంతో ఆలోచింపచేసేదిగా ఉండనుందట.కాగా ఈ చిత్రం థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీలో రిలీజ్ కానుంది. ఇప్పటికే ఓటీటీ రిలీజ్ డేట్‌ను కూడా అనౌన్స్ చేశారు మేకర్స్ .. 'ఉప్పు కప్పురంబు' సినిమా జులై 4 నుంచి ప్రపంచ వ్యాప్తంగా 240కు పైగా దేశాల్లో ప్రైమ్ వీడియోలో స్పెషల్ గా ప్రీమియర్ కానున్నట్టు తెలిపారు. తెలుగులో రిలీజ్ కానున్న ఈ సినిమా తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో డబ్బింగ్ తో అందుబాటులోకి రానుంది. అయితే ఇప్పటికే టీజర్ ఆకట్టుకోగా.. తాజాగా ఈ మూవీ ట్రైలర్ కూడా రిలీజ్ చేశారు. కాగా ట్రైలర్ గనుక పరిశీలిస్తే.. ఊరి స్మశానంలో ఇంకా కేవలం నలుగురికి మాత్రమో చోటు ఉంటుంది. ఊరి పెద్దగా అధికారంలోకి వచ్చిన కీర్తి సురేష్ దాని ఎలా సాల్వ్ చేసింది? అనేది స్టోరి. కాగా విలేజ్ డ్రాప్ లో పూర్తి ఎంటర్ టైనింగ్ మూవీ గా వస్తున్న ఈ మూవీలో కీర్తి లుక్ మొత్తం మార్చేసింది. చాలా రోజులకు బాబుమోహన్ మంచి కం బ్యాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది. సుహాస్ కూడా మంచి కామెడీ టైమింగ్ తో ఆకట్టుకున్నారు. టోటల్ గా ట్రైలర్ మాత్రం కాస్త కన్ఫ్యూజన్ గాను ఇటు ఎంట్టంల్గ÷నింగ్ గాను ఆకట్టుకుంది.





# థగ్ లైఫ్ రిలీజ్ చేయాల్సిందే.. కర్నాటకకు సుప్రీంకోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ: కమల్‌హాసన్ నటించిన థగ్ లైఫ్ సినిమాను కర్నాటకలో రిలీజ్ చేయాల్సిందే అని, అది ప్రభుత్వ బాధ్యత అని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్‌ను రిలీజ్ చేయాల్సిన బాధ్యత రాష్ట్రానిదే అని కోర్టు చెప్పింది. సినిమా రిలీజ్‌ను అడ్డుకుంటామని బెదిరిస్తున్న వారిని నియంత్రించాలని, దీనిపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని సుప్రీంకోర్టు తెలిపింది. జస్టిస్ ఉజ్జల్ భుయాన్, మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. తమిళం నుంచే కన్నడ భాష పుట్టినట్లు ఫిల్మ్ స్టార్ కమల్‌హాసన్ ఇటీవల వ్యాఖ్యలు చేయడంతో వివాదం మొదలైంది. దీంతో అతను నటించిన థగ్‌లైఫ్ సినిమాను కర్నాటకలో రిలీజ్ చేయకుండా అడ్డుకున్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ కమల్‌హాసన్ కోర్టును ఆశ్రయించారు. సుప్రీం చివాట్లతో దిగివచ్చిన కర్నాటక ప్రభుత్వం నిరసనకారులపై చర్యలు తీసుకోనున్నట్లు చెప్పింది. సినిమా రిలీజ్‌ను అడ్డుకుంటున్నవారికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. సుప్రీం తీర్పుతో సంతృప్తి చెందానని, కేసును మూసివేస్తున్నట్లు కమల్ తెలిపారు. కేసు వాదనల సమయంలో కర్నాటక సర్కారు ఇచ్చిన హామీలను ధర్మాసనం ఆలకించింది. ఒకవేళ ఎవరైనా సినిమాను అడ్డుకుంటే వారిపై కర్నాటక సర్కారు తీవ్ర చర్యలు తీసుకుంటుందని సుప్రీం తెలిపింది. ఒకవేళ థగ్‌లైఫ్ సినిమా రిలీజైతే .. థియేటర్లకు రక్షణ కల్పించనున్నట్లు కర్నాటక ప్రభుత్వం కోర్టు చెప్పింది. జూన్ 5వ తేదీన థగ్‌లైఫ్ సినిమా రిలీజ్ కావాల్సి ఉంది. కానీ వివాదం వల్ల కర్నాటకలో ఆ ఫిల్మ్‌ను బ్యాన్ చేశారు.

# 8 వసంతాలతో లక్ పరీక్షించుకోనున్న కేరళ కుట్టి

మలయాళ ఇండస్ట్రీ నుండి ఎంతో మంది ముద్దుగుమ్మలు టాలీవుడ్‌లో తమ లక్ పరీక్షించుకునేందుకు వస్తుంటారు. అలా వచ్చిన మరో ముద్దుగుమ్మ అనంతిక సనిల్ కుమార్. 15 ఏళ్లకే యాక్టింగ్ కెరీర్‌లోకి అడుగుపెట్టింది ఈ కేరళ కుట్టీ. బేసికల్లీ క్లాసిక్ డ్యాన్సర్. యాక్టింగ్ పై ప్యాషన్‌తో నటనవైపు అడుగులేసిన అనంతిక రాజమండ్రి రోజ్ మిల్క్ చిత్రంతో టాలీవుడ్ తెరంగేట్రం చేసింది. మ్యాడ్‌లో నార్నే నితిన్‌కు జోడీగా నటించి బ్లాక్ బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. కానీ ఆ ఆనందాన్ని మిగల్చేదు తమిళ ఇండస్ట్రీ. కోలీవుడ్‌లో నటించిన రెండు చిత్రాలు రైడ్, లాల్ సలామ్ బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడ్డాయి. దీంతో కెరీర్ డైలామాలో పడిపోతున్న టైంలో వచ్చిందే 8 వసంతాలు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న 8 వసంతాలు మరికొన్ని గంటల్లో టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించబోతోంది. పొయెటిక్, ఫీల్ గుడ్ మూవీగా తీసుకు వస్తున్న ఈ సినిమా కథ ఆమె చుట్టూనే తిరుగుతోంది. అయితే కుబేరకు పోటీగా రాబోతుంది. స్టార్ హీరోలకే థియేటర్లకు రావడం కష్టమౌతున్న ఈ టైంలో ఓ ఉమెన్ సెంట్రిక్ అండ్ లవ్ స్టోరీతో వస్తున్నసినిమా కోసం థియేటర్లకు వస్తారా అన్న డౌట్ వస్తోంది.



# రైతు కూడబెట్టిన 2లక్షల బుగ్గిపై ప్రస్తావన


## కుబేర ప్రమోషన్లలో శేఖర్ కమ్ముల

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం కుబేర. తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. పాన్ ఇండియా వైడ్‌గా ఈ చిత్రం జూన్ 20న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు దర్శకుడు శేఖర్ కమ్ముల. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న ఆయన 2021లో జరిగిన ఒక సంఘటన గురించి పంచుకున్నాడు. కూతురి పెళ్లి కోసం ఒక రైతు 2 లక్షలు దాచుకోగా.. ఆ డబ్బు మంటల్లో కాలిపోతే శేఖర్ కమ్ముల అతడికి ఆర్థిక సహాయాన్ని అందించాడు. విషయం గురించి తాజాగా మాట్లాడుతూ.. కూతురి పెళ్లి కోసం ఓ రైతు దాచుకున్న డబ్బు కాలిపోయిందని తెలిసి నా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. ఎంతో కష్టపడి సంపాదించిన ఆ డబ్బు అలా కాలిపోవడం నన్ను తీవ్రంగా కలిచివేసింది. బాగా డబ్బున్నవాడికి నోట్ల కట్టలు మంటల్లో కాలిపోతే కేవలం బాధేస్తుంది, అలాంటిది ఒక పేద రైతు కష్టపడి సంపాదించిన డబ్బు అలా కాలిపోతే అతడి బాధేంటే అర్థం చేసుకోనవసరం లేదు. అతడి కష్టం ఇలా వృథా అవ్వడం నా మనసును బాగా కదిలించింది. అందుకే ఆ రైతుకు నా వంతు సహాయంగా రూ.2లక్షలు పంపించాను. అంటూ శేఖర్ చెప్పుకోచ్చాడు. అసలు ఏం జరిగిందంటే.. 2021లో సూర్యాపేట జిల్లా, మునగాల మండలం, నేలమర్రికి చెందిన కప్పల లక్ష్మయ్య అనే రైతు పూరిల్లు అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. ఈ ఘటనలో ఆయన తన కూతురు పెళ్లి కోసం బీరువాలో దాచుకున్న 2 లక్షల రూపాయల నగదు మంటల్లో కాలిపోయాయి. అయితే ఈ విషయం తెలుసుకున్న దర్శకుడు శేఖర్ కమ్ముల చలించిపోయారు. వెంటనే స్పందించి, లక్ష్మయ్య కుటుంబానికి అండగా నిలిచారు. నేరుగా రైతు బ్యాంక్ ఖాతాకు రూ. 2 లక్షల ఆర్థిక సహాయాన్ని పంపించారు. అంతేకాకుండా, లక్ష్మయ్య కుటుంబంతో స్వయంగా మాట్లాడి, అవసరమైతే మరింత సాయం చేస్తానని హామీ ఇచ్చారు. ముందుగా కూతురి పెళ్లిని మంచిగా, సంతోషంగా జరిపించాలని కోరారు.




# పెద్ది సినిమా నుంచి మరో లుక్ విడుదల

రామ్ చరణ్ హీరోగా, జాన్వీ కపూర్ హీరోయిన్‌గా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం 'పెద్ది'. ఇప్పటికే భారీ హైప్‌ను సెట్ చేసుకున్న ఈ ప్రాజెక్ట్ లో చాలామంది క్రేజీ స్టార్‌లు భాగమవుతున్నారు. వారిలో ఓటిటిలో సంచలనంగా నిలిచిన 'మిర్జాపూర్' సిరీస్ ఫేమ్.. మున్నా భయ్యా అంటేనే గుర్తుకు వచ్చే దివ్యేంద్ర శర్మ కూడా ఉన్నారు. ఈ సినిమాలో దివ్యేంద్ర శర్మ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇటీవల విడుదలైన అతడి ఫస్ట్ లుక్ పోస్టర్ మంచి స్పందన రాబట్టింది. తాజాగా మేకర్స్ మున్నా భయ్యా పుట్టినరోజు సందర్భంగా మరో స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో దివ్యేంద్ర క్రికెట్ బాల్ పట్టుకుని మాస్ లుక్‌లో పవర్‌ఫుల్ అవతారంలో కనిపిస్తున్నాడు. కాగా అతను ఈ సినిమాలో 'రామ్ బుజ్జి' అనే పాత్రలో కనిపించనున్నారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికి ఈ పోస్టర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతుండగా ఫ్యాన్స్‌లో హైప్ పెంచేస్తోంది. ఈ భారీ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. వృద్ధి సినిమాస్ నిర్మాణం వహిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న గ్రాండ్‌గా విడుదల కానుంది.



## పోలీస్ ఆంక్షల ధిక్కరణ..బారికేడ్ల తొలగింపు

- పోలీసు విధులకు ఆటంకం కలిగించిన అంబటి
- సత్తెనపల్లి రూరల్ పోలీసుల కేసు నమోదు
- రెచ్చగొట్టేలా ప్లకార్డుల ప్రదర్శించిన వారిపైనా కేసు

**గుంటూరు,జూన్19( వెలుతురు):**






వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు పై సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ సీఎం జగన్ పర్యటన సందర్భంగా కొర్రపాడు వద్ద అంబటి తన సోదరుడు మురళితో కలిసి పోలీస్ ఆంక్షలను ధిక్కరించారు. బారికేడ్లు తోసేసి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వారించిన పోలీసులను కూడా అంబటి నెట్టివేశారు. విధులకు ఆటంకం కలిగించి దాడి చేశారంటూ వివిధ సెక్షన్ల కింద పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. జగన్ బుధవారం సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో వైకాపా కార్యకర్త నాగమల్లేశ్వరరావు విగ్రహావిష్కరణకు హాజరయ్యారు. ఆయన ర్యాలీ గుంటూరు, నల్లపాడు, మేడికొండూరు మీదుగా పల్నాడు జిల్లా వరకు సాగింది. గుంటూరు, పల్నాడు జిల్లాల సరిహద్దు ప్రాంతం కొర్రపాడు శివారులోని ఒక పెట్రోల్ బంకు వద్ద పోలీసులు చెక్‌పోస్టు ఏర్పాటుచేశారు. జగన్ వాహనంతో పాటు మరికొన్ని ముందుకెళ్లగా.. రద్దీని నియంత్రించేందుకు వెనుక ఉన్న వాహనాలను పోలీసులు ఆపారు. మాజీమంత్రి అంబటి రాంబాబు అక్కడికి వచ్చి.. వాహనాలను ఎందుకు ఆపారని, వెంటనే పంపాలని పోలీసులతో వాదనకు దిగారు. వాహనాల సంఖ్య ఎక్కువగా ఉందని, ఏటుకూరు వద్ద ప్రమాదంలో ఓ వ్యక్తి చనిపోయినందున జగన్ కాన్వాయ్‌కు ఇబ్బంది కలగకూడదనే వాహనాల్ని ఆపామని పోలీసులు వివరించినా వినిపించుకోలేదు. పోలీసులతో వాగ్వాదానికి దిగిన అంబటి.. ఓ దశలో తన సోదరుడు మురళితో కలిసి రోడ్డుపై అడ్డుగా పెట్టిన బారికేడ్లు నెట్టేశారు. అడ్డుచెప్పిన పోలీసులపై నోరు పారేసుకుని వారిపైకి దూసుకెళ్లారు. జగన్ రెంటపాళ్ల పర్యటనలో నిబంధనలు ఉల్లంఘించడంపై సత్తెనపల్లి పట్టణ పోలీసులు కేసులు నమోదు చేశారు. వైకాపా నేత, నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సత్తెనపల్లి వైకాపా ఇన్‌ఛార్జ్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డితో పాటు మరికొందరిపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే వివాదాస్పద ప్లకార్డులు ప్రదర్శించిన వైకాపా కార్యకర్తను పోలీసులు అరెస్టు చేశారు. పల్నాడు జిల్లా రెంటపాళ్లలో జగన్ పర్యటనలో రవితేజ అనే కార్యకర్త వీటిని ప్రదర్శించాడు. దీంతో 88 తాళ్లూరు గ్రామానికి చెందిన అతడిని అరెస్టు చేశారు. సత్తెనపల్లి తెదేపా నాయకులు, తెలుగు మహిళల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. నకరికల్లు పోలీసు స్టేషన్‌లో పోలీసులు రవితేజను ప్రశ్నిస్తున్నారు. వైకాపా అధ్యక్షుడు జగన్ బుధవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లె నియోజకవర్గంలోని రెంటపాళ్లకు వెళ్లినప్పుడు వైకాపా శ్రేణులు ప్రజలను భీతావహుల్ని చేసే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఫ్లెక్సీలను ప్రదర్శించారు. నినాదాలు చేశారు. జగన్ ఇటీవల రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా వైకాపా శ్రేణులు ఇలాగే చెలరేగిపోతున్నాయి.

## మన సంస్కృతిని మన భాషలోనే అర్థం చేసుకోగలం

- విదేశీ బాషలను దూరం పెట్టే రోజులూ వస్తాయి
- పుస్తకావిష్కరణ కార్యక్రమంలో అమిత్ షా వ్యాఖ్య



**న్యూఢిల్లీ,జూన్19( వెలుతురు):**

మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మాతృభాషలోనే దీనిని అర్థం చేసుకోగలమని అన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనుగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్ షా ఈ విధంగా మాట్లాడారు. ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి మూలాలు. మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందుకోసం ప్రయత్నం చేయాలని అమిత్ షా పిలుపునిచ్చారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. మన దేశంతోపాటు ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. కేంద్ర సర్వీసు ఉద్యోగులకు ఇచ్చే శిక్షణలో మార్పు ఎంతో అవసరమని అన్నారు.

## ముంబైని ముంచెత్తిన భారీ వర్షం



**ముంబయి,జూన్19( వెలుతురు):**

మహారాష్ట్ర రాజధాని ముంబయిలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. రోడ్లన్నీ జలమయంగా మారాయి. రోడ్లపై నీరు చేరడంతో వాహనాలు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. భారీ వర్షం కురుస్తుండడంతో ప్రజలు ఎవరు బయటకు రావడంలేదు. వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. బుధవారం సాయంత్రం నుండి ఇప్పటివరకు 200 మి.మీ. వర్షపాతం నమోదైందని వెల్లడించింది. ముంబయి, పరిసర ప్రాంతాలకు ఐఎండి ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అత్యవసరమయితే తప్ప బయటకు రావద్దని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతుండడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రజలు అధికారిక సూచనలను పాటించడంతో పాటు అపోహలకు లోనుకావొద్దని హెచ్చరికలు జారీ చేశారు.

## ప్రియుడితో హోటల్‌లో భార్య శృంగారం

- భర్త రావడంతో గది నుంచి దూకి పారిపోయిన భార్య

**లక్నో,జూన్19( వెలుతురు):**

హోటల్ రూమ్‌లో ప్రియుడితో ఉండగా భర్త రావడంతో భార్య భవనం పైనుంచి కిందికి దూకి పారిపోయింది. ఈ సంఘటన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం బాగ్‌పత్ జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బడౌత్ పట్టణంలో శోభిత్ అనే వ్యక్తి తన ప్రియురాలుతో కలిసి హోటల్ రూమ్‌కు వచ్చాడు. అదే సమయంలో హోటల్‌కు భర్త రావడంతో భార్య గమనించింది. హోటల్ భవన పైనుంచి దూకి పారిపోయింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భార్య, ఆమె ప్రియుడితో తనకు ప్రాణహాని ఉందని స్థానిక పోలీస్ స్టేషన్‌లో భర్త ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని భార్యకు కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ఈ దంపతులకు 2019లో వివాహం జరగగా ఒక కుమారుడు ఉన్నాడు.

## తిరుమలలో ఆర్టీసీ ఉచిత బస్సులు

- ప్రారంభించిన టిటిడి అదనపు ఇవో వెంకయ్య చౌదరి


**తిరుమల,జూన్19(వెలుతురు):**



తిరుమలలో శ్రీవారి రథాలకు తోడు ఉచితంగా ఆర్టీసీ బస్సులను నడుపనుంది. భక్తులను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరవేసేందుకు ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల ద్వారా ఉచిత సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమలలోని అశ్వినీ ఆసుపత్రి సర్కిల్ వద్ద గురువారం ఆయన జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య చౌదరి మాట్లాడుతూ.. తిరుమలలో భక్తుల నుంచి ప్రైవేటు వాహనాల వారు అధికంగా డబ్బులు వసూలు చేయడాన్ని అరికట్టేందుకు, కాలుష్యాన్ని నియంత్రించేందుకు బస్సులను ఉచితంగా తిప్పాలని ఏపీఎస్ ఆర్టీసీని కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ యాజమాన్యం.. తిరుమలలో బస్సులను ఉచితంగా నడిపేందుకు ముందుకు రావడం హర్షించదగ్గ విషమయన్నారు. ఇందుకు ఆర్టీసీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. తిరుమలలో శ్రీవారి ధర్మ రథాలు తిరిగే మార్గంలోనే ఆర్టీసీ బస్సులు తిరుగుతూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి భక్తులను ఉచితంగా చేరవేస్తాయని వెల్లడించారు.

## అత్తింటి వారి కట్న వేధింపులు

### దుర్గం చెరువులో దూకి యువతి ఆత్మహత్య




**హైదరాబాద్,జూన్19( వెలుతురు):**

నగరంలోని మాదాపూర్ దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి పైనుంచి దూకి యువతి ఆత్మహత్యకు పాల్పడింది. మృతిచెందిన యువతిని సుష్మ(27)గా గుర్తించారు. మాదాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ అడ్డగుట్టలో సుష్మ నివాసముంటోంది. బుధవారం హైటెక్ సిటీలోని ఆఫీస్‌కి పని నిమిత్తం ఆమె వెళ్లింది. రాత్రి తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆఫీస్ మేనేజర్‌కు తండ్రి అంజయ్య కాల్ చేశారు. రాత్రి 10.30 గంటలకే ఆమె బయల్దేరినట్లు మేనేజర్ తెలిపారు. ఈ క్రమంలో హైదరాబాద్ మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గం చెరువులో ఓ యువతి మృతదేహం లభ్యమైంది. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపింది. పోలీసులు ప్రాథమికంగా ఇది ఆత్మహత్యగా అనుమానిస్తున్నారు. బాధితురాలిని సుష్మ (27)గా గుర్తించారు. ఈ రోజు తెల్లవారుఝామున 4 గంటలకు బొట్టు అంజయ్య అనే వ్యక్తి మిస్సింగ్ కంప్లైంట్‌ను మాదాపూర్ పోలీసులకు ఇచ్చారు. 'ఆఫీస్‌కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిన సుష్మ తిరిగి రాకపోవడంతో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఉదయం 7 గంటలకు దుర్గం చెరువు వద్ద ఒక మృతదేహం కనిపించిందని సమాచారం అందింది. హుటాహుటిన అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీశారు. అది మిస్సింగ్ అయిన సుష్మదిగా గుర్తించారు. సుష్మ ఈ ఏడాది జనవరి 31న అమృత్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను వివాహం చేసుకుంది. అమృత్ కూడా ఓ ప్రముఖ ఐటీ కంపెనీలో పనిచేస్తున్నాడని పోలీసులు తెలిపారు. సుష్మ తల్లిదండ్రుల ప్రకారం.. పెళ్లి సమయంలో 6 తులాల బంగారం, రూ.5 లక్షల నగదు, బైక్‌ను కట్నంగా ఇచ్చారు. అయినప్పటికీ సుష్మ అత్త, మామలు అదనపు కట్నం కోసం వేధించారని, ఇటీవల ఆమె శారీరకంగా, మానసికంగా తీవ్రంగా బాధపడుతోందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కొద్దీ రోజులుగా ఆరోగ్యం బాగాలేదని, నేరెడ్‌మేట్‌లోని ఓ హాస్పిటల్‌లో సుష్మను రెండు రోజుల క్రితం వైద్యులకు చూపించినట్లు తల్లిదండ్రులు వెల్లడించారు. అయితే.. బుధవారం ఆమె తిరిగి ఆఫీస్‌కు వెళ్తున్నానంటూ ఇంటి నుంచి వెళ్లిపోయింది. కానీ తిరిగి రాలేదని వారు తెలిపారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో, సుష్మ తన అత్తింటి వారు, భర్త నుంచి ఎదుర్కొంటున్న అవమానాన్ని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిందని అనుమానిస్తున్నారు. మాదాపూర్ సీఐ కృష్ణ మోహన్ మీడియాతో మాట్లాడుతూ, 'కేసు నమోదు చేశాం. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. విచారణ కొనసాగుతోంది' అని తెలిపారు. కుమార్తె కనిపించడం లేదంటూ ఉదయం 4 గంటలకు మాదాపూర్ పీఎస్‌లో అంజయ్య ఫిర్యాదు చేశారు. దుర్గంచెరువులో మృతదేహం తేలియాడుతోందని గురువారం ఉదయం 7 గంటలకు పోలీసులకు సమాచారం అందింది. అక్కడికి చేరుకున్న పోలీసులు.. మృతదేహం సుష్మదిగా గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.







Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com